




తెలుగు జాతీయ దినపత్రిక
# అక్షర విజేత
నిజం నిర్భయం నిష్పక్షం
తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, కర్ణాటక








హైదరాబాద్ సంపుటి:06 సంచిక :79 ఎడిటర్ : బి. అనిల్ కుమార్ పేజిలు : 12, వెల. 6రూ/ మంగళవారం- 11 - నవంబర్ - 2025


## హిందూ బాలికలు టార్గెట్.. పాతబస్తీలో డ్రగ్స్-లైంగిక దాడులు..


వివరాలు 2లో..

బండి సంజయ్ సోమవారం ట్వీట్ చేస్తూ, ప్రభుత్వం నిర్లక్ష్యం చేస్తోందని తీవ్రంగా ఖండించారు

ప్రస్తుతం ఆ బాలిక భరోసా సెంటర్‌లో సహాయం పొందుతోంది

పోలీసులు డ్రగ్స్ వినియోగం, బాలికపై దాడి గురించి ఏ విధమైన విచారణ జరపలే

: పాతబస్తీలో మైనర్ బాలికలపై జరుగుతున్న డ్రగ్స్, లైంగిక దాడుల ఘటనలపై బాధితుల తల్లిదండ్రులు తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. తమ కుమార్తెలను అదిల్ అలియాస్ అజీజ్ అనే వ్యక్తి నేతృత్వంలోని మిగతా..2లో

## జూబ్లీహిల్స్ లో లాస్ట్ మినిట్ రాజకీయం, ఊహించని మలుపు..!!

### మూడు పార్టీల మధ్య పోరు ఉన్నా.. రెండు ప్రధాన పార్టీల మధ్య హోరా హోరీ తప్పేలా లేదు

- పోలింగ్ ముగిసే వరకూ ప్రతీ అవకాశం సద్వినియోగం చేసుకునేందుకు ప్రధాన పార్టీల ముఖ్య నేతలు వ్యూహాలు అమలు
- జూబ్లీహిల్స్ పోలింగ్ కోసం ఎన్నికల సంఘం అన్ని ఏర్పాట్లు చేసింది
- పోలింగ్ ముగిసే వరకూ ఓటర్లను తమ వైపు తిప్పుకునే వ్యూహాలను స్థానిక కేడర్ తో అమలు
- ఓ సామాజిక వర్గం ఓట్లపై దృష్టి సారించిన పార్టీలు అక్కడ సరికొత్త వ్యూహాలు అమలు



2లో

జూబ్లీహిల్స్ పోలింగ్ కు కౌంట్ డౌన్ మొదలైంది. ఈ ఉప ఎన్నికలో గెలుపు మూడు ప్రధాన పార్టీల కు ప్రతిష్ఠాత్మకంగా మారింది. పోలింగ్ సమయాన్ని ఎన్నికల సంఘం మరో గంట పొడిగించింది. పోలింగ్ ముగిసే వరకూ ప్రతీ అవకాశం సద్వినియోగం చేసుకు నేందుకు ప్రధాన పార్టీల ముఖ్య నేతలు వ్యూహాలు అమలు చేస్తున్నారు.

## తెలంగాణ స్పీకర్?పై సుప్రీంకోర్టులో కోర్టుధిక్కార పిటిషన్ వేసిన కేటీఆర్


2లో

ఎమ్మెల్యేల ఫిరాయింపులపై చర్యలు తీసుకోలేదని ఆరోపణ

అత్యవసర విచారణ జరపాలని కోరిన బీఆర్ఎస్ న్యాయవాది

విచారణకు మరింత గడువు కోరిన స్పీకర్ కార్యాలయం

తెలంగాణ రాజకీయాలు మరోసారి సుప్రీంకోర్టుకు చేరాయి. పార్టీ ఫిరాయించిన ఎమ్మెల్యేలపై అనర్హత వేటు వేయడంలో జాప్యం చేస్తున్నారంటూ శాసనసభ స్పీకర్ మిగతా..2లో

# నవంబర్? 18న ప్రమాణ స్వీకారం చేస్తా : తేజస్వి యాదవ్

- సోమవారం విలేకరుల సమావేశంలో మాట్లాడిన ఆయన, ఆర్?జేడీ నేతృత్వంలోని మహాగత్?బంధన్ బిహార్?లో?
- 'ఓట్ల చోరీని, వంచన'ను సహించదని స్పష్టం చేశారు.
- నంబర్? 6న వేసిన ఓటర్ల లింగం వారీ డేటాను ఈసీ వెల్లడించలేదు
- 'జెండర్?-వైజ్? (స్త్రీ, పురుషులు, థర్డ్ జెండర్ ఓటర్ల) డేటా'ను ఎందుకు వెల్లడించలేదు
- ఎలక్షన్ కమిషన్ సరిగ్గా పనిచేయడం లేదని తేజస్వి యాదవ్? ఆరోపించారు.
- బిహార్ ఎన్నికల్లో విజయం సాధిస్తామని తేజస్వి యాదవ్ విశ్వాసం వ్యక్తం చేశారు.


2లో

: ఎన్నికల సంఘంపై ఆర్?జేడీ నేత, మహాగత్?బంధన్ ముఖ్యమంత్రి అభ్యర్థి తేజస్వీ యాదవ్? తీవ్ర విమర్శలు గుప్పించారు. బిహార్?లో మొదటి దశ పోలింగ్ జరిగి 4 రోజులు గడిచిన తర్వాత కూడా 'జెండర్?-వైజ్? (స్త్రీ, పురుషులు, థర్డ్ జెండర్ ఓటర్ల) డేటా'ను ఎందుకు వెల్లడించలేదని ప్రశ్నించారు.



## హజ్ కోటాపై భారత్, సౌదీ మధ్య ఒప్పందం- ఈసారి ఎంతమంది వెళ్లొచ్చంటే?

: భారత్, సౌదీ అరేబియా మధ్య ద్వైపాక్షిక హజ్ ఒప్పందం కుదిరింది. హజ్ కోటాపై ఇరుదేశాలు తాజాగా ఒప్పందం చేసుకున్నాయి. ఇందులో భాగంగా 2026 సంవత్సరానికిగాను భారత్ నుంచి 1,75,025 మంది యాత్రికులకు సౌదీ అవకాశం ఇచ్చింది. జెడ్డాలో జరిగిన కార్యక్రమంలో భారత్ తరఫున మైనార్టీ వ్యవహారాల శాఖ మంత్రి కిరణ్ రిజిజు, సౌదీ మంత్రి తౌఫిక్ బిన్ ఫజ్వాన్ ఈ ఒప్పందంపై సంతకాలు చేశారు.

సౌదీలో కిరణ్ రిజిజు పర్యటన

మూడు రోజుల సౌదీ అరేబియా పర్యటనకు వెళ్లిన కిరణ్ రిజిజు, ఆ దేశ మంత్రి తౌఫిక్ బిన్ ఫజ్వాన్?తో ద్వైపాక్షిక సమావేశం నిర్వహించారు. ఈ క్రమంలో ఇరుదేశాల మంత్రులు హజ్ యాత్ర సన్నాహాలను సమీక్షించారు. సమన్వయం, మద్దతు వంటి అంశాల గురించి చర్చించారు. భారతీయ యాత్రికుల కోసం తీర్థయాత్ర ప్రక్రియను మరింత క్రమబద్ధీకరించడానికి ఉమ్మడి నిబద్ధతను పునరుద్ఘాటించారు. యాత్రికులకు సౌకర్యవంతమైన తీర్థయాత్ర మిగతా..2లో

## ఒకప్పుడు మోస్ట్ వాంటెడ్ టెర్రరిస్ట్ : నేడు వైట్ హౌస్‌లో ట్రంప్‌తో భేటీ!



- తాజాగా నేడు (సోమవారం, నవంబర్ 10న) వైట్ హౌస్‌లో వీరిద్దరి మధ్య సమావేశం జరగనుంది.
- 29 జనవరి 2025న అల్-షారా సిరియా అధ్యక్షుడిగా నియమితులయ్యారు
- ఉగ్రవాద కార్యకలాపాలు పెరిగినందుకు అమెరికా అతడిపై 10 మిలియన్ డాలర్ల రివార్డు కూడా ప్రకటించింది
- 2016లో అల్-షారా అల్-ఖైదాతో ఉన్న సంబంధాలను తెంచుకున్నాడు.

సిరియా అధ్యక్షుడు అహ్మద్ అల్-షారా ప్రస్తుతం అమెరికా పర్యటనలో ఉన్నారు. 1946లో సిరియా స్వాతంత్ర్యం పొందిన తర్వాత అమెరికాను సందర్శించిన మొట్టమొదటి సిరియా దేశాధినేత అల్-షారా కావడం విశేషం. అమెరికా అధ్యక్షుడు మిగతా..2లో

## నేపాల్, బంగ్లాదేశ్‌లలో... భారత్ చుట్టూ ఉగ్రవాద విస్తరణకు పాక్ కుట్ర


2

సరిహద్దులకు కొన్నికిలోమీటర్ల దూరంలో ఉగ్రస్థావరాల ఏర్పాటుకు సన్నాహాలు

ఆపరేషన్ సిందూర్ తర్వాత వేగవంతమైన కార్యకలాపాలు

సరిహద్దు ప్రాంతాల్లో భద్రతను పెంచిన నిఘా వర్గాలు

## జడ్జీలపై ఆరోపణల ట్రెండ్.. సహించబోం: సీజేఐ గవాయ్ అసహనం


2

జడ్జీలపై నిరాధార ఆరోపణల ట్రెండ్ పెరగడంపై సీజేఐ గవాయ్ ఆందోళన

అనుకూలంగా తీర్పు రాకపోతే నిందించడం సరికాదన్న సుప్రీంకోర్టు

తెలంగాణ హైకోర్టు జడ్జిపై ఆరోపణల కేసులో కీలక వ్యాఖ్యలు

పిటిషనర్ క్షమాపణను జడ్జి అంగీకరించడంతో కేసు మూసివేత

ఇలాంటి పద్ధతులను తీవ్రంగా ఖండించాలని స్పష్టం చేసిన ధర్మాసనం

ఆరోపణలు చేసేటప్పుడు న్యాయవాదులు జాగ్రత్తగా ఉండాలని సూచన

తమకు అనుకూలంగా తీర్పులు రానప్పుడు న్యాయమూర్తులపై తీవ్రమైన, నిరాధార ఆరోపణలు చేసే ధోరణి పెరిగిపోవడంపై సీజేఐ జస్టిస్ బీఆర్ గవాయ్ తీవ్ర అసహనం వ్యక్తం చేశారు.

## అమరావతి-విశాఖ ఎకనామిక్ రీజియన్...

# సీఎం చంద్రబాబు కీలక సమీక్ష

### విశాఖ కేంద్రంగా భారీ ఎకనామిక్ రీజియన్

- రాష్ట్రాన్ని గ్రోత్ హబ్‌గా తీర్చిదిద్దడమే లక్ష్యమని చంద్రబాబు వెల్లడి
- శ్రీకాకుళం నుంచి కోనసీమ వరకు ఈ ప్రాంతం విస్తరణ
- ఆర్థిక మాస్టర్ ప్లాన్ రూపకల్పనపై అధికారులతో చర్చ
- సమావేశానికి హాజరైన సీఎస్, పలువురు ఉన్నతాధికారులు

ఆంధ్రప్రదేశ్‌ను ఆర్థికంగా బలోపేతం చేసే దిశగా ప్రభుత్వం కీలక చర్యలు చేపట్టింది. ఇందులో భాగంగా అమరావతి-విశాఖ ఎకనామిక్ రీజియన్ అభివృద్ధిపై ముఖ్య మంత్రి చంద్రబాబు దృష్టి సారించారు. సోమవారం సచివాలయంలో ఆయన ఈ అంశంపై ఉన్నతాధికారులతో ఉన్నత స్థాయి సమీక్షా సమావేశం నిర్వహించారు. విశాఖపట్నాన్ని కేంద్రంగా చేసుకుని రాష్ట్రానికి ఒక ప్రధాన గ్రోత్ హబ్ ను ఏర్పాటు చేయడమే మిగతా..2లో



## ధాన్యం కొనుగోలుపై మంత్రి నాదెండ్ల సమీక్ష... గోడౌన్లు సిద్ధం చేయాలని ఆదేశం



రైస్ మిల్లర్లతో పౌర సరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ సమీక్ష

ఖరీఫ్ ధాన్యం నిల్వ కోసం గోడౌన్లు సిద్ధం చేయాలని అధికారులకు ఆదేశం

మొత్తం 34 లక్షల మెట్రిక్ టన్నుల సీఎంఆర్ బియ్యం నిల్వకు ఏర్పాట్లు

డ్రైయర్లు ఉన్న మిల్లులకే ప్రాధాన్యత ఇవ్వాలని సూచన

గోడౌన్ల వద్ద నిఘా కోసం ఏఐ కెమెరాలు ఏర్పాటు చేయాలని ఆదేశం

మిల్లర్లు 1:2 నిష్పత్తిలో బ్యాంక్ గ్యారంటీలు సమర్పించాలని స్పష్టం

## అమెరికాలో ఏపీ విద్యార్థిని మృతి.. ఆదుకునేందుకు కదిలిన ప్రవాస భారతీయులు



- అమెరికాలో కన్నుమూసిన బాపట్ల జిల్లా విద్యార్థిని రాజ్యలక్ష్మి
- ఉన్నత చదువుల కోసం టెక్సాస్ వెళ్లి అనారోగ్యంతో మృతి
- ఆర్థికంగా వెనుకబడిన కుటుంబం కావడంతో సాయానికి పిలుపు
- మృతదేహం తరలింపు కోసం ముందుకొచ్చిన ప్రవాస భారతీయులు
- గోఫండ్‌మీ ద్వారా నిధులు సేకరిస్తున్న భారత కమ్యూనిటీ

ఉన్నత చదువుల కోసం అమెరికా వెళ్లిన ఆంధ్ర ప్రదేశ్‌కు చెందిన ఓ విద్యార్థిని అనారోగ్యంతో అకాల మరణం చెందింది. బాపట్ల జిల్లా కారంచేడుకు చెందిన మిగతా..2లో

## ఇది కల్తీ కాదు... హిందువుల విశ్వాసంపై ఉద్దేశపూర్వక దాడి: మంత్రి నారా లోకేశ్


2

- తిరుమల లడ్డూ వివాదంపై మంత్రి నారా లోకేశ్ తీవ్ర వ్యాఖ్యలు
- ఇది కల్తీ కాదని, హిందువుల విశ్వాసాలపై జరిగిన ఉద్దేశపూర్వక దాడి అని స్పష్టీకరణ
- సుప్రీంకోర్టు నియమించిన సిట్ నిజాలను వెలికితీసిందని వెల్లడి
- చట్టప్రకారం దోషులకు కఠిన శిక్ష తప్పదని హెచ్చరిక
- పవిత్రమైన విషయాలతో ఆడుకున్న వారు భారీ మూల్యం చెల్లించాల్సి లోకేశ్

## నేపాల్, బంగ్లాదేశ్‌లలో...
# భారత్ చుట్టూ ఉగ్రవాద విస్తరణకు పాక్ కుట్ర

భారత్ చుట్టూ ఉగ్రవాదాన్ని విస్తరించేందుకు పాకిస్థాన్ కుట్రలు పన్నుతుందని భారత నిఘా వర్గాలు వెల్లడించాయి. ఇందుకోసం భారత సరిహద్దు దేశాలైన నేపాల్, బంగ్లాదేశ్‌లోని కొన్ని ప్రాంతాల్లో ఉగ్ర నివాసాలు, శిక్షణ కేంద్రాలను సిద్ధం చేస్తున్నట్లు సమాచారం. బంగ్లాదేశ్, నేపాల్ సరిహద్దులకు కొన్ని కిలోమీటర్ల దూరంలో ఉగ్ర స్థావరాల ఏర్పాటుకు సన్నాహాలు చేస్తున్నట్లు భారత ఇంటెలిజెన్స్‌ను ఉటంకిస్తూ ఆంగ్ల మాధ్యమ వార్తా సంస్థలు పేర్కొన్నాయి.ఆపరేషన్ సిందూర్ తర్వాత ఈ కార్యకలాపాలు మరింత వేగవంతమైనట్లు తెలుస్తోంది. ఉగ్రవాద శిక్షణ పొందే వారి కోసం బంగ్లాదేశ్, నేపాల్‌లోని పలు ప్రాంతాల్లో కొత్త శిక్షణ శిబిరాలు, నివాస సముదాయాలు ఏర్పాటు చేస్తున్నట్లు నిఘా వర్గాలు పేర్కొన్నాయి. సరిహద్దులోని రాష్ట్రాల్లో ఇటీవల ఉగ్రవాద సంస్థలకు చెందిన వారిని అరెస్టు చేయగా, వారి విచారణలో సంచలన విషయాలు వెలుగులోకి వచ్చాయి.సరిహద్దు ప్రాంతాల్లో భద్రతను పెంచినట్లు నిఘా వర్గాలు తెలిపాయి. పొరుగు దేశాల్లో విదేశీ నిధులతో ఏర్పాటవుతున్న పలు ప్రాజెక్టులపై కూడా నిఘా ఉంచినట్లు పేర్కొన్నాయి. లష్కరే తోయిబా, జైష్ ఏ మహమ్మద్ వంటి ఉగ్రవాద సంస్థలు నేపాల్‌లో తమ సంస్థలను విస్తరించడానికి చర్యలు తీసుకుంటున్నట్లు నిఘా వర్గాలు వెల్లడించాయి. ఆల్-ఖైదా, ఐసిస్ గత ఐదు నెలలుగా బంగ్లాదేశ్‌లో తమ కార్యకలాపాలను విస్తరించడానికి ప్రయత్నాలు ముమ్మరం చేశాయని తెలిపాయి.ఇందులో భాగంగా పాక్‌లోని పలు ప్రాంతాల నుంచి బంగ్లాదేశ్‌కు, నేపాల్‌కు నిరంతర వలసలు కొనసాగుతున్నట్లు పేర్కొన్నాయి. ఆయా దేశాల్లో ఉగ్రవాద శిబిరాల నిర్మాణాలకు, నిర్వహణకు అవసరమైన నిధులను టర్కీ సమకూరుస్తున్నట్లు సమాచారం. ఢాకాలోని జమాత్-ఈ-ఇస్లామీ కార్యాలయం పునరుద్ధరణకు టర్కీ నిఘా సంస్థ నిధులు సమకూర్చినట్లు కూడా ఈ నిఘా వర్గాలు వెల్లడించాయి.

## జడ్జీలపై ఆరోపణల ట్రెండ్.. సహించబోం: సీజేఐ గవాయ్ అసహనం

మొదటి పేజి తరువాయి

ఇలాంటి పద్ధతులను తీవ్రంగా ఖండించాల్సిన అవసరం ఉందని ఆయన స్పష్టం చేశారు. తెలంగాణ హైకోర్టు న్యాయమూర్తిపై అనుచిత వ్యాఖ్యలు చేసినందుకు ఎన్. పెద్ది రాజు అనే వ్యక్తిపై నమోదైన కోర్టు ధిక్కరణ కేసు విచారణ సందర్భంగా సీజేఐ సోమవారం ఈ కీలక వ్యాఖ్యలు చేశారు.తెలంగాణ హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ మౌషుమి భట్టాచార్యపై పెద్ది రాజు తీవ్రమైన ఆరోపణలు చేశారు. దీనిపై సుప్రీంకోర్టు సుమోటోగా కోర్టు ధిక్కరణ కేసు నమోదు చేసింది. అయితే, పిటిషనర్ పెద్ది రాజు చెప్పిన క్షమాపణను సదరు న్యాయమూర్తి అంగీకరిం చారని సీనియర్ న్యాయవాది సంజయ్ హెగ్డే కోర్టుకు తెలిపారు. దీంతో ధర్మాసనం ఈ కేసును మూసి వేసింది. అయినప్పటికీ, ఈ ధోరణిపై సీజేఐ తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు."న్యాయస్థానానికి సేవకులుగా ఉండే న్యాయవాదులకు కోర్టు పట్ల ఒక బాధ్యత ఉంటుంది. శిక్షించడంలో కాదు, క్షమాపణ చెప్పినప్పుడు క్షమించడంలోనే చట్టం యొక్క గొప్పతనం ఉంటుంది. ఆరోపణలు ఎదుర్కొన్న హైకోర్టు న్యాయమూర్తే క్షమాపణను అంగీకరించారు కాబట్టి మేము ఈ కేసును ముందుకు తీసుకెళ్లడం లేదు. అయితే, న్యాయ మూర్తులపై ఆరోపణలు చేసే పిటిషన్లపై సంతకాలు చేసే ముందు న్యాయవాదులు చాలా జాగ్రత్తగా ఉండాలి" అని సీజేఐ నేతృత్వంలోని ధర్మాసనం స్పష్టం చేసింది.

కేసు నేపథ్యం ఏమిటి?

తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డికి ఎస్సీ/ఎస్టీ చట్టం కేసులో హైకోర్టు ఉపశమనం కల్పించింది. ఈ తీర్పును సవాలు చేస్తూ పెద్ది రాజు సుప్రీంకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. తన బదిలీ పిటిషన్‌లో తెలంగాణ హైకోర్టు న్యాయ మూర్తి పక్షపాతంతో వ్యవహరించారని, అనుచితంగా ప్రవర్తించారని తీవ్ర ఆరోపణలు చేశారు. దీనిపై జులై లో తీవ్రంగా స్పందించిన సుప్రీంకోర్టు, పిటిషన్‌ను వెనక్కి తీసుకునేందుకు నిరాకరించి.. రాజు, అతని న్యాయ వాదులకు కోర్టు ధిక్కరణ నోటీసులు జారీ చేసింది. ఈ నెల 23న పదవీ విరమణ చేయనున్న సీజేఐ గవాయ్, న్యాయ వ్యవస్థ ప్రతిష్ఠను దెబ్బతీసే ఇలాంటి చర్యల పట్ల కఠినంగా వ్యవహరించాల్సిన అవసరాన్ని నొక్కి చెప్పారు.

## అమెరికాలో ఏపీ విద్యార్థిని మృతి..
## ఆదుకునేందుకు కదిలిన ప్రవాస భారతీయులు

మొదటి పేజి తరువాయి

యార్లగడ్డ రాజ్యలక్ష్మి (23) మృతితో ఆమె కుటుంబంలో తీవ్ర విషాదం నెలకొంది. ఆర్థికంగా వెనుకబడిన కుటుంబం కావడంతో, ఆమె మృతదేహాన్ని స్వదేశానికి తరలించేందుకు అమెరికాలోని ప్రవాస భారతీయులు ముందుకొచ్చారు. 'గోఫండ్‌మీ' వేదికగా నిధులు సేకరిస్తున్నట్లు మృతురాలి బంధువు చైతన్య వెల్లడించారు. రాజ్యలక్ష్మి కృష్ణా జిల్లాలోని గుడ్లవల్లేరు ఇంజినీరింగ్ కళాశాలలో విద్యనభ్యసించింది. అనంతరం, 2023లో ఎంఎస్ కంప్యూటర్ సైన్స్ చదివేందుకు అమెరికాలోని టెక్సాస్‌లో గల యూనివర్సిటీ ఆఫ్ న్యూహెవన్‌లో చేరింది. ఇటీవల తన కోర్సును పూర్తి చేసి స్నేహితులతో కలిసి ఉద్యోగ ప్రయత్నాల్లో ఉంది. ఈ క్రమంలో ఆమె అనారోగ్యానికి గురయింది. ఈ నెల 6వ తేదీ రాత్రి కుటుంబ సభ్యులతో ఫోన్‌లో మాట్లాడిన రాజ్యలక్ష్మి... తనకు జలుబు, ఆయాసంగా ఉందని, చికిత్స కోసం 9న వైద్యుడి అపాయింట్‌మెంట్ తీసుకున్నానని తెలిపింది. అదే రోజు రాత్రి స్నేహితులతో కలిసి నిద్రపోయిన ఆమె, ఉదయం అల్పాహారం కోసం స్నేహితులు లేపగా కదలికలు లేకపోవడంతో ఆందోళన చెందారు. వెంటనే ఆసుపత్రికి తరలించగా, అప్పటికే ఆమె మృతిచెందినట్లు వైద్యులు ధృవీకరించారు. ఆమె మరణానికి గల కచ్చితమైన కారణాలను తెలుసుకునేందుకు అక్కడి అధికారులు శవపరీక్ష నిర్వహిస్తున్నారు. రాజ్యలక్ష్మి కుటుంబం ఆర్థిక ఇబ్బందుల్లో ఉండటంతో మృతదేహాన్ని భారత్‌కు తరలించడం, అంత్యక్రియల ఖర్చులు, ఆమె పేరు మీద ఉన్న విద్యా రుణాలు తీర్చడం, తల్లిదండ్రులకు కొంత ఆర్థిక సాయం అందించడం కోసం భారత కమ్యూనిటీ ఈ నిధుల సేకరణ కార్యక్రమాన్ని ప్రారంభించింది. మృతదేహాన్ని వీలైనంత త్వరగా స్వదేశానికి పంపేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు.

## ధాన్యం కొనుగోలుపై మంత్రి నాదెండ్ల సమీక్ష...
# గోడౌన్లు సిద్ధం చేయాలని ఆదేశం

2025%-%26 ఖరీఫ్ సీజన్‌కు సంబంధించి ధాన్యం కొనుగోలు, కస్టమ్ మిల్లింగ్ రైస్ (సీఎంఆర్) నిల్వపై రాష్ట్ర ప్రభుత్వం దృష్టి సారించింది. ధాన్యం సేకరణ అనంతరం బియ్యాన్ని నిల్వ చేసేందుకు అవసరమైన గోడౌన్లను ముందుగానే సిద్ధం చేసుకోవాలని పౌర సరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ అధికారులను ఆదేశించారు. సోమవారం సచివాలయంలోని తన ఛాంబరులో రైస్ మిల్లర్ల సంఘం ప్రతినిధులతో ఆయన సమీక్షా సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ... గత ఏడాది కూటమి ప్రభుత్వం రైతులకు అండగా నిలుస్తూ ధాన్యం కొనుగోళ్లలో చారిత్రాత్మక విజయం సాధించిందని గుర్తు చేశారు. అదే స్ఫూర్తితో ఈ సీజన్‌లో కూడా పకడ్బందీగా ఏర్పాట్లు చేయాలని సూచించారు. రాష్ట్ర పౌర సరఫరాల శాఖకు 20 లక్షల మెట్రిక్ టన్నులు, ఫుడ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా (ఎఫ్‌సీఐ)కు 14 లక్షల మెట్రిక్ టన్నుల చొప్పున సీఎంఆర్ బియ్యాన్ని నిల్వ చేసేందుకు గోడౌన్లను సిద్ధం చేయాలని స్పష్టం చేశారు.అనంతరం ధాన్యం మిల్లింగ్, నిల్వ ప్రక్రియలో పారదర్శకతకు పెద్దపీట వేయాలని మంత్రి పలు కీలక ఆదేశాలు జారీ చేశారు. డ్రైయర్ల సౌకర్యం ఉన్న రైస్ మిల్లులకు ప్రాధాన్యత ఇవ్వాలన్నారు. అక్రమాలకు తావులేకుండా ప్రతి గోడౌన్ వద్ద నిరంతర నిఘా కోసం ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ) ఆధారిత కెమెరాలను ఏర్పాటు చేయాలని ఆదేశించారు. అదేవిధంగా, జిల్లాల వారీగా రైస్ మిల్లర్లు 1:2 నిష్పత్తిలో బ్యాంక్ గ్యారంటీలు సమర్పించేలా చర్యలు తీసుకోవాలని, ఇందుకు సుమారు 35 బ్యాంకులు అందుబాటులో ఉన్నాయని తెలిపారు. ఈ సమావేశంలో పౌర సరఫరాల శాఖ కార్యదర్శి సౌరభ్ గౌర్, రైస్ మిల్లర్స్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు గుమ్మడి వెంకటేశ్వరరావు, కార్యదర్శి సూరిబాబు, ఇతర ప్రతినిధులు పాల్గొన్నారు. సివిల్ సప్లైస్ మేనేజింగ్ డైరెక్టర్ ఢిల్లీ రావు వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమావేశంలో పాల్గొన్నారు.

## ఇది కల్తీ కాదు... హిందువుల విశ్వాసంపై
## ఉద్దేశపూర్వక దాడి: మంత్రి నారా లోకేశ్

గత ప్రభుత్వ హయాంలో తిరుమల శ్రీవారి లడ్డూ ప్రసాదం తయారీకి కల్తీ నెయ్యి వాడారన్న ఆరోపణలపై ఏపీ మంత్రి నారా లోకేశ్ సంచలన వ్యాఖ్యలు చేశారు. ఇది కేవలం కల్తీ వ్యవహారం కాదని, హిందువుల విశ్వాసాలపై జరిగిన ఉద్దేశపూర్వక దాడి అని ఆయన తీవ్రంగా స్పందించారు. ఈ మేరకు సోషల్ మీడియాలో తన అభిప్రాయాలను పంచుకున్నారు. సుప్రీంకోర్టు నియమించిన ప్రత్యేక దర్యాప్తు బృందం (సిట్) ఈ వ్యవహారంలో నిజాలను బయటపెట్టిందని లోకేశ్ తెలిపారు. "ఇది కల్తీ కాదు.. హిందువుల విశ్వాసంపై ఉద్దేశపూర్వకంగా చేసిన దాడి. మన నమ్మకాన్ని అపవిత్రం చేసే ప్రయత్నం. ఇది భరతమాత ఆత్మపై జరిగిన నేరం" అని ఆయన అభివర్ణించారు. దోషులు ఎవరైనా చట్టం నుంచి తప్పించుకోలేరని, వారికి కఠిన శిక్ష తప్పదని హెచ్చరించారు. పవిత్రమైన విషయాలతో చెలగాటమాడిన వారు తప్పకుండా తగిన మూల్యం చెల్లించుకోవాల్సిందేనని లోకేశ్ స్పష్టం చేశారు. "ఎవరైతే పవిత్రతతో ఆడుకున్నారో వారు తగిన మూల్యం చెల్లించాలి... ఓం నమో వెంకటేశాయ" అని పేర్కొన్నారు.

## తెలంగాణ స్పీకర్?పై సుప్రీంకోర్టులో కోర్టుధిక్కార పిటిషన్ వేసిన కేటీఆర్

మొదటి పేజి తరువాయి

గడ్డం ప్రసాద్ పై బీఆర్ఎస్ పార్టీ సుప్రీంకోర్టులో ధిక్కార పిటిషన్‌ను దాఖలు చేసింది. గతంలో అత్యున్నత న్యాయస్థానం నిర్దేశించిన మూడు నెలల గడువులోగా స్పీకర్ నిర్ణయం తీసుకోలేదని, ఇది కోర్టు ఆదేశాలను ధిక్కరించడమేనని పిటిషన్‌లో పేర్కొంది. బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తరఫున ఈ పిటిషన్ దాఖలైంది.మరోవైపు, ఎమ్మెల్యేలపై విచారణకు సంబంధించి తమకు మరింత గడువు కావాలని కోరుతూ స్పీకర్ కార్యాలయం సైతం ఇప్పటికే సుప్రీంకోర్టులో అదనపు పిటిషన్ దాఖలు చేయడం గమనార్హం. ఈ క్రమంలో, తమ ధిక్కార పిటిషన్‌ను అత్యవసరంగా విచారించాలని చీఫ్ జస్టిస్ బీఆర్ గవాయ్ నేతృత్వంలోని ధర్మాసనాన్ని బీఆర్ఎస్ తరఫు న్యాయవాది మోహిత్ రావు కోరారు. తమ కేసు విచారణకు రాకుండా అడ్డుకునే ప్రయత్నాలు జరుగుతున్నాయని ఆయన కోర్టు దృష్టికి తీసుకెళ్లారు. దీనిపై స్పందించిన చీఫ్ జస్టిస్ గవాయ్... "నేను ఈ నెల 23న పదవీ విరమణ చేస్తున్నాను. ఆ తర్వాత నవంబర్ 24 నుంచి సుప్రీంకోర్టుకు సెలవులు" అని వ్యాఖ్యానించారు.వాదనలు విన్న అనంతరం, ఈ పిటిషన్‌పై విచారణను వచ్చే సోమవారం చేపడతామని ధర్మాసనం స్పష్టం చేసింది. దీంతో బీఆర్ఎస్ పిటిషన్‌తో పాటు స్పీకర్ కార్యాలయం వేసిన అదనపు పిటిషన్‌పై కూడా సోమవారం విచారణ జరగడం ఖాయమైంది.

# జూబ్లీహిల్స్ లో లాస్ట్ మినిట్ రాజకీయం, ఊహించని మలుపు..!!

మొదటి పేజి తరువాయి




తాజా సమీకరణాల మేరకు హోరా హోరీ సమరం ఖాయంగా కనిపిస్తోంది. చివరి నిమిషంలో కీలక పరిణామాలు చోటు చేసుకుంటున్నాయి. అనూహ్య ఫలితం దిశగా పోలింగ్ ఉండే అవకాశం కనిపిస్తోంది. జూబ్లీహిల్స్ పోలింగ్ కోసం ఎన్నికల సంఘం అన్ని ఏర్పాట్లు చేసింది. అటు ప్రచారం ముగిసిన తరువాత ప్రధాన పార్టీల నేతలు చివరి ప్రయత్నాలు ప్రారంభించారు. పోలింగ్ ముగిసే వరకూ ఓటర్లను తమ వైపు తిప్పుకునే వ్యూహాలను స్థానిక కేడర్ తో అమలు చేస్తున్నారు. ముఖ్యమంత్రి రేవంత్ మంత్రులతో సమీక్ష చేసారు. పోలింగ్ పూర్తయ్యే వరకూ అప్రమత్తంగా ఉండాలని తేల్చి చెప్పారు. మాజీ సీఎం కేసీఆర్ పార్టీ ముఖ్య నేతలతో సమీక్ష చేసారు. భారీ స్థాయిలో ఓటింగ్ జరిగేలా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. బీజేపీ నేతలు సైతం డివిజన్ల వారీగా తమ వంతు ప్రయత్నాలు చేస్తోంది. ఇక.. ఇప్పటికే పలు సర్వే నివేదికలు తమ అంచనాలను వెల్లడించాయి. మూడు పార్టీల మధ్య పోరు ఉన్నా.. రెండు ప్రధాన పార్టీల మధ్య హోరా హోరీ తప్పేలా లేదు. ఎవరికి వారు తమ గెలుపు పైన ధీమా వ్యక్తం చేస్తున్నాయి. అయితే.. సామాజిక సమీకరణాలు ఇక్కడ కీలకంగా మారాయి. కాంగ్రెస్ తొలి నుంచి అభ్యర్థి ఎంపిక నుంచి ఓటింగ్ వరకు వ్యూహాత్మక నిర్ణయాలు అమలు చేసింది. మంత్రులను బరిలోకి దించింది. మిత్రపక్షాల సహకారం పరోక్షంగా అందుతోంది. బీఆర్ఎస్ గెలుపు పైన సర్వే నివేదికలతో మరింత పెంచుకుంది. బీజేపీ నేతలు లోక్ సభ ఎన్నికల ఫలితాలు రిపీట్ అవుతాయని చెబుతున్నారు. అయితే.. బస్తీ ప్రాంతాలు ఎక్కువ గా ఉండటం తో నాయకులు ప్రస్తుతం ప్రతి పోలింగ్ కేంద్రం, డివిజన్ వారీగా లెక్కలు వేస్తున్నారు. ఓ సామాజిక వర్గం ఓట్లపై దృష్టి సారించిన పార్టీలు అక్కడ సరికొత్త వ్యూహాలు అమలు చేస్తున్నారు. డివిజన్ల వారీగా పోలింగ్ ముగిసే వరకూ పక్కా వ్యూహాత్మకంగా వ్యవహ రించేలా ప్రణాళికలు సిద్ధం చేసాయి. అయితే, ఈ నువ్వా నేనా అన్నట్లుగా సాగుతున్న ఈ పోరు లో ఎవరు గెలిచినా మెజార్టీ స్వల్పమేననేది గ్రౌండ్ రిపోర్ట్. మరి ఓటర్ల తీర్పు ఏంటో వేచి చూడాల్సిందే..

## అమరావతి-విశాఖ ఎకనామిక్ రీజియన్... సీఎం చంద్రబాబు కీలక సమీక్ష

మొదటి పేజి తరువాయి

లక్ష్యంగా ఈ సమావేశం జరిగింది. ఈ సమీక్షలో భాగంగా శ్రీకాకుళం నుంచి కోనసీమ వరకు ఉన్న జిల్లాలను కలుపుకొని 'సమగ్ర విశాఖ ఎకనామిక్ రీజియన్'ను ఎలా అభివృద్ధి చేయాలనే దానిపై ప్రధానంగా చర్చించారు. ఈ ప్రాంతంలోని సహజ వనరులు, మౌలిక సదుపాయాలను వినియోగించుకుంటూ పెట్టుబడులను ఆకర్షించడం ద్వారా ఆర్థిక ప్రగతికి బాటలు వేయాలని ప్రభుత్వం భావిస్తోంది. ఈ లక్ష్య సాధన కోసం ఒక పటిష్టమైన 'ఎకనామిక్ మాస్టర్ ప్లాన్' రూపొందించాలని అధికారులను సీఎం చంద్రబాబు ఆదేశించారు. ఈ ప్రణాళికలో ఆయా జిల్లాల ఆర్థిక వ్యవస్థను బలోపేతం చేయడం, పెట్టుబడులకు అనువైన వాతావరణం కల్పించడం, ప్రజల జీవన ప్రమాణాలు మెరుగుపరచడం, పర్యావరణ పరిరక్షణతో కూడిన సుస్థిరాభివృద్ధి సాధించడం వంటి కీలక అంశాలు ఉండాలని ఆయన సూచించారు. ఈ కీలక సమావేశంలో ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె. విజయానంద్‌తో పాటు ఆర్థిక, పర్యాటక, పారిశ్రామిక, రవాణా, ఐటీ, మున్సిపల్, వ్యవసాయ, ప్రణాళికా విభాగాలకు చెందిన ఉన్నతాధికారులు పాల్గొన్నారు. వారు తమ విభాగాల పరంగా చేపట్టాల్సిన చర్యలపై ముఖ్యమంత్రికి వివరాలు అందించారు.

# హిందూ బాలికలు టార్గెట్..
# పాతబస్తీలో డ్రగ్స్-లైంగిక దాడులు..

మొదటి పేజి తరువాయి

గ్యాంగ్ డ్రగ్స్‌కు అలవాటు చేశారని పలుమార్లు దాడి చేసిందని వారు తీవ్ర ఆరోపణలు చేశారు. ఈ ఘటనపై కేంద్ర మంత్రి బండి సంజయ్ సోమవారం ట్వీట్ చేస్తూ, ప్రభుత్వం నిర్లక్ష్యం చేస్తోందని తీవ్రంగా ఖండించారు. తల్లిదండ్రుల వాంగ్మూలం ఉన్నప్పటికీ కాంగ్రెస్ ప్రభుత్వం ఈ దారుణ ఘటనపై ఇప్పటివరకు ఎలాంటి చర్యలు తీసుకోలేదని విమర్శించారు. సీసీటీవీ ఫుటేజీల్లోనూ నిందితులు బాధిత బాలికను మళ్లీ డ్రగ్స్ కోసం తీసుకు వెళ్తున్న దృశ్యాలు రికార్డ్ అయ్యాయని తెలిపారు. తల్లిదండ్రులు బాలికను అస్వస్థత కారణంగా ఆసుపత్రికి తీసుకెళ్తుండగా, గ్యాంగ్ నాయకుడు వారిని అడ్డగించి, బలవంతంగా ఆమెను స్కూటర్‌పై తీసుకెళ్లిపోయాడు.. కానీ తల్లిదండ్రులు అతన్ని పట్టుకోలేకపోయారని తెలిపారు. దీనిపై తల్లిదండ్రులు పదేపదే విజ్ఞప్తులు చేసినప్పటికీ, పోలీసు అధికారులు ఎలాంటి దర్యాప్తు చేపట్టలేదని ఆరోపించారు. పోలీసులు డ్రగ్స్ వినియోగం, బాలికపై దాడి గురించి ఏ విధమైన విచారణ జరపలేదని పేర్కొన్నారు. ప్రస్తుతం ఆ బాలిక భరోసా సెంటర్‌లో సహాయం పొందుతోంది.. కానీ బాలిక డ్రగ్ రాకెట్ పంజాలో ఇరుక్కుపోయి బాధపడుతోందని ఆవేదన చెందారు. నిందితులపై ఎలాంటి చర్య తీసుకోలేదని బండిసంజయ్ ట్వీట్‌లో పేర్కొన్నారు.

# ఒకప్పుడు మోస్ట్ వాంటెడ్ టెర్రరిస్ట్
# : నేడు వైట్ హౌస్‌లో ట్రంప్‌తో భేటీ!

మొదటి పేజి తరువాయి



డొనాల్డ్ ట్రంప్ మధ్యప్రాచ్య పర్యటన సందర్భంగా మే నెలలో సౌదీ అరేబియాలో సిరియా అధ్యక్షుడు అల్-షారాతో మొదటిసారి సమావేశమయ్యారు. ఆ సమయంలోనే ట్రంప్ సిరియాపై ఉన్న ఆంక్షలను ఎత్తివేస్తున్నట్లు ప్రకటించారు. తాజాగా నేడు (సోమవారం, నవంబర్ 10న) వైట్ హౌస్‌లో వీరిద్దరి మధ్య సమావేశం జరగనుంది. ఒకప్పుడు అహ్మద్ అల్-షారా ఒక భయంకరమైన ఉగ్రవాది. అప్పుడు అతడిని అబు మొహమ్మద్ అల్-గోలాని అనే పేరుతో పిలిచేవారు. 2003లో అమెరికా ఇరాక్‌పై దాడి చేయడానికి కొద్దికాలం ముందు అతడు అల్-ఖైదా ఉగ్రవాద సంస్థలో చేరాడు. 2006 నుంచి 2011 వరకు అల్-షారా అమెరికా జైలులో బందీగా ఉన్నాడు. ఆ తర్వాత ఉగ్రవాద కార్యకలాపాలు పెరిగినందుకు అమెరికా అతడిపై 10 మిలియన్ డాలర్ల రివార్డు కూడా ప్రకటించింది.జైలు నుంచి విడుదలైన తర్వాత అల్-షారా సిరియా అంతర్యుద్ధంలో అస్సాద్ పాలనకు వ్యతిరేకంగా పోరాడటానికి అల్-ఖైదా మద్దతుతో 2012లో అల్-నుస్రా ఫ్రంట్‌ను స్థాపించాడు. 2016లో అల్-షారా అల్-ఖైదాతో ఉన్న సంబంధాలను తెంచుకున్నాడు. అంతర్జాతీయ జిహాద్‌ను విడిచిపెట్టి సిరియాలోని మైనారిటీలను రక్షించే ఉద్దేశంతో దేశ పాలనపై దృష్టి పెట్టాడు. ఈ క్రమంలో 2017లో అల్-నుస్రాను ఇతర సంస్థలతో విలీనం చేసి హయత్ తహ్రీర్ అల్-షాం ను స్థాపించాడు. 8 డిసెంబర్ 2024న, సిరియాలో జరిగిన అధికార మార్పిడిలో %ఘూ% కీలక పాత్ర పోషించింది. ఈ మార్పిడిలో అల్-షారా ముఖ్య భూమిక వహించాడు. 29 జనవరి 2025న అల్-షారా సిరియా అధ్యక్షుడిగా నియమితులయ్యారు. అల్-షారా అమెరికా పర్యటన, ట్రంప్‌తో సమావేశం అమెరికా వైఖరిలో ఆకస్మిక మార్పును సూచిస్తుంది. ఒకప్పుడు అమెరికా మోస్ట్ వాంటెడ్ టెర్రరిస్ట్‌ల జాబితాలో ఉన్న వ్యక్తిని ఆ జాబితా నుంచి తొలగించి ఇప్పుడు వైట్ హౌస్‌లో సగౌరవంగా ఆహ్వానించడం ఆశ్చర్యం కలిగించడంతో పాటు అంతర్జాతీయంగా చర్చనీయాంశమైంది.

# హజ్ కోటాపై భారత్, సౌదీ మధ్య ఒప్పందం- ఈసారి ఎంతమంది వెళ్లొచ్చంటే?

మొదటి పేజి తరువాయి



అనుభవాన్ని నిర్ధారించడానికి సౌకర్యాలు, రవాణా, వసతి, ఆరోగ్య సేవలను మెరుగుపరచడంపై చర్చలు జరిపారు. ఈ క్రమంలో భారత్, సౌదీ అరేబియా మధ్య ద్వైపాక్షిక హజ్ ఒప్పందం కుదిరింది. ఈ క్రమంలో ఇరుపక్షాలు ఒప్పందంపై సంతకాలు చేశాయి.

ప్రవాస భారతీయులతో రిజిజు భేటీ

కిరణ్ రిజిజు ఈ పర్యటన సందర్భంగా హజ్ యాత్ర%-%2026 కోసం జరుగుతున్న సన్నాహాలను గురించి తెలుసుకోవడానికి జెడ్డాలోని భారత రాయబార కార్యాలయం, కాన్సులేట్ జనరల్ అధికారులతో అంతర్గత సమీక్ష సమావేశాన్ని కూడా నిర్వహించారు. భారతీయ యాత్రికుల సంక్షేమం, సౌకర్యాన్ని నిర్ధారించడానికి సౌదీ అధికారులతో సమన్వయంగా, సన్నిహితంగా ఉండేందుకు కాన్సులేట్ బృందాలు చేసిన ప్రయత్నాలను ఆయన ప్రశంసించారు. యాత్రికులకు అందుబాటులో ఉన్న మౌలిక సదుపాయాలు, సౌకర్యాలపై ప్రత్యక్ష అవగాహన పొందడానికి జెడ్డాలోని టెర్మినల్-1, హరమైన్ స్టేషన్?తో సహా జెడ్డా, తైఫ్?లోని కీలకమైన హజ్, ఉమ్రా సంబంధిత ప్రదేశాలను కూడా కేంద్ర మంత్రి కిరణ్ రిజిజు పర్యటించారు. అలాగే జెడ్డా, తైఫ్?లోని ప్రవాస భారతీయులనుతోనూ కాసేపు ముచ్చటించారు.

'ఇరుదేశాల సంబంధాల బలోపేతంలో ఇదొక ముఖ్యమైన అడుగు'

కాగా, భారత్-సౌదీ అరేబియా మధ్య కుదిరిన ద్వైపాక్షిక హజ్ ఒప్పందంపై కిరణ్ రిజిజు హర్షం వ్యక్తం చేశారు. ఈ డీల్ ఇరుదేశాల సంబంధాలను మరింతగా బలోపేతం చేయడంలో ఒక ముఖ్యమైన అడుగుగా అభివర్ణించారు. సౌదీ అరేబియా మంత్రి డాక్టర్ తౌఫిక్ బిన్ ఫజ్వాన్?తో ద్వైపాక్షిక సమావేశం నిర్వహించానని చెప్పారు. ఇరుదేశాలు ద్వైపాక్షిక హజ్ ఒప్పందంపై సంతకాలు చేశాయని వెల్లడించారు. 2026 సంవత్సరానికి భారతీయ యాత్రికులకు 1,75,025 హజ్ కోటా లభించిందని స్పష్టం చేశారు. "హజ్ యాత్ర 2026పై ఇరుదేశాల మంత్రులం చర్చించుకున్నాం. మా చర్చలు హజ్ యాత్రికులు అందరికీ సురక్షితమైన, సంతృప్తికరమైన దర్శనానికి కల్పించడమనే ఉమ్మడి నిబద్ధతను పునరుద్ఘాటించాయి" అని రిజిజు ఎక్స్ పోస్ట్?లో పేర్కొన్నారు. భారత్, సౌదీ అరేబియా మధ్య బలమైన సంబంధాలకు ఈ పర్యటన ఒక ముఖ్యమైన మైలురాయి అని కిరణ్ రిజిజు ఒక ప్రకటనలో పేర్కొన్నారు. విభిన్న రంగాల్లో ముఖ్యంగా సాంస్కృతిక మార్పిడి, సమాజ సంక్షేమం కోసం సహకారాన్ని విస్తరించడానికి రెండు దేశాల ఉమ్మడి నిబద్ధతతో ఉన్నాయని తెలిపారు. కాగా, కిరణ్ రిజిజు సౌదీ పర్యటన వల్ల భారత్-సౌదీ అరేబియా మధ్య సంబంధాలు మరింత మెరుగుపడనున్నాయి. అలాగే ద్వైపాక్షిక సంబంధాలు మరింత బలోపేతం కానున్నాయి. అలాగే రిజిజు పర్యటనతో ఇరుదేశాల మధ్య పరస్పర గౌరవం, స్నేహం, సహకార స్ఫూర్తి మరింత బలపడింది. సౌదీ పర్యటనలో కిరణ్ రిజిజుతో అదనపు కార్యదర్శి (గల్ఫ్) అసీమ్ ఆర్. మహాజన్, మైనారిటీ వ్యవహారాల మంత్రిత్వ శాఖ జాయింట్ సెక్రటరీ (హజ్) రామ్ సింగ లతో కూడిన ఉన్నత స్థాయి ప్రతినిధి బృందం ఉంది. సౌదీ హజ్, ఉమ్రా మంత్రి ఆహ్వానం మేరకు ఈ పర్యటన చేశారు.

# నవంబర్? 18న ప్రమాణ స్వీకారం చేస్తా : తేజస్వి యాదవ్

మొదటి పేజి తరువాయి



సోమవారం విలేకరుల సమావేశంలో మాట్లాడిన ఆయన, ఆర్?జేడీ నేతృత్వంలోని మహాగర్?బంధన్ బిహార్?లో? 'ఓట్ల చోరీని, వంచన'ను సహించదని స్పష్టం చేశారు. "బిహార్?లో మొదటి దశ అసెంబ్లీ ఎన్నికలు ముగిసి నాలుగు రోజులు గడిచింది. అయినా కూడా నంబర్? 6న వేసిన ఓటర్ల లింగం వారీ డేటాను ఈసీ వెల్లడించలేదు. ఇలా జరగడం ఇదే మొదటిసారి. గతంలో జెండర్-వైజ్ డేటాను వెంటనే ఇచ్చేవారు."

ఈసీ సరిగ్గా పని చేయడం ఆపేసింది!

ప్రధాని నరేంద్ర మోదీ, కేంద్ర హోంమంత్రి అమిత్ షా నాయకత్వంలో ఎలక్షన్ కమిషన్ సరిగ్గా పనిచేయడం లేదని తేజస్వి యాదవ్? ఆరోపించారు. కేంద్ర హోంమంత్రి అమిత్ ?షాతో ఈసీ కుమ్మక్కై సమస్యలు సృష్టించడానికి ప్రయత్నిస్తే, అధికారులు తీవ్ర పరిణామాలు ఎదుర్కొంటారని ఆయన హెచ్చరించారు. "బీజేపీ పాలిత రాష్ట్రాల నుంచి మొత్తం 208 కంపెనీల భద్రతా సిబ్బందిని బిహార్ ఎన్నికల విధుల కోసం మోహరించారు. ఇలా ఎందుకు చేశారు? బిహార్?లో మోహరించిన పోలీసుల్లో ఏకంగా 68 శాతం మంది బిహార్ పాలిత రాష్ట్రాలకు చెందినవారే.

మేము వారిపై నిఘా ఉంచుతున్నాం. కేంద్ర హోంమంత్రి అమిత్? షాతో సహా బయటి వ్యక్తులు బిహార్?ను నియంత్రించాలని అనుకుంటున్నారు. అయితే దీనిని బిహార్ ప్రజలు అనుమతించరు" అని తేజస్వి యాదవ్ అన్నారు.

మోదీ నెగిటివ్ రాజకీయాలు

తేజస్వి యాదవ్ ఈ సందర్భంగా ప్రధాని నరేంద్ర మోదీపై కూడా విమర్శలు గుప్పించారు. "మోదీ తన ఎన్నికల ప్రచార సమయంలో బిహార్?లోని నిరుద్యోగం, వలసలు వంటి సమస్యల గురించి మాట్లాడలేదు. కేవలం కుటిల రాజకీయాలు చేశారు. మరి ఈ రోజుల్లో మోదీ ఎలాంటి వెబ్ సిరీస్?లు చూస్తున్నారో నాకు తెలియదు. సామ్రాట్ చౌదరి, డాక్టర్ దిలీప్ జైసావల్?, మంగళ్? పాండేలపై ఉన్న అవినీతి ఆరోపణలపై ఆయన ఏమీ మాట్లాడలేదు. హులాస్? పాండే, ఆనంద్? మోహన్?, సునీల్? పాండే, మనోర్మ దేవీ లాంటి వారితో మోదీ వేదిక పంచుకున్నారు. వారేమైనా నిజాయితీపరులైన రాజకీయ నాయకులా కోట్లాది రూపాయల సృజన్ కుంభకోణంలో ప్రధాన నిందితుడైన విపిన్ శర్మను మోదీ పట్నాలో కలిశారు" అని తేజస్వి యాదవ్? విమర్శల వర్షం కురిపించారు.బిహార్ ఎన్నికల్లో విజయం సాధిస్తామని తేజస్వి యాదవ్ విశ్వాసం వ్యక్తం చేశారు. అంతేకాకుండా 'నవంబర్? 18న తాము ప్రమాణ స్వీకారం చేస్తామని అన్నారు. శాంతి భద్రతల విషయంలో రాజీపడేది లేదని, మహాగర్?బంధన్ బిహార్ ఎన్నికల్లో గెలిస్తే నేరస్థులు, మతతత్వ శక్తులు, అవినీతి పరులపై చర్యలు తీసుకుంటామని ఆయన పేర్కొన్నారు. బిహార్ లో 243 అసెంబ్లీ స్థానాలు ఉన్నాయి. ఈనెల 6న 18 జిల్లాల పరిధిలోని 121 నియోజకవర్గాల్లో తొలిదశ పోలింగ్ జరిగింది. మిగిలిన 122 సీట్లకు ఈ నెల 11న రెండో దశ పోలింగ్? జరగనుంది. 14న బిహార్ ఎన్నికల ఫలితాలు వెలువడనున్నాయి.

అక్షర విజేత
మంగళవారం--11-నవంబర్-2025

## ఆధ్యాత్మిక శరణులు శ్రీ ఆంజనేయ స్వామి మాస్టర్ గారికి ఘన సన్మానం



అక్షర విజేత కృష్ణ : కున్సీ శ్రీ వీరాంజనేయ స్వామి దేవాలయనికి భక్త బృందం తో విచ్చేసిన శ్రీ ఆంజనేయ మాస్టర్ త%శీ%గిడిగి గారిని గ్రామ%శీ% తరపున మహేష్ స్వామి, పూజారి శరణప్ప లు సన్మానించడం జరిగింది. అని ఈ సందర్బంగా మాట్లాడిన వారు డిసెంబర్ 03 వ తేదిన తంగిడి ఆంజనేయ స్వామి జాతర సందర్బంగా లక్ష రామ నామ జపం కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని, రామ నామంలో ఉన్నటు వంటి శక్తి ముక్తి మార్గం అని ఈ యొక్క మహత్తర కార్యంలో కున్సీ గ్రామంలోని భక్తులు పాల్గొని భక్తిని చాటలని అన్నారు.సాక్షాత్తు అయోధ్య రామాలయం నుండి పూజ సామాగ్రి తులసి మాల, శాలువా తీర్థం రామ నామ జపం లో పాల్గొనే భక్తులకు ఇవ్వడం జరుగుతుంది అని ఈ కార్యక్రమనికి జగత్ గురువులు, ఆధ్యాత్మిక సంతులు పాల్గొననున్నారని ఈ కార్యక్రమం నికి వచ్చి స్వామి వరి కృపకు పాత్రులు కావాలని అన్నారు. కార్యక్రమం గ్రామ ప్రముఖులు, యువకులు, భక్తులు పాల్గొన్నారు.

## హాకా వరి ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభించిన నాంపల్లి తాసిల్దార్ దేవ సింగ్, హాకా సెంటర్ ఇంచార్జ్ డాక్టర్ జి ఇందిర



అక్షరవిజేత,నాంపల్లి : నాంపల్లి మండల కేంద్రంలోని పెద్దాపురం (ఉప్పరిగూడెం)గ్రామంలో హాకా వరి సన్నాలు ధాన్యం, వరి దొడ్డు ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని నాంపల్లి తాసిల్దార్ దేవ సింగ్, హాకా వరి ధాన్యం కొనుగోలు కేంద్రం ఇంచార్జ్ డాక్టర్ గాలెంక ఇందిర కొబ్బరికాయ కొట్టి రిబ్బన్ కట్ చేశారు అనంతరం వారు మాట్లాడుతూ రైతులు కల్లాలలోనే వరి ధాన్యం ఆరబెట్టుకుని పేల్లలు తాలు లేకుండా ధాన్యాన్ని సెంటర్ కు తీసుకురావాలన్నారు. నాంపల్లి మండల వ్యవసాయ శాఖ అధికారి బండారు శివ, కోటేష్ మానిటరింగ్ ఆఫీసర్ వారు మాట్లాడుతూ ప్రభుత్వం ఏ గ్రేడ్ రకం ధర రూపాయలు 2389,సాధారణ రకం 2369, రైతులు పండించిన సన్నధాన్యానికి ప్రోత్సాహకంగా క్వింటాలుకు రూపాయలు 500 బోనస్ ప్రకటించడం జరిగింది అని తెలిపారు, ఈ కార్యక్రమంలో లారీ యూనియన్ అసోసియేషన్ రాజలింగం, ఏ ఈ ఓ జగన్, డాక్టర్ జి విజయ్ కుమార్ భవాని, జి వసుంధర, బుచపమ్మ, వెంకటమ్మ, వసంత, వసుమతి, తదితరులు పాల్గొన్నారు.

## దాతలు ముందుకు రావాలి



అక్షర విజేత, హైదరాబాద్ బ్యూరో : న్యూ బోయినపల్లి బాపూజీనగర్‌లోని శ్రీ దేవి నల్ల పోచమ్మ ఆలయం వద్ద సోమవారం ప్రత్యేకమైన అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ప్రముఖ సంఘ సేవకులు, లయన్స్ క్లబ్ ప్రతినిధి పృథ్వీనాథ్ సతీమణి స్వర్గీయ సుమిత్ర జ్ఞాపకార్థంగా కుటుంబ సభ్యులు ఈ సేవా కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ కార్యక్రమానికి కంటోన్మెంట్ బోర్డు మాజీ సభ్యులు జంపన ప్రతాప్ ముఖ్య అతిథిగా హాజరై అన్నదానాన్ని ప్రారంభించి పాల్గొన్నారు. ఈ సందర్భంగా జంపన ప్రతాప్ మాట్లాడుతూ పేదలకు ఒక పూట భోజనం అందించేందుకు దాతలు ముందుకు రావాలనీ అన్నారు. ఈ కార్యక్రమంలో పృథ్వీనాథ్ కుటుంబ సభ్యులు సునీల్ కుమార్, అనిల్ కుమార్, అనిత, శ్యామ్ సుందర్, ఆలయ కమిటీ సభ్యులు అజిత్, పుట్టి నర్సింహ, ప్రేమ్ ముదిరాజ్, శ్రీకాంత్, కృష్ణ ముదిరాజ్, స్థానిక నాయకులు సాయిబాబా యాదవ్, మారుతీ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## అందెశ్రీ గారి ఆకస్మిక మరణ వార్త ఎంతో బాధాకరం... కేశంపేట మండల మాజీ జడ్పిటిసి తాండ్ర విశాల

శ్రవణ్ రెడ్డి.



అక్షర విజేత షాద్నగర్ : తెలంగాణ రాష్ట్ర గీతమైన "జయ జయ హే తెలంగాణ" రచయిత అందెశ్రీ ఆకస్మిక మరణ వార్త ఎంతో బాధాకరం. తెలంగాణ సాహితీ లోకానికి ఇది తీరని లోటు. మలిదశ తెలంగాణ ఉద్యమంలో ఆయన రాసిన గీతం ప్రజలలో చైతన్యాన్ని రగిలించి, అందరినీ ఒక్కతాటి మీదకు తీసుకువచ్చింది. ఆయన సాహితీ కృషి చరిత్రలో చిరస్థాయిగా నిలుస్తుంది. ప్రజాప్రభుత్వం ఏర్పడిన తరువాత రాష్ట్ర గీతంగా "జయ జయ హే తెలంగాణ" ప్రకటించిన రోజున అందెశ్రీ కళ్లలో కనిపించిన ఆనందం, ఉద్విగ్నత నేటికీ తారసపడుతోంది. సాహితీ వనంలో మహావటవృక్షం కూలిపోయినంత బాధ ఈ రోజు మనందరిదీ. అందెశ్రీ కుటుంబ సభ్యులకు కేశంపేట మండల మాజీ జడ్పిటిసి తాండ్ర విశాల శ్రవణ్ రెడ్డి ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తూ, ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుణ్ని ప్రార్థిస్తున్నారు.

## అందెశ్రీ ఆత్మకు శాంతి కలగాలని మౌనం పాటించినివాళులర్పించిన నాయకులు



అక్షర విజేత, గణపురం : గణపురం మండల కేంద్రంలో బీసీ జేఏసీ ఆధ్వర్యంలో జయ జయహే తెలంగాణ పాటతో తెలంగాణ కీర్తి ప్రపంచానికిచాటిన అందెశ్రీగొంతుమూగబోయిందిఅందెశ్రీ తుది శ్వాస విడవడం జరిగింది.గణపురంమండల కేంద్రంలో వారిని గుర్తు చేస్తూ వారి ఆత్మకు శాంతి చేకూరాలని వారి చిత్రపటానికి పూలమాల వేసి రెండు నిమిషాలు మౌనం పాటించి నివాళు లర్పించడం జరిగింది.ఈ కార్యక్రమంలో బీసీ జేఏసీ మండల అధ్యక్షులు బత్తిని శంకర్ గౌడ్,ధర్మ సమాజ్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి కండె రవి, జిల్లా జేఏసీ కో కన్వీనర్ పోతర్ల మల్లికార్జున్,అంబేద్కర్ యువజన సంఘం మండల అధ్యక్షులు శనిగరపు రాజేందర్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు రేపాక రాజేందర్ ,టిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు మోతే కర్ణాకర్ రెడ్డి,మాజీ జెడ్పిటిసి మోటపోతులశివశంకర్ గౌడ్ ,జిల్లా మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ పోలసాని నరసింగరావు, పంచాయతీ కార్యదర్శి ఉమ్మల విజేందర్, ఎంపిటిసి అశోక్ రెడ్డి, మాజీ సర్పంచ్ గంధం సుధాకర్, కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు ఆరు ముళ్ళ ఎల్ల స్వామి, కాంగ్రెస్ పార్టీ గ్రామ కమిటీ అధ్యక్షుడు ఓరుగంటి కృష్ణ, ఎస్సీ సెల్ మండల ప్రధాన కార్యదర్శి ఎలకపల్లి రమేష్,దూడపాక శ్రీనివాస్, కొయ్యల శంకర్, ఇంజపెల్లి రవి, తదితరులు పాల్గొన్నారు.

# సాహితీ వీరుడా.. అందుకో వందనం

షాద్ నగర్ ఎమ్మెల్యే "వీర్లపల్లి శంకర్"

అందెశ్రీ మరణం తెలంగాణకు తీరనిలోటు

"జయ జయహే తెలంగాణ" అంటూ

అక్షరాలు రాసిన ఆ చెయ్యి లేదంటే

నమ్మలేకపోతున్నా

అందెశ్రీకు తగిన గుర్తింపునిచ్చింది

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి.

అందెశ్రీ కుటుంబానికి అన్ని విధాలా

ప్రభుత్వం అండదండగా ఉంటుంది

షాద్ నగర్ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో

అందెశ్రీకి "ఘన నివాళి"

నివాళి అర్పించిన ఎమ్మెల్యే, తదితర కాంగ్రెస్ నాయకులు.







అక్షర విజేత షాద్నగర్ : జయ జయహే తెలంగాణ అంటూ అక్షరాలు రాసిన ఆ చేయి ఇప్పుడు లేదని తలుచుకుంటేనే

ఎంతో బాధగా ఉంది.. తెలంగాణ రాష్ట్ర ఉద్యమానికి తన వంతు సహకారం అందించి నేటి వరకు సాహిత్య లోకానికి అక్షర రూపంలో అండగా నిలబడిన సరస్వతీ పుత్రుడు మరో నవ కాళిదాసు ప్రముఖ కవి, గాయకుడు అందెశ్రీ మరణం తెలంగాణ రాష్ట్రానికి, సాహిత్య లోకానికి తీరనిలోటని షాద్ నగర్ ఎమ్మెల్యే, రాష్ట్ర ప్రభుత్వ రంగ సంస్థల చైర్మన్ వీర్లపల్లి శంకర్ ఆవేదన వ్యక్తం చేశారు. ప్రముఖ కవి, రచయిత అందెశ్రీ మరణంపై ఎమ్మెల్యే శంకర్ సోమవారం దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. షాద్ నగర్ ఎమ్మెల్యే ప్రభుత్వ క్యాంపు కార్యాలయంలో పట్టణ అధ్యక్షుడు చెన్నయ్య ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ శ్రేణులు తదితర నాయకులు అందెశ్రీ చిత్రపటానికి నివాళులు అర్పించి శ్రద్ధాంజలి ఘటించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ మీడియాతో మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర సాధన కోసం సాగిన సాంస్కృతిక ఉద్యమంలో, కవిగా తన పాటలతో, సాహిత్యంతో, కీలక పాత్ర పోషించిన అందెశ్రీ మరణం తెలంగాణకు తీరనిలోటని అన్నారు. ఉద్యమ కాలంలో అందెశ్రీతో ఎంతోమంది కవులు కళాకారులు రాజకీయ నాయకులకు అదే విధంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తదితర ప్రభుత్వానీతో ఉన్న అనుబంధాన్ని ఎమ్మెల్యే శంకర్ ఈ సందర్భంగా స్మరించుకున్నారు. అందెశ్రీ మరణంతో శోకతప్త హృదయులైన కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని తెలిపారు. అందెశ్రీ పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని ఎమ్మెల్యే శంకర్ ప్రార్థించారు. తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు తర్వాత అందెశ్రీకి తగిన గుర్తింపు గత ప్రభుత్వం ఇవ్వలేదని విచారణ వ్యక్తం చేశారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అయ్యాక ఆయనను ఎంతో ఘనంగా సత్కరించి అన్ని విధాల ఆదుకున్నారని గుర్తు చేశారు. అధ్యక్షుడి కుటుంబానికి రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సర్కార్ అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. అదేవిధంగా అందెశ్రీ మరణంపై మరో కాంగ్రెస్ నాయకులు సీనియర్ నేత పి రఘునాయక్ మాట్లాడుతూ స్పందించారు. ప్రముఖ కవి, రచయిత అందెశ్రీ అకాల మరణం బాధాకరమని అన్నారు. ఆయన కుటుంబ సభ్యులకు, అభిమానులకు ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. అందెశ్రీ ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుడిని ప్రార్థిస్తున్నానని అన్నారు. సినీ, సాహితీ ప్రస్థానం గురించి రఘునాయక్ వివరిస్తూ గొర్రెల కాపరిగా జీవన ప్రస్థానాన్ని ప్రారంభించిన ఆయన భవన నిర్మాణ కార్మికుడిగా కూడా పని చేశారన్నారు. పాఠశాల చదువు లేకుండానే మేటి రచయితగా రాణించారనీ తన రచనలతో తెలంగాణ ఉద్యమంలో కీలక పాత్ర పోషించారన్నారు. తెలంగాణ రాష్ట్ర గీతం 'జయ జయహే తెలంగాణ' ఆయన రాసిందేనని 'మాయమైపోతున్నడమ్మా' పాటతో ప్రజల్లో విశేషమైన పేరును సంపాదించుకున్నారనీ, ఆశువు కవిత్వం చెప్పడంలో అందెశ్రీ దిట్ట అనీ సినీ రంగానికి సైతం ఆయన సేవలందించారనీ 2006లో 'గంగ' సినిమాకు గాను అందెశ్రీకి నంది పురస్కారం లభించిందన్నారు. 2014లో అకాడమీ ఆఫ్ యూనివర్సల్ గ్లోబల్ పీస్ డాక్టరేట్, 2015లో దాశరథి సాహితీ పురస్కారం, 2015లో రావూరి భరద్వాజ సాహితీ పురస్కారం, 2022లో జానకమ్మ జాతీయ పురస్కారం, 2024లో దాశరథి కృష్ణమాచార్య సాహితీ పురస్కారం, లోక్నాయక్ పురస్కారంతోపాటు కాకతీయ యూనివర్సిటీ నుంచి అందెశ్రీ గౌరవ డాక్టరేట్ అందుకున్నారనీ రఘునాయక్ వివరించారు. శ్రద్ధాంజలి ఘటించిన వారిలో మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ సులోచన కృష్ణారెడ్డి, వైస్ చైర్మన్ మహమ్మద్ అలీ ఖాన్ బాబర్, పట్టణ అధ్యక్షుడు చెన్నయ్య, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు బాలరాజ్ గౌడ్, సీనియర్ నాయకులు చెంది తిరుపతిరెడ్డి, అగ్గనూరు బస్వం, ముబారక్ అలీ ఖాన్, చంద్రశేఖర్, గోదా మాధవులు, ముబారక్ అలీఖాన్, శ్రీను నాయక్, సయ్యద్ ఖదీర్, దిలీప్, చిన్న, మురళీమోహన్ అప్పి, జంగారి రవి తదితరులు పాల్గొన్నారు..

# జీవో 34 అమలు అయ్యేలా చూడాలి

కలెక్టర్ ఎదుట నిరసన, కలెక్టర్ కు వినతిపత్రం

అందజేసిన ఎన్పిఆర్డి

దివ్యాంగులకు ప్రత్యేక శాఖ కేటాయించాలి

ఎన్పి ఆర్డి జిల్లా అధ్యక్షుడు ఆశన్న గారి భుజంగ రెడ్డి, ప్రధాన కార్యదర్శి జేర్కొని రాజు.





అక్షర విజేత, ఇబ్రహీంపట్నం :- వికలాంగుల సంక్షేమ శాఖను ప్రత్యేక శాఖగా మార్చాలని, జీవో 34 అమలు చేయాలని వికలాంగుల హక్కుల జాతీయ వేదిక రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు ఆశన్న గారి భుజంగారెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి జేర్కొని రాజు అన్నారు. రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు రంగారెడ్డి జిల్లా కలెక్టర్ కార్యాలయం ఎదుట ధర్నా చేపట్టారు. అనంతరం జిల్లా కలెక్టర్ సి.నారాయణరెడ్డి కి ప్రజావాణిలో వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ... తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం 2022 డిసెంబర్ 2న విడుదల చేసిన జీవో నెం.34 ప్రకారం వికలాంగుల సంక్షేమ శాఖను మహిళా, శిశు సంక్షేమ శాఖ నుండి వేరు చేసి ప్రత్యేక శాఖగా ఏర్పాటు చేయాలని నిర్ణయించినప్పటికీ, ఇప్పటివరకు ఆ ఉత్తర్వులు అమల్లోకి రాకపోవడంపై వికలాంగుల హక్కుల జాతీయ వేదిక తీవ్ర ఆందోళన వ్యక్తం చేసింది. ఈ సందర్భంగా వారు రాష్ట్ర ప్రభుత్వాన్ని ఉద్దేశించి వికలాంగుల సంక్షేమానికి సంబంధించిన జీవో 34ను వెంటనే అమలు చేయండి అని డిమాండ్ చేశారు. జీవో 34 ప్రకారం మహిళా, శిశు సంక్షేమ శాఖలో విలీనమై ఉన్న వికలాంగుల సంక్షేమ శాఖను తిరిగి వేరు చేసి, ప్రతి జిల్లాలో అసిస్టెంట్ డైరెక్టర్ (వికలాంగుల సంక్షేమం) పదవిని పునరుద్ధరించాలని ప్రభుత్వం నిర్ణయించింది. అంతేకాకుండా, శాఖ నిర్వహణ కోసం అవసరమైన సిబ్బందిని సర్దుబాటు చేసి ప్రత్యేకంగా వికలాంగుల సేవా కేంద్రాల ద్వారా కార్యక్రమాలు అమలు చేయాలని కూడా ఆ జీవోలో పేర్కొంది. అయితే మూడు సంవత్సరాలు గడిచినా జీవో అమలు కావడం లేదని, దానివల్ల జిల్లాల స్థాయిలో వికలాంగుల సంక్షేమ కార్యక్రమాలు తీవ్రంగా నష్టపోతున్నాయని వేదిక నాయకులు ఆవేదన వ్యక్తం చేశారు.ప్రభుత్వం జీవో ఇచ్చి మూడు సంవత్సరాలు గడిచినా, దానిని అమలు చేయకపోవడం వికలాంగుల పట్ల నిర్లక్ష్యాన్ని సూచిస్తుంది. ప్రతి జిల్లాలో ప్రత్యేక శాఖ ఉంటేనే సేవలు సమర్థవంతంగా అందుతాయి. ప్రభుత్వం తక్షణమే చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. వికలాంగుల హక్కుల జాతీయ వేదిక రాష్ట్ర కమిటీ కూడా ఈ సందర్భంగా ప్రకటన విడుదల చేస్తూ... జీవో 34 అమలుతో ప్రతి జిల్లాలో వికలాంగుల సమస్యలు త్వరగా పరిష్కరించబడతాయి. ప్రత్యేక శాఖ ఏర్పాటుతో పింఛన్లు, ఉపాధి పథకాలు, పునరావాస కార్యక్రమాలు సమర్థవంతంగా సాగుతాయి. ప్రభుత్వం ఇక ఆలస్యం చేయకుండా జీవో అమలు చేయాలని విజ్ఞప్తి చేసింది. వికలాంగుల హక్కుల చట్టం (ఆర్ పి డబ్ల్యూ డి యాక్ట్ 2016) ప్రకారం ప్రతి రాష్ట్రంలో ప్రత్యేక మానిటరింగ్ మెకానిజం ఉండాలి. జీవో 34 అమలవడం ఆ దిశగా ఒక ముందడుగు అవుతుంది. అందుకే ప్రభుత్వం వెంటనే ఈ నిర్ణయాన్ని అమలులోకి తేవాలని తెలిపారు. ధర్నాలో వికలాంగుల సంఘాల ప్రతినిధులు, కార్యకర్తలు, వివిధ సంస్థల సభ్యులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## కొంటూరు చెరువును పర్యాటక కేంద్రంగా చేప పిల్లల పంపిణీతో మత్స్యకారులకు ఉపాధి భరోసా





అక్షర విజేత మెదక్ : మెదక్ నియోజకవర్గంలోని రాజ్‌పల్లి, మల్కాపూర్ తండా, కొంటూర్ ప్రాంతాల్లో శాసనసభ్యులు మైనంపల్లి రోహిత్ రావు విస్తృతంగా పర్యటించారు. అనంతరం కొంటూరులో ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడారు. రైతుల సంక్షేమం కోసం ప్రభుత్వం తీసుకున్న చర్యలను ఈ సందర్భంగా వివరించారు. రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన రైతు రుణమాఫీ ద్వారా సుమారు రూ.35 వేల కోట్ల మేర రైతులకు ఉపశమనం కల్పించామన్నారు. ఇందిరమ్మ ఇళు ,, గృహలక్ష్మి, మహాలక్ష్మి వంటి పథకాలు ప్రజలకు ఎంతో మేలు చేస్తున్నాయన్నారు. ప్రజల సంక్షేమమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని ఎమ్మెల్యే రోహిత్ రావు స్పష్టం చేశారు. మత్స్యకారుల అభ్యున్నతే లక్ష్యంగా చేప పిల్లల పంపిణీ కార్యక్రమాన్ని రాష్ట్ర ప్రభుత్వం 100% రాయితీతో చేపడుతోందని పేర్కొన్నారు. మెదక్ మండలం కొంటూరు పెద్దచెరువులో ఈ రోజు 1,84,500 చేప పిల్లలను మత్స్య శాఖ అధికారులు, మత్స్య సహకార సంఘ ప్రతినిధుల సమక్షంలో విడుదల చేసినట్లు తెలిపారు. మెదక్ నియోజకవర్గ పరిధిలో ఉన్న మొత్తం 546 చెరువులు, కుంటలలో రూ.200.88 లక్షల విలువగల 211.39 లక్షల చేప పిల్లలను పంపిణీ చేయనున్నట్లు తెలిపారు. అందులో 39 పెరినియల్ చెరువులకు 63.28 లక్షల 80-100 మి.మీ. సైజు చేప పిల్లలు, 507 సీజనల్ చెరువులకు 148.10 లక్షల 35-40 మి.మీ. చేప పిల్లలు విడుదల చేస్తున్నామని వివరించారు. ఇక మొత్తం జిల్లాలోని 1728 చెరువులలో రూ.488.75 లక్షల విలువగల 550.88 లక్షల చేప పిల్లలను ప్రభుత్వం విడుదల చేపడుతోందని తెలిపారు. ఇందులో 82 పెరినియల్ చెరువులలో 132.43 లక్షల 80-100 మి.మీ. చేప పిల్లలు, 1646 సీజనల్ చెరువులలో 418.45 లక్షల 35-40 మి.మీ. చేప పిల్లలు పంపిణీ చేయబడనున్నట్లు చెప్పారు. జిల్లాలోని 309 మత్స్య పారిశ్రామిక సహకార సంఘాల్లో 16,820 మంది సభ్యులు, మెదక్ నియోజకవర్గంలోని 98 సంఘాల్లో 6,762 మంది సభ్యులు ఈ పంపిణీ ద్వారా ఉపాధి అవకాశాలు పొందుతున్నారని తెలిపారు. జిల్లాలో చేపల వినియోగంతో పాటు ఎగుమతులు కూడా పెరుగుతాయని అన్నారు. కొంటూరు చెరువును సుందరీకరించి పర్యాటక కేంద్రంగా అభివృద్ధి చేసే దిశగా చర్యలు చేపడతామని ఎమ్మెల్యే రోహిత్ రావు భరోసా ఇచ్చారు. అర్హులైన ప్రతి నిరుపేదకు ఇందిరమ్మ ఇళ్లు నిర్మించి ఇస్తామని హామీ ఇచ్చారు. ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ పనులను ప్రత్యక్షంగా పరిశీలించి లబ్ధిదారులతో మాట్లాడారు. ఈ కార్యక్రమంలో జిల్లా మత్స్యశాఖ అధికారి మల్లేశం, జిల్లా మత్స్య సహకార సంఘం అధ్యక్షులు ఎం.రామకృష్ణ, ఎల్లబోయిన ప్రశాంత్, డైరెక్టర్ జి.దేవేందర్, జి.అంజయ్యతో పాటు ప్రజా ప్రతినిధులు, అధికారులు పాల్గొన్నారు.

# గీత కార్మికుల న్యాయపరమైన డిమాండ్లు నెరవేర్చాలి....

పెండింగ్ లో ఉన్న రూ 13 కోట్ల ఎక్స్గ్రేషియా

బకాయిలను వెంటనే విడుదల చేయాలి...

తెలంగాణ గీత పని వారల సంఘం జిల్లా అధ్యక్ష

కార్యదర్శులు , రేగటి లింగయ్య, కొండ

కోటయ్యలు డిమాండ్...



అక్షర విజేత సూర్యాపేట ప్రతినిధి : రాష్ట్రంలో ప్రమాదవశాత్తు తాటి, ఈత చెట్లపై నుండి పడి మరణించిన గీత కార్మికులకు చెల్లించాల్సిన రూ 13 కోట్ల ఎక్స్గ్రేషియా బకాయిలను వెంటనే విడుదల చేయాలని తెలంగాణ గీతా పనివారల సంఘం జిల్లా అధ్యక్ష కార్యదర్శిలు రేగటి లింగయ్య, కొండ కోటయ్యలు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో అదనపు కలెక్టర్ కే సీతారామారావుకు వివిధ డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గీత కార్మికులందరికీ వృత్తి రక్షణ కవచాలు పంపిణీ చేయాలని డిమాండ్ చేశారు గీత వృత్తిలో పని చేస్తూ చనిపోయిన కుటుంబాలకు ఎక్స్గ్రేషియాను 5 లక్షల రూపాయల నుండి 10 లక్షల రూపాయలకు పెంచాలని అదేవిధంగా గాయాల పాలైన కార్మికులకు 2 లక్షల రూపాయలు చెల్లించాలని డిమాండ్ చేశారు. మెడికల్ బోర్డు విధానాన్ని రద్దుచేసి ప్రభుత్వం సివిల్ సర్జన్ పర్యవేక్షణలో శాశ్వత వికలాంగులకు నిర్ధారణ సర్టిఫికెట్ పద్ధతిని పునరుద్ధించాలని ప్రభుత్వాన్ని కోరారు. రాష్ట్రంలో అన్ని కల్లుగీత సహకార సంఘాలకు టిఎఫ్టిలకు శాశ్వత లైసెన్సులు ఇవ్వాలని అర్హులైన ప్రతి ఒక్కరికి గుర్తింపు కార్డులు ఇవ్వాలని కోరారు. గీత వృత్తి రక్షణ వృత్తిదారుల సంక్షేమ ఆధునికరణ వన పెంపకానికి 10 ఎకరాల భూమి కేటాయించాలని కొత్తగా దరఖాస్తు చేసుకున్న ప్రతి గీత కార్మికునికి పెన్షన్ మంజూరు చేయాలని వారు కోరారు. గీత పరివారాల సంఘం జాతీయ నాయకులు మాజీ నల్లగొండ పార్లమెంట్ సభ్యులు బొమ్మగాని ధర్మభిక్షం విగ్రహం ట్యాంక్ బండ్ పై పెట్టాలని, అదేవిధంగా సూర్యాపేట జిల్లాకు ధర్మభిక్షం పేరు పెట్టాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో గీత పని వారాల సంఘం జిల్లా గౌరవ అధ్యక్షులు బొమ్మగాని శ్రీనివాస్, జిల్లా నాయకులు పాలకూరి బాబు, దొరపెల్లి శంకర్, బూర వెంకటేశ్వర్లు, తొట్ల ప్రభాకర్, బొడ్డు రామచంద్రు, బండారు లక్ష్మయ్య, రెడ్డిమల్ల శ్రీను, పెద్ది వెంకన్న, బూర లింగయ్య, అయితే గాని వెంకన్న, పందుల జానయ్య, దోనేటి పిచ్చయ్య, పోలిశెట్టి సైదులు, రేగటి సాంబయ్య, రాపర్తి కాటంరాజు, ఇటుకుల ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో మీటింగ్ హాల్ నిర్మించాలి

### తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి మట్టి పెల్లి సైదులు





**అక్షర విజేత సూర్యాపేట ప్రతినిధి :** ఆత్మకూర్ ఎస్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో మీటింగ్ హాల్ నిర్మాణం వెంటనే చేపట్టాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి మట్టిపల్లి సైదులు డిమాండ్ చేశారు. సోమవారం తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం ఆత్మకూర్ (ఎస్ ) మండల కమిటీ ఆధ్వర్యంలో జిల్లా కమిటీ పిలుపులో భాగంగా ఆత్మకూర్ (ఎస్ ) మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో నెలకొన్న సమస్యలపై సర్వే నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో మీటింగ్ హాల్ లేకపోవడంతో బయట చెట్ల కింద సమావేశాలు నిర్వహించాల్సి వస్తుందన్నారు. ప్రభుత్వం తక్షణమే బడ్జెట్ కేటాయించి మీటింగ్ హాల్ నిర్మాణం చేపట్టాలన్నారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో నెలకొన్న మౌలిక సమస్యలు పరిష్కరించి సౌకర్యాలు మెరుగుపరచాలని కోరారు. రోగులు తాగటానికి కనీసం మంచినీళ్లు లేవన్నారు. ఖాళీగా ఉన్న పోస్టులను వెంటనే భర్తీ చేయాలన్నారు. కుక్క కాటు మందు అందుబాటులో లేకపోవడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ప్రభుత్వం తక్షణమే కుక్క కాటు మందు రోగులకు అందుబాటులో ఉంచాలన్నారు. ఆసుపత్రిలో బెడ్ల సంఖ్య ఆరు నుండి 50 కి పెంచాలన్నారు. ఆసుపత్రిలో జనరేటర్ లేకపోవడంతో రోగులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ప్రభుత్వం తక్షణమే జనరేటర్ సౌకర్యం కల్పించాలన్నారు.మందుల కొరతను నివారించి అన్ని రకాల వైద్య పరీక్షలు చేయాలన్నారు. ప్రభుత్వ ఆసుపత్రికి అటెండర్ ల సంఖ్యను పెంచాలన్నారు. ప్రభుత్వ ఆసుపత్రులలో పనిచేస్తున్న ఏఎన్ఎం లను పర్మనెంట్ చేయాలన్నారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో దయాలసిస్ సెంటర్ ను ఏర్పాటు చేయాలన్నారు. 24 గంటలు వైద్యం అందేలా చర్యలు చేపట్టాలన్నారు. ఈ కార్యక్రమంలో సిఐటియు మండల కన్వీనర్ యాతాకుల వెంకన్న, రైతు సంఘం మండల నాయకులు యాతాకుల మల్లయ్య, డివైఎఫ్ఐ మండల నాయకులు ములకలపల్లి మహేందర్, బొడ్డు కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# శ్రీశైలంలో అలరించిన అష్టావధానం



**అక్షరవిజేత, వికారాబాద్ ప్రతినిధి :** సాహితీ కవి యాత్రలో భాగంగా పద్య పద భారతి వికారాబాద్ సంస్థ ఆధ్వర్యంలో శ్రీశైల మహా క్షేత్రంలో కవి సమ్మేళనం, అష్టావధానం నిర్వహించారు. వికారాబాద్ జిల్లా కేంద్రం నుండి 25 మంది కవులు రెండు రోజుల కవి యాత్ర నిర్వహించారు. ఇందులో భాగంగా యాగంటి, మహానంది, శ్రీశైలం క్షేత్రాలను సందర్శించారు. శ్రీశైలంలో డాక్టర్ మలుగ అంజయ్య శతావధాని అష్టావధానం చేయగా కవులు తమ కవితలను వినిపించారు. ఈ కార్యక్రమంలో దత్తగిరి పీఠం శ్రీశైలం నిర్వాహకురాలు ఆనంద గిరి మాత మాట్లాడుతూ, సాహితీ కవి యాత్ర చేయడం కవులకు కొత్త ఆలోచనలను కల్పించడమని, సాహిత్యం సమాజాన్ని ప్రతిబింబించాలని చెప్పారు. కవులు సమాజ హితం కోరి రచనలు చేసి నిజాన్ని నిర్భయంగా చెప్పాలన్నారు. సాహిత్యం మనిషికి నిజమైన ఆనందాన్ని, విజ్ఞానాన్ని,అందిస్తుందని చెప్పారు. అవధానం తెలుగు భాషకే సొంతమైన మేధోపరమైన సాహిత్య క్రీడ అని వారు వివరించారు. అష్టావధానంలో ప్రేక్షకులు అడిగిన ప్రశ్నలకు అవధాని అవలీలగా సమాధానం చెప్పారు. ఈ కార్యక్రమంలో సంస్థ అధ్యక్ష కార్యదర్శులు రాఘవేంద్రాచార్యులు, డాక్టర్ మున్నూరు రాజు, మల్కనెల్లి లాల్ రెడ్డి, పోలే విశ్వనాథం, సుధాకర్ గౌడ్, రెడ్యా రాథోడ్, దివాకర శాస్త్రి, శ్రీనివాస చారి, శ్రీరాములు, వెంకట్ ధర్మచక్ర తదితర కవులు పాల్గొన్నారు.

# కొనుగోళ్లను వేగవంతం చేయండి

### కలెక్టర్ టి.వినయ్ కృష్ణారెడ్డి





**అక్షర విజేత, నిజామాబాద్ ప్రతినిధి :** కొనుగోలు కేంద్రాల ద్వారా పంట ఉత్పత్తుల సేకరణ ప్రక్రియను వేగవంతం చేయాలని కలెక్టర్ టి.వినయ్ కృష్ణారెడ్డి అధికారులను ఆదేశించారు. బోధన్ మండలం బండార్ పల్లి లో మార్క్ ఫెడ్ ఆధ్వర్యంలో కొనసాగుతున్న సోయాబీన్ కొనుగోలు కేంద్రాన్ని, కల్దుర్కిలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను కలెక్టర్ సోమవారం సందర్శించారు. సోయాబీన్ సేకరణ కేంద్రంలో రైతుల నుండి సేకరించిన సోయాబీన్ నిల్వల నాణ్యతను పరిశీలించారు. ఇప్పటివరకు ఎంత పరిమాణంలో సోయాబీన్ కొనుగోలు చేశారనే వివరాలను అడిగి తెలుసుకున్నారు. రైతులకు ఇబ్బందులు తలెత్తకుండా అవసరమైన ప్రాంతాలలో సోయాబీన్, మొక్కజొన్న కొనుగోలు కేంద్రాలను అందుబాటులో ఉంచాలని సంబంధిత అధికారులను కలెక్టర్ ఆదేశించారు. ప్రతి కేంద్రంలో సరిపడా గన్నీ బ్యాగులు అందుబాటులో ఉంచాలని, రవాణా పరమైన ఇబ్బందులు తలెత్తకుండా ప్రణాళికాబద్ధంగా కృషి చేయాలని సూచించారు. అనంతరం కల్దుర్కి గ్రామంలోని వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని తనిఖీ చేశారు. రైస్ మిల్లులకు ఎన్ని లోడ్ ల లారీలు వెళ్ళాయి, ట్రక్ షీట్లు వెంటవెంటనే తెప్పించుకుని ట్యాబ్ ఎంట్రీలు చేస్తున్నారా అని ఆరా తీశారు. ధాన్యం సేకరణ, మిల్లులకు తరలింపు వివరాలతో కూడిన రికార్డులను పరిశీలించారు. ధాన్యం సేకరణ ప్రక్రియ తుది దశకు చేరినందున కొనుగోళ్లను వేగవంతం చేయాలని అన్నారు. పూర్తి స్థాయిలో ధాన్యం సేకరణ జరిగిన మీదట కొనుగోలు కేంద్రాలను మూసివేసే ముందు ట్రక్ షీట్ లు తదితర అంశాలను క్షుణ్ణంగా పరిశీలించుకోవాలని, ఎలాంటి పొరపాట్లకు తావు లేకుండా జాగ్రత్తలు తీసుకోవాలని హితవు పలికారు. 17శాతానికి లోబడి తేమ ఉన్న ధాన్యాన్ని రైతులు కేంద్రాలకు తెచ్చిన వెంటనే తూకం జరిపించాలని, ఎట్టి పరిస్థితుల్లోనూ అనవసర కాలయాపన కాకుండా, రైతులు ఇబ్బందులు పడకుండా చూడాలని అన్నారు. కలెక్టర్ వెంట ట్రైనీ డిప్యూటీ కలెక్టర్ సందీప్, మార్క్ ఫెడ్ డీ.ఎం మహేష్, బోధన్ తహసిల్దార్ విఠల్, కేంద్రాల నిర్వాహకులు ఉన్నారు.

# కోటగుళ్లలో గణపేశ్వరునికి నందీశ్వరునికి రుద్రాభిషేకం

### స్వామివారికిభవాని మాతకు పట్టు వస్త్రాలు సమర్పించిన సిఐ దంపతులు







**అక్షర విజేత, గణపురం :** గణపురం మండల కేంద్రంలోని ప్రసిద్ధిగాంచిన చారిత్రక సంపద కాకతీయుల కళా క్షేత్రం శ్రీ భవాని సహిత గణపేశ్వరాలయం కోటగుళ్ళ కు కార్తిక సోమవారం శోభ సంతరించుకుంది. సోమవార పర్వదినాన్ని పురస్కరించుకొని ఉదయం గణపతి పూజతో ఆలయ అర్చకులు జూలపల్లి నాగరాజు పూజా కార్యక్రమాలను ప్రారంభించారు.కార్తీక మాసం సందర్భంగా భూపాలపల్లి సర్కిల్ ఇన్ స్పెక్టర్ దొమ్మాటి నరేష్ కుమార్ గౌడ్ లక్ష్మి దంపతులు గణపేశ్వరునికి నందీశ్వరునికి రుద్రాభిషేకం నిర్వహించారు. అనంతరం స్వామివారికి భవాని మాతకు పట్టు వస్త్రాలు చీరే సారే సమర్పించారు. అనంతరం స్వామివారిని కోటగుళ్ల పరిరక్షణ కమిటీ ఆధ్వర్యంలో పట్టు వస్త్రాలతో ప్రత్యేకంగా అలంకరించారు.ఈ సందర్భంగా వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన భక్తులు స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.మహిళలు ఆలయ ప్రాంగణంలో దీపాలను వెలిగించి దీపదానాలు చేశారు. పూజా కార్యక్రమాలు అనంతరం అర్చకులు నాగరాజు భక్తులకు ఆశీర్వచనాలు తీర్థప్రసాదాలను అందజేశారు.

# ఘనంగా కార్తీక సోమవారం పూజలు









**అక్షర విజేత సూర్యాపేట ప్రతినిధి :** కార్తీక మాసం 3 వ సోమవారాన్ని పురస్కరించుకొని జిల్లా కేంద్రంలోని పలు శివాలయాల్లో సోమవారం భక్తులు తెల్లవారుజాము నుండే అధిక సంఖ్యలో భక్తులు పాల్గొని అభిషేకాలు నిర్వహించారు. కాసరబాద్ లోని ఉమామహేశ్వర స్వామి దేవాలయం, తహశీల్దార్ రోడ్ లోని విశ్వనాథ స్వామి దేవాలయం, విద్యానగర్ చౌరస్తాలోని శ్రీరామలింగేశ్వర స్వామి దేవాలయం, పాత బస్టాండ్ రోడ్ లోని సంతోషిమాత దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. సంతోషిమాత దేవాలయంలో వేం చేసి ఉన్న శ్రీసత్య సాంబశివస్వామి వారికి ప్రత్యేక అభిషేకాలు నిర్వహించారు. భక్తులు స్వయంగా స్వామివారి గర్భగుడిలోకి ప్రవేశించి వారి స్వస్థలతో అభిషేకాలు నిర్వహించుకున్నారు. కార్తీకమాసంలో విశేషమైన శ్రీరామ సహిత సత్యనారాయణ స్వామి వ్రతాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా అన్నాభిషేకం, శివలింగాకృతిలో దీపోత్సవం, ఆకాశపూజ దీప పూజలు నిర్వహించారు. భక్తులకు కార్తీక పురాణాన్ని వివరించారు. ఈ కార్యక్రమంలో సంతోషిమాత దేవాలయ అధ్యక్ష , కార్యదర్శులు నూక వెంకటేశం గుప్త,బ్రాహ్మండ్లపల్లి మురళీధర్ ,దేవరశెట్టి సోమయ్య, యామా వెంకటేశ్వర్లు, ముదిరెడ్డి లింగారెడ్డి, శివ పార్వతి, యామా సరళ, శోభ ,బచ్చు నీరజ నీరజ,దేవాలయ అర్చకులు బట్టారం వంశీకృష్ణ శర్మ, గోమఠం రాఘవాచార్యులు,అశోక్ మిశ్రా దేవాలయం మేనేజర్ బచ్చు పురుషోత్తం ,భక్తులు పోతుగంటి మనోహర్ తదితరులు పాల్గొన్నారు.

# అందెశ్రీ మరణం తెలంగాణ ప్రజలకి తీరని లోటు

### అక్షరాన్ని ఇంధనంగా మార్చి ప్రజల్లో నిత్య చైతన్యాన్ని జ్వలింపచేసిన గొప్ప యోధుడు.

### నిస్వార్థ తెలంగాణ మట్టి మనిషి

### అందెశ్రీ.

### ఇబ్రహీంపట్నం శాసనసభ్యులు మల్ రెడ్డి రంగారెడ్డి.





**అక్షర విజేత, ఇబ్రహీంపట్నం :-** తెలంగాణ సాహితీ శిఖరం, ప్రజల కవి అందెశ్రీ మరణం తీవ్ర దిగ్భ్రాంతిని, ఆవేదనను కలిగించింది అని ఇబ్రహీంపట్నం శాసనసభ్యులు మల్ రెడ్డి రంగారెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అందెశ్రీ మరణం సాహితీ లోకానికే కాదు మన అంధరికి తీరని లోటు. తెలంగాణ ఉద్యమంలో తన అక్షరాన్ని ఇంధనంగా మార్చి ప్రజల్లో నిత్య చైతన్యాన్ని జ్వలింపచేసిన గొప్ప యోధుడు నిత్యం పేదల పక్షాన గొంతుక వినిపించిన నిస్వార్థ తెలంగాణ మట్టి మనిషి అన్నారు. అందెశ్రీ భౌతికంగా మన మధ్య లేకపోయినా తెలంగాణ రాష్ట్ర అధికారిక గీతమైన “జయ జయహే తెలంగాణ జననీ జయకేతనం” గేయంగా నిత్యం ప్రజల గుండెల్లో నిలిచి ఉంటారు. ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుడిని ప్రార్థిస్తూ, కుటుంబ సభ్యులకు నా ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తున్నాను అని తెలిపారు.

# 16వ అదనపు జిల్లా మరియు సెషన్స్ జడ్జిగా న్యాయమూర్తి స్వాతి రెడ్డి పదవీ బాధ్యతల స్వీకరణ

### మండల న్యాయ సేవాధికార సంస్థ చైర్మన్ గా పోలీస్ అధికారులతో సమావేశం

### ఇదే నెల 15వ తేదీన స్పెషల్ లోక్ అదాలత్

### సమావేశంలో పాల్గొన్న ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జ్ కొత్త రవి మరియు పోలీస్ అధికారులు.



**అక్షర విజేత షాద్నగర్ :** షాద్ నగర్ కోర్ట్ కాంప్లెక్స్ లోని సీనియర్ సివిల్ జడ్జి కోర్టులో న్యాయమూర్తిగా విశిష్టమైన సేవలు అందించి 16వ జిల్లా అదనపు మరియు సెషన్స్ జడ్జిగా పదోన్నతి పొందిన న్యాయమూర్తి స్వాతి రెడ్డి ఈరోజు పదవీ బాధ్యతలు స్వీకరించారు. 16వ జిల్లా అదనపు జిల్లా మరియు సెషన్స్ జడ్జిగా పదోన్నతి పొందిన న్యాయమూర్తి స్వాతి రెడ్డి మండల న్యాయ సేవాధికార సంస్థ చైర్మన్ గా తెలంగాణ న్యాయ సేవాధికార సంస్థ ఆదేశాల మేరకు ఇదే నెల 15వ తేదీన నిర్వహింప తలపెట్టిన స్పెషల్ లోక్ అదాలత్ సందర్భంగా ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి కొత్త రవితో కలిసి పోలీస్ ఉన్నతాధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. పోలీస్ ఉన్నతాధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించిన స్వాతిరెడ్డి స్పెషల్ లోక్ అదాలత్ సందర్భంగా ఎక్కువ సంఖ్యలో కేసులు పరిష్కారం అయ్యే దిశగా ప్రయత్నించాలని ఆదేశించారు. రాజీమార్గమే రాజ మార్గంగా సాగే లోక్ అదాలత్ కార్యక్రమాన్ని కక్షిదారులందరూ ఉపయోగించుకుని తమ తమ కేసులను పరిష్కరించుకోవాలని ఆమె సూచించారు. ఈ సమావేశంలో ఫోక్సో కోర్టు ప్రత్యేక పబ్లిక్ ప్రాసిక్యూటర్ సబియా సుల్తానా, షాద్ నగర్ ఏసిపి లక్ష్మీనారాయణ, పట్టణ సీఐ విజయకుమార్, కేశంపేట సీఐ నరహరి, కొత్తూరు ఎస్సై గోపాలకృష్ణ, నందిగామ ఎస్ఐ యాదయ్య, కొందుర్గు ఎస్సై రవీంద్రనాయక్, చౌదరి గూడెం ఎస్సై సక్రియ నాయక్ మరియు కోర్టు పోలీసు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు..

# ప్రజావాణికి 94 ఫిర్యాదులు





**అక్షర విజేత, నిజామాబాద్ ప్రతినిధి :** ప్రజావాణి కార్యక్రమానికి ప్రాధాన్యతనిస్తూ ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలని కలెక్టర్ టి.వినయ్ కృష్ణారెడ్డి అధికారులకు సూచించారు. సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయ సమావేశ మందిరంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి 94 ఫిర్యాదులు అందాయి. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ఫిర్యాదుదారులు తమ సమస్యలను కలెక్టర్ తో పాటు, అదనపు కలెక్టర్ కిరణ్ కుమార్, జిల్లా పరిషత్ సీఈఓ సాయాగౌడ్, నగర పాలక సంస్థ పరిష్కరించాలని కలెక్టర్ అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు సహాయ కమిషనర్ రవీంద్ర సాగర్, హౌసింగ్ పీ.డీ పవన్ కుమార్, ఆర్మూర్ ఏసీపీ వెంకటేశ్వర్ రెడ్డిలకు విన్నవిస్తూ అర్జీలు సమర్పించారు. కాగా, ఫిర్యాదులను పెండింగ్ లో పెట్టకుండా ఎప్పటికప్పుడు పరిశీలన జరుపుతూ, సమస్యలను సత్వరమే.

# విద్యార్థులకు నాణ్యమైన ఆహారాన్ని అందించాలి ఎంఈఓ మాధవి




**అక్షర విజేత నారాయణపేట జిల్లా / ఊట్కూర్ :** ఊట్కూరు మండల వనరుల కేంద్రం ఊట్కూరు నందు ఎంఈఓ మాధవి చేతుల మీదుగా మండలంలోని 32 పాఠశాలలకు ప్రభుత్వం అందించిన వంట పాత్రలను వితరణ చేయడం జరిగింది. ఎం యు మాధవి మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న ప్రతి విద్యార్థికి పరిశుభ్రమైన, నాణ్యమైన భోజనాన్ని అందించాలని, ప్రతి పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ప్రత్యేక శ్రద్ధ తీసుకొని విద్యార్థులకు మంచి భోజనాన్ని అందించాలని తెలపడం జరిగింది. ఉట్కూరు మండలంలోని 32 ప్రభుత్వ పాఠశాలలకు, ప్రతి పాఠశాలకు ఒక అన్నం, కర్రీ భోగండ్లను, రెండు బేసిన్లు, రెండు బకెట్లు, రెండు కారి స్పూన్స్ ,రెండు అన్న%శీ% స్పూన్స్ , కబ్ గిరి, రెండు కరీ డబ్బాలు అందించడం జరిగింది అని తెలపడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో ఎమ్మార్సీ సిబ్బంది సరస్వతి, అస్మత్, భీమన్న, ఉపాధ్యాయులు గురునాథ్, గోపాల్, గోవర్ధన్ , అబ్దుల్ సలాం, రమేష్ తదితరులు పాల్గొనడం జరిగింది...

# వరి కొనుగోలు కేంద్రాలు ప్రారంభం

ఏపిఏం గోపతి శ్రీనివాస్,సీసీ అనసూయ.



**అక్షర విజేత,కంగ్టి :** సంగారెడ్డి జిల్లా కంగ్టి మండల పరిధిలోని తడ్కల్,గణపూర్,జంమ్గి కె,జంమ్గి బి,గ్రామాలలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ఐకెపి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన కొనుగోలు కేంద్రాలను సోమవారం రైతులు గ్రామ పార్టీ నాయకుల సమక్షంలో ప్రారంభించారు.ఈ సందర్భంగా ఏపీఎం, సీసీ,మాట్లాడుతూ ప్రభుత్వం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాలలోనె రైతులు తాము పండించిన పంట వరి ధాన్యాన్ని ప్రభుత్వ కొనుగోలు కేంద్రాలలోనె విక్రయించాలని అన్నారు.దళారులను నమ్మి మోసపోవద్దని సూచించారు.ఏ గ్రేడ్ వరి ధాన్యం ? 2389,బి గ్రేడ్ వరి ధాన్యం ? 2369,సన రకం వరి ధాన్యాన్ని ? 500 రూపాయల బోనస్ ఇవ్వడం జరుగుతుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఏఈఓ హన్మడ్లు,సిఏలు సవిత, సుమ దేవి,శ్రీపతి,గ్రామ పెద్దలు కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు వై చిన్న మల్లారెడ్డి,తొగ్రమే బాలప్ప,వై పెద్ద మల్లారెడ్డి,కోటగిరి మనోహర్,తట్టి వీరేశం, ప్రవీణ్ రెడ్డి, కృష్ణారెడ్డి, పండరి నాథ్ రావు, ముల్తాని బాబూసాబ్, భాగవన్ సమీర్,వివో లీడర్లు,గంగామణి, లక్ష్మి,సావిత్రి,గ్రామ రైతులు తదితరులు పాల్గొన్నారు.

# రాజీవ్ గాంధీ అంతర్జాతీయ విమానాశ్రయంలో బాంబ్ బెదిరింపు

లండన్ నుంచి శంషాబాద్ వచ్చిన బ్రిటిష్ ఎయిర్ లైన్స్ విమానానికి బాంబు బెదిరింపు









**అక్షర విజేత రాజేంద్రనగర్ :** రంగారెడ్డి జిల్లా రాజేంద్రనగర్ నియోజకవర్గ శంషాబాద్ మండల్ రాజీవ్ గాంధీ అంతర్జాతీయ విమానాశ్రయంలో బాంబ్ బెదిరింపుకాల్ కలకలం రేపింది. లండన్ నుంచి హైదరాబాద్ వచ్చిన బ్రిటిష్ ఎయిర్ లైన్స్ విమానానికి బాంబు బెదిరింపు మెయిల్ రావడంతో అప్రమత్తమైన పైలట్ శంషాబాద్ ఎయిర్ పోర్టోనే విమానాన్ని సేఫ్ గా ల్యాండింగ్ చేశాడు. ప్రయాణికులను కిందికి దింపి బాంబ్ స్క్వాడ్ బృందాలు తనిఖీలు చేపట్టారు. ఎలాంటి బాంబు లేదని సెక్యూరిటీ అధికారులు నిర్ధారించుకున్నారు. అయితే బాంబు బెదిరింపు మెయిల్ పై పోలీసులకు ఎయిర్ పోర్ట్ అధికారులు ఫిర్యాదు చేశారు. కేసు నమోదు చేసుకున్న ఎయిర్ పోర్ట్ పోలీసులు ఫేక్ మెయిల్ పై దర్యాప్తు చేపట్టారు

# ప్రభుత్వం మైనార్టీలకు ల ఇచ్చిన హామీలు నెరవేర్చాలి





**అక్షర విజేత, నిజామాబాద్ ప్రతినిధి :** మైనార్టీ కార్పొరేషన్ ద్వారా నిరుపేద మైనార్టీకు ప్రభుత్వం ఇచ్చిన హామీలను నెరవేర్చకుండా నిర్లక్ష్యం చేస్తున్నందున వెంటనే అర్హులైన నిరుపేదలకు ప్రభుత్వం ప్రకటించిన పథకాలను అందించాలని నిజామాబాద్ పట్టణ సారంగాపూర్ 13వ డివిజన్ బి ఆర్ ఎస్ పార్టీ ఇంచార్జి మహమ్మద్ అక్బర్ నమాజుద్దీన్ డిమాండ్ చేశారు. ఈ మేరకు సోమవారం ప్రజావాణిలో కలెక్టర్ కు వినతిపత్రం ఇచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గతంలో జరిగిన ఎన్నికల సమయంలో నూతనంగా ఏర్పడి తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం మైనార్టీలకు ఆర్థికంగా చాల విధాలుగా ఆదుకొంటామని హామీలు ఇవ్వడం జరిగిందని, ప్రభుత్వం ఏర్పడి సుమారు రెండు సంవత్సరాలు పూర్తి చేసుకొన్నప్పటికి ఇచ్చిన హామీలను నెరవేర్చడం లేదని అన్నారు. రాజీవ్ వికాస్ పథకం ద్వారా బ్యాంకు సబ్సిడి లోన్స్ మైనార్టీలకు ఇస్తామని ఆన్లైన్ అప్లికేషన్ పెట్టుకొమ్మని చెప్పి ఇప్పటి వరకు అట్టి పథకము అములు చేయలేదని, పోస్ట్ మ్యాట్రిక్, ప్రి మ్యాట్రిక్ స్కాల్షిప్ పిండిగ్ లో ఉన్నవి వెంటనే విడుదల చేయాలని అన్నారు. 50,000/- వితంతువులకు ఆర్థిక సహాయం ఇస్తామని ఆన్లైన్ అప్లికేషన్ అర్హుల నుండి తీసుకొన్నారు. కాని ఇప్పటి వరకు వారికి డబ్బులు ఇవ్వలేదు, కావున వెంటనే విడుదల చేయాలి అని అన్నారు. మహిళలకు కుట్టు మిషన్లు ఇస్తామని ఇప్పటి వరకు ఇవ్వలేదని, ఇమాం, మౌజన్లకు నెలసరి హనరోరియం డబ్బులను పెంచి ఇస్తామని చెప్పి ఇప్పటి వరకు పెంచి ఇవ్వలేదని కాబట్టి ప్రభుత్వ మైనారిటీ ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని వినతి పత్రంలో కోరారు. ఈ కార్యక్రమంలో పలువురు బిఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

# బీడీఎస్ సీటు పొందిన లాస్యకు సన్మానం



**అక్షర విజేత ఇల్లంతకుంట :** మండల కేంద్రంలో గౌడ సంఘ భవనంలో బీడీఎస్ సీటు సాధించిన ముంజ లాస్యను గౌడ సంఘ సభ్యులు ఘనంగా సన్మానించారు. విద్యారంగంలో లాస్య సాధించిన విజయాన్ని కొనియాడుతూ ఆమెకు శాలువా కప్పి సన్మానం చేశారు. వారితోపాటు, కాంగ్రెస్ నాయకుడు కాసుపాక శంకర్, స్పోర్ట్స్ క్లబ్ అధ్యక్షుడు మామిడి రాజు లాస్యను సన్మానించారు.ఈ కార్యక్రమంలోగౌడ సంఘ అధ్యక్షుడు కొయ్యడ రాజయ్య, ఉపాధ్యక్షుడు అంతటి రమేష్, ప్రధాన కార్యదర్శి బండారి శ్రీనివాస్, కోశాధికారి ముంజ భాస్కర్, మాజీ ఎంపీటీసీ కొయ్యడ భాస్కర్, సభ్యులు బండారి రాజు, అంతటి సత్యం, అంతటి శ్రీనివాస్, అంతటి శ్రీకాంత్, కొయ్యడ సత్యనారాయణ, బండారి సత్తయ్య, అంతటి బాలయ్య, కొయ్యడ లింగయ్య, ముంజ భూపతి, కొయ్యడ రామచంద్రం, బండారి కొమురయ్య, ముత్యం మల్లయ్య, పంజాల సతీష్, మెడగొని కిరణ్, బండారి పరుశరాం తదితరులు పాల్గొన్నారు.

# వంద శాతం ఉత్తీర్ణత సాధన లక్ష్యంగా అధ్యాపకులు పని చేయాలి



జిల్లా ఇంటర్ విద్యా అధికారి రవికుమార్







**అక్షర విజేత, నిజామాబాద్ ప్రతినిధి :** జూనియర్ కళాశాలలో ఈసారి వంద శాతం ఉత్తీర్ణత సాధించే లక్ష్యంగా అధ్యాపకులు పని చేయాలని జిల్లా ఇంటర్ విద్యాధికారి తిరుమలపుడి రవికుమార్ అన్నారు. సోమవారం కోటగిరి ప్రభుత్వ జూనియర్ కళాశాల, కోటగిరి మైనారిటీ రెసిడెన్షియల్ జూనియర్ కళాశాల, వర్ని ప్రభుత్వ జూనియర్ కళాశాల, వర్ని మోడల్ జూనియర్ కళాశాల, రుద్రూర్ కె. జి. బి. వి. జూనియర్ కళాశాలలను జిల్లా ఇంటర్ విద్యా అధికారి తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయా కళాశాలల ప్రిన్సిపాల్ లు, బోధన, బోధనేతర సిబ్బందితో ఆయన సమావేశం నిర్వహించారు. అనంతరం డిఐఈవో రవికుమార్ మాట్లాడుతూ విద్యార్థుల భవిష్యత్ తీర్చి దిద్దే బాధ్యత అధ్యాపకులదేనన్నారు. ఇంటర్ బోర్డు రూపొందించిన నియమ నిబంధనలను అతిక్రమించిన వారిపై చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. కళాశాలలో తరగతుల నిర్వహణ అధ్యాపకుల, సిబ్బంది పనితీరును పర్యవేక్షణ చేశారు. తరగతి గదులను తనిఖీ చేసి విద్యార్థులతో ఆయన మాట్లాడారు. అధ్యాపకులు బోధిస్తున్న పాఠాలను శ్రద్ధగా విని ప్రయోజకులుగా మారాలని విద్యార్థులకు ఉద్బోధించారు. కళాశాలలో ప్రిన్సిపాల్ లు, అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బంది సమయపాలన పాటించాలని ఆదేశించారు. అటెండెన్స్ ఫేషియల్ రికగ్నిషన్ సిస్టం ద్వారానే నిర్వహణ చేయాలని అన్నారు. విద్యార్థులకు నవంబర్ నెలలోనే సిలబస్ పూర్తి చేసి ప్రయోగ తరగతులను నిర్వహించాలని ఆదేశించారు. విద్యార్థుల హాజరు గమనిస్తూ కళాశాలకు హాజరుకాని విద్యార్థులను రప్పించేందుకు ప్రిన్సిపాల్ లు, అధ్యాపకులు కృషి చేయాలని ఆదేశించారు. రానున్న వార్షిక పరీక్షలకు మంచి ఫలితాలను సాధించేందుకుగాను ప్రత్యేక తరగతులను నిర్వహిస్తూ చదువులో వెనుకబడిన విద్యార్థులు గుర్తించి అందరూ ఉత్తీర్ణులయ్యే విధంగా బోధన కొనసాగించాలని అన్నారు.

# కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వంలోనే గ్రామాల అభివృద్ధికి మహర్దశ

గ్రామాల అభివృద్ధి లక్ష్యంగా కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం కృషి చేస్తోంది.

ఆత్మకూరు మండల కేంద్రంలోని పలు గ్రామాలలో సీసీ రోడ్లు, సైడ్ డ్రైనేజీ పనులకు శంకుస్థాపన చేసిన పరకాల శాసనసభ్యులు రేవూరి...



**అక్షర విజేత: హన్మకొండ/ఆత్మకూర్ :** సోమవారం ఆత్మకూరు మండలం కొత్తగట్టు, గుడెప్పాడ్, హౌస్ బుజుర్గ్, కటాక్షపూర్, నీరుకుల్లా, పెంచికలపేట, కామారం, ఆత్మకూరు, అగ్రం పహాడ్, చౌళ్ళపల్లి గ్రామాలలో 1 కోటి 60 లక్షలతో చేపట్టిన సి ఆర్ ఆర్ ఎస్సీ సబ్ ప్లాన్ నిధులతో ఎస్సీ కాలనీలలో చేపట్టిన సీసీ రోడ్లు, డ్రైనేజ్ పనులకు పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి శంకుస్థాపన చేశారు. అనంతరం కొత్తగట్టు గ్రామంలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. అలాగే మలకపేట గ్రామ శివారులోని వాగును పరిశీలించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల అభివృద్ధికి కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం కృషి చేస్తుందని, ప్రతి గ్రామానికి నాణ్యత మైన సీసీ రోడ్లు, డ్రైనేజీ వ్యవస్థను ఏర్పాటు చేస్తున్నామన్నారు.కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వంలోనే గ్రామాలకు నిజమైన అభివృద్ధి మహర్దశను చేరుకుంటుందని అన్నారు.కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం అన్ని వర్గాల అభివృద్ధికి కట్టుబడి ఉందని,ముఖ్యంగా ఎస్సీ కాలనీలలో మౌలిక సదుపాయాల మెరుగుదల కోసం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రత్యేకంగా నిధులు కేటాయించినట్లు తెలిపారు.పార్టీలకు అతీతంగా సంక్షేమ పథకాలను అందిస్తున్నామని, ప్రతి కుటుంబం ఆర్థికంగా ఎదిగడమే కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వ లక్ష్యమని అన్నారు.గత బిఆర్ఎస్ ప్రభుత్వ పాలకులు అభివృద్ధి పేరుతో దోచుకున్నారని,ధనిక రాష్ట్రాన్ని అప్పుల కుప్పగా మార్చారని అన్నారు. మహిళల ఆర్థిక అభివృద్ధి లక్ష్యంగా పరకాల డైరీ ని ఏర్పాటు చేయబోతున్నామన్నారు.కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వంలో నూతన రేషన్ కార్డులు,200 యూనిట్ల ఉచిత విద్యుత్, రైతు రుణమాఫీ, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రైతు బీమా, సన్న వడ్లకు రూ 500 బోనస్, మహాలక్ష్మి గ్యాస్ సబ్సిడీ, వడ్డీ లేని రుణాలు, శ్రీనిధి రుణాలు, ఇందిరమ్మ ఇల్లు, సీఎంఆర్ఎఫ్ ,కళ్యాణ లక్ష్మి, తదితర సంక్షేమ పథకాలను పార్టీలకు అతీతంగా అందజేస్తున్నామనితెలిపారు.అభివృద్ధి పనులు నాణ్యతతో పూర్తి చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.అనంతరం అగ్రంపహాడ్ జాతర కమిటీ చైర్మన్ శ్రీ శీలం రమేష్ ని పరామర్శించారు.


# క్రాప్ వెల్ సీడ్స్ వారి వరి పంటపై రైతులకు అవగాహన సదస్సు



**అక్షర విజేత గజ్వేల్ :** సిద్దిపేట జిల్లా ములుగు మండలంలోని బండ నర్సంపల్లి గ్రామంలో సోమవారం రోజున క్రాప్ వెల్ సీడ్స్ వారి వరి సంపూర్ణ అనే రకం పైన షాదుల్ వ్యవసాయ పొలంలో రైతు అవగాహన సదస్సు నిర్వహించారు.క్రాప్ వెల్ సీడ్స్ ప్రతినిధి విజయ్ కాంత్ ఏ ఎస్ ఎం మాట్లాడుతూ,క్రాప్ వెల్ వారి వరి సంపూర్ణ అను రకం 120 నుండి 125 రోజులకు కోతకు వచ్చి మంచి దిగుబడిని ఇస్తుందన్నారు.రైతు షాదుల్ మాట్లాడుతూ,క్రాప్ వెల్ సీడ్స్ వరి సంపూర్ణ తక్కువ రోజులకు కోతకు రావడమే కాకుండా అధిక దిగుబడినిస్తుంది. మంచి ఆకర్షణీయమైన గింజ ఉండడం వలన,మార్కెట్లో మంచి డిమాండ్ ఉందన్నారు.ఈ కార్యక్రమంలో డీలర్లు లక్ష్మారెడ్డి బండ నర్సంపల్లి గ్రామ రైతులు వివిధ గ్రామాల రైతులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# నగరంలో పలు హోటళ్ళలో తనిఖీలు









**అక్షర విజేత, నిజామాబాద్ ప్రతినిధి :** నిజామాబాద్ నగరంలోని ప్రముఖ హోటళ్ళను జిల్లా ఆహార భద్రతా అధికారులు టి.సునీత, నవితలు సోమవారం తనిఖీలు నిర్వహించారు. నగరంలోని వినాయక్ నగర్ , బోధన్ రోడ్డులోని నాలుగు హోటళ్లలో తనిఖీలు చేపట్టి సరైన పరిశుభ్రత పాటించక పోవడం, నిషేధించబడిన ఉప్పు, నిషేధిత సింథటిక్ ఆహార రంగులను ఉపయోగించడం గుర్తించామని తెలిపారు. కొన్ని హానికరమైన రంగులు కలిగిన ఆహార పదార్థాలు వెంటనే పారవేయడం జరిగిందన్నారు. పచ్చి మాంసం నిల్వ ఉన్న ఫ్రీజర్స్ ఉష్ణోగ్రత సరిగా నిర్వహించడం లేదని వారికి నోటీసులు జారీ చేసి అనుమానం వచ్చిన శాంపిల్స్ సేకరించినట్లు తెలిపారు. నమూనాలు రాష్ట్ర ఆహార ప్రయోగశాల కి పంపించి నివేదికలు వచ్చాక వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని తెలిపారు. ప్రతి రెస్టారెంట్ సరైన పరిశుభ్రతను పాటించాలని, నాణ్యమైన ఆహారాన్ని అందించాలని లేనియెడల వారిపై చట్టపరమైన చర్యలు తప్పవన్నారు.

# 46 క్వింటళ్ళ బియ్యం పట్టివేత





**అక్షర విజేత, నిజామాబాద్ ప్రతినిధి :** మెండోరా మండలం బుస్సాపూర్ గ్రామ శివారులో 46 కింటళ్ళ బియ్యం పట్టుకున్నట్లు మెండోరా ఎస్సై సుహాసిని తెలిపారు. నమ్మదగిన సమాచారంతో అక్రమంగా తరలిస్తున్న పిడిఎస్ బియ్యంను పట్టుకున్నట్లు ఎస్సై పేర్కొన్నారు. నిందితులు బాల్కొండ కి చెందిన వినీష్, నిర్మల్ కి చెందిన సుఫియన్ లు గా గుర్తించినట్లు వెల్లడించారు. వాహనంలో సుమారు 46 క్వింటాళ్ల బియ్యం ఉన్నట్లు నిందితులపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

# నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్‌లో మహిళల పారిశుద్ధ్య సిబ్బందిపై అధికారుల వేధింపులు - సిఐటియు బాచుపల్లి మండల కమిటీ ఆందోళన





**అక్షర విజేత, దుండిగల్ :-** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం లోని నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్‌లో పనిచేస్తున్న మహిళా పారిశుద్ధ్య సిబ్బందిపై అధికారులు వేధింపులకు పాల్పడుతున్నారని ఆరోపిస్తూ సిఐటియు బాచుపల్లి మండల కమిటీ ఆధ్వర్యంలో అసిస్టెంట్ మున్సిపల్ కమిషనర్ శ్యామ్‌సుందర్‌కి ప్రజావాణి కార్యాలయంలో వినతిపత్రం సమర్పించారు ఈ సందర్భంగా సిఐటియు బాచుపల్లి మండల కార్యదర్శి రాథోడ్ సంతోష్ మాట్లాడుతూ మహిళా పారిశుద్ధ్య సిబ్బందిపై అధికారుల వేధింపుల గురించి పత్రికల్లో వచ్చిన వార్తల నేపథ్యంలో సమగ్ర విచారణ జరిపించి బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. గతంలో కూడా మహిళా సిబ్బందిని వేధించిన ఓ అధికారిని బదిలీ చేసిన ఘటన ఇదే మున్సిపల్ పరిధిలో జరిగినదని గుర్తు చేశారు.మహిళలకు భద్రత కల్పించాల్సిన స్థానంలో ఉన్న అధికారులే వేధింపులకు పాల్పడటం తీవ్రంగా ఖండనీయమని అన్నారు. నిజాంపేట్ మున్సిపల్ పరిధిలో పనిచేస్తున్న పారిశుద్ధ్య ఉద్యోగులు అనేక సమస్యలను ఎదుర్కొంటున్నప్పటికీ అధికారులు వాటిని పట్టించుకోవడం లేదని, నిర్లక్ష్య ధోరణి ప్రదర్శిస్తున్నారని మండిపడ్డారు.మహిళల వేధింపులపై వచ్చిన వార్తలపై కూడా అధికారులు స్పందించకపోవడం విచారకరమని అన్నారు. ఇలాంటి సంఘటనలపై తీవ్రంగా విచారణ జరిపి తగిన చర్యలు తీసుకోవాలని, లేనిపక్షంలో రాబోయే రోజుల్లో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకులు పి. స్వామి, బాల తదితరులు పాల్గొన్నారు

# మాలల రణభేరి మహాసభ ను జయప్రదం చేయండి





**అక్షరవిజేత, వికారాబాద్ ప్రతినిధి :** మాలల రణభేరి మహాసభలను జయప్రదం చేయాలని మాల మహానాడు జాతీయ అధ్యక్షులు జి. చెన్నయ్య, రాష్ట్ర అధ్యక్షులు బూర్గుల వెంకటేశ్వర్లు లు అన్నారు. మాల మహానాడు వికారాబాద్ జిల్లా అధ్యక్షులు ప్రేమ్ కుమార్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో వారు పాల్గొని మాట్లాడుతూ నవంబర్ 23 వ తేదీన సరూర్ నగర్ స్టేడియం గ్రౌండ్లో జరప తలపెట్టిన మాలల రణభేరి మహాసభను విజయవంతం చేయుటకు మాలలంతా తరలి రావాలని వారు పిలుపునిచ్చారు ఈ మహాసభలో మాలలకు ఎస్సీ వర్గీకరణ అనంతరం జరిగిన రోస్టర్ పాయింట్ల కేటాయింపు లో 5% కేటాయించిన గ్రూప్ 3 లోని మాలలకు 1% ఉన్న గ్రూప్ 1 లోని కులాల కంటే విద్యా, ఉద్యోగాలలో తక్కువ అవకాశాలు వస్తున్నాయని మనకు జరిగిన ఈ అన్యాయంపై ప్రశ్నించడంతో పాటు ఎస్సీలకు జనాభా ప్రాతిపదికన రిజర్వేషన్ శాతాన్ని పెంచడం ఎస్సీ కార్పొరేషన్ రుణాలు మంజూరి చేయడం తో పాటు మాల కార్పొరేషన్ ఏర్పాటు చేసి వెయ్యికోట్ల నిధుల కేటాయింపు డిమాండ్ తో పాటు మాలల సామాజిక భవనం ఏర్పాటు తదితర డిమాండ్ల సాధనకై ప్రభుత్వాన్ని ప్రశ్నించ నున్నట్లు వారు పేర్కొన్నారు ఈ సమావేశంలో మాల మహానాడు జిల్లా అధ్యక్షులు బ్యాగరి ప్రేమ్ కుమార్ మాల మహానాడు జిల్లా సీనియర్ నాయకులు కడిచెర్ల రత్నం గార్లు మాట్లాడిన అనంతరం కరపత్రాలను ఆవిష్కరించడం జరిగింది వారు మాట్లాడుతూ మండలాల వారీగా తిరిగి మాలలను చైతన్యం చేసి అధిక సంఖ్యలో మాలల రణభేరి మహాసభకు జిల్లానుంచి తరలి వస్తామని వారు పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో నాయకులు రవీందర్ , యాదయ్య, అశోక్, నర్సింహులు, ప్రశాంత్, నరేందర్, నవీన్ కుమార్ రాములు, అడ్వకేట్ లు మల్లయ్య,సంజీవ్, నాయకులు నరేందర్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా సమస్యల పరిష్కారంపై ప్రత్యేక దృష్టి పెట్టాలి





జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి

వ్యతిరేక వార్తల పై చర్యలను వెంటనే చేపట్టాలి.

ధాన్యం, పత్తి, మొక్కజొన్న సేకరణ సజావుగా జరగాలి.

వ్యతిరేక వార్తలు, గ్రీవెన్స్ పరిష్కారం, ధాన్య సేకరణ, వసతి గృహాల సందర్శన, ఎవ్రీ చైల్డ్ రీడ్స్, రెండు పడక గదుల ఇళ్ల కేటాయింపులపై అధికారులతో సమీక్షించిన జిల్లా కలెక్టర్.

**అక్షర విజేత ఖమ్మం:-** ప్రజా సమస్యల పరిష్కారంపై అధికారులు ప్రత్యేక దృష్టి పెట్టాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు. సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా అధికారులతో ప్రాధాన్యత కార్యక్రమాల అమలుపై అదనపు కలెక్టర్లు డా. పి. శ్రీజ, పి. శ్రీనివాస రెడ్డి లతో కలిసి జిల్లా కలెక్టర్ సమీక్షించారు.

**ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ,** దినపత్రికలలో ప్రచురితమవుతున్న వ్యతిరేక వార్తలకు సంబంధిత అధికారులు తీసుకున్న చర్యలపై నివేదికలు సమర్పించాలన్నారు. 83 వ్యతిరేక వార్తలకు వివిధ శాఖల నుండి తీసుకున్న చర్యల నివేదికలు రావాల్సి ఉందని, వారాంతంలోగా నివేదిక సమర్పించాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. ప్రజావాణి కి సంబంధించి వివిధ శాఖలకు సంబంధించి, ప్రజల నుండి 201 దరఖాస్తులకు పరిష్కారం పెండింగ్ లో ఉన్నాయని, యుద్ధప్రాతిపదికన వచ్చే శనివారం లోగా దరఖాస్తుల పరిష్కారం చేయాలని కలెక్టర్ అన్నారు.మంత్రుల నుండి ప్రజా సమస్యల పరిష్కారానికి సంబంధించి వివిధ శాఖల నుండి 152 దరఖాస్తులకు గాను, 21 దరఖాస్తులకు చర్యలు తీసుకున్నట్లు కలెక్టర్ అన్నారు. నిబంధనల మేరకు దరఖాస్తుల పరిష్కారం చేయాలని, ప్రభుత్వానికి పరిష్కారం కోసం నివేదించాల్సి ఉంటే నివేదించాలని, పరిష్కారం కాని వాటిని కారణం తెలుపుతూ తిరస్కరించాలని అన్నారు. సీఎం ప్రజావాణి కి సంబంధించి దరఖాస్తులు వెంటనే పరిష్కరించాలన్నారు. పరిష్కారం సహేతుకంగా, న్యాయబద్ధంగా చేపట్టాలని కలెక్టర్ తెలిపారు. అధికారులు, సిబ్బంది హాజరు వారం వారం సమీక్ష చేయాలని జిల్లా రెవెన్యూ అధికారిణి ని కలెక్టర్ ఆదేశించారు. రోజువారీ హాజరును గ్రూప్ లో పోస్ట్ చేస్తూ, హాజరు శాతంను సమీక్షించాలన్నారు. ధాన్యం, పత్తి, మొక్కజొన్న కొనుగోలు ను మండల ప్రత్యేక అధికారులు పర్యవేక్షణ చేయాలని కలెక్టర్ అన్నారు. ప్రత్యేక అధికారులు ప్రతి శుక్రవారం ధాన్య కొనుగోలు కేంద్రాలను సందర్శించి, నిబంధనల మేరకు, కొనుగోలు ప్రక్రియ సజావుగా జరుగుతున్నది పర్యవేక్షించాలన్నారు. సమస్యలు ఉంటే, అక్కడికక్కడే పరిష్కరించాలని, పరిష్కారం కానిచో వెంటనే దృష్టికి తేవాలని కలెక్టర్ తెలిపారు. ప్రత్యేక అధికారులు తమ సందర్శనలో ఎంత మేర ధాన్యం కొనుగోలు చేసింది, ఎంత మేర రవాణా చేసింది, ఎంత మేర మిల్లర్లు దిగుబడి చేసుకుంది, ఎంతమేర ట్యాబ్ ఎంట్రీ ఎంత మేర జరిగింది పర్యవేక్షణ చేయాలన్నారు. ప్రత్యేక అధికారుల తనిఖీకి సంబంధించి చెక్ లిస్ట్ రూపొందించాలన్నారు. మండల ప్రత్యేక అధికారులు ప్రభుత్వ గురుకులాల, పాఠశాలల సందర్శన చేయాలన్నారు. అధికారులు మధ్యాహ్న భోజనం అక్కడే చేయాలని భోజన నాణ్యత ను పరిశీలించాలని అన్నారు. పిల్లలకు నాణ్యమైన భోజనం అందించాలని ప్రభుత్వం చిత్తశుద్ధితో ఉందని, అధికారులు ఈ దిశగా పర్యవేక్షణ చేయాలని, సమస్యలు ఉంటే దృష్టికి తేవాలని అన్నారు. భూ భారతి దరఖాస్తుల పరిష్కారం వేగవంతం చేయాలన్నారు. పెండింగ్ ఎక్కువగా వున్న మండలాలకు సిబ్బందిని డిప్యుటేషన్ పంపి, వేగంగా పరిష్కార చర్యలు చేపట్టాలన్నారు. 1 నుండి 5వ తరగతి పిల్లల్లో పఠనా శక్తిని పెంపొందించడానికి ఎవ్రీ చైల్డ్ రీడ్ కార్యక్రమాన్ని జిల్లాలో అమలు చేస్తున్నామన్నారు. పిల్లల పురోగతిని యాప్ ద్వారా ప్రతి బుధవారం సమీక్షిస్తున్నట్లు తెలిపారు. మండల ప్రత్యేక అధికారులు పాఠశాలల్లో ఎవ్రీ చైల్డ్ రీడ్స్ కార్యక్రమ అమలు, యాప్ లో ప్రతి బుధవారం నమోదుకు పర్యవేక్షించాలని, పిల్లల పురోగతిని పరిశీలించాలని అన్నారు. ఎంత మంది పిల్లలు వర్డ్, లెటర్, వాక్యం స్థాయిలో ఉన్నది పరిశీలించి, ప్రతి పిల్లవాడు వాక్యం చదివే స్థాయికి చేరుకునేలా కార్యాచరణ చేయాలన్నారు. జిల్లాలో మిగులు రెండు పడకల ఇండ్లను లబ్ధిదారులకు కేటాయించేలా చర్యలు చేపట్టాలన్నారు. ఇటీవల భారీ వర్షాలకు సంబంధించి జరిగిన నష్టం నివేదికలను సంబంధిత అధికారులువెంటనేసమర్పించాలన్నారు.ఈ సమీక్ష లో జిల్లా రెవెన్యూ అధికారిణి ఏ. పద్మశ్రీ, డిఆర్డీవో ఎన్. సన్యాసయ్య, వివిధ శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# జోనల్ స్థాయి క్రీడల్లో ముదిగొండ విద్యార్థుల ప్రతిభ

అభినందించిన ప్రిన్సిపాల్ డాక్టర్ టి.రాములు.



**అక్షర విజేత ఖమ్మం:-** ఈ నెల 6 నుండి 8 వరకు మహబూబాబాద్ జిల్లా మరిపెడలోజరిగిన 11వ సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలల జోనల్ స్థాయి ఆటలు పోటీలలో మధిర మండలం కృష్ణాపురం గ్రామంలో ఉన్న ముదిగొండ సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల విద్యార్థులు ఉత్తమ ప్రతిభ కనబరిచి మెడల్స్ సాధించారు. ఈ సందర్భంగా సోమవారం గురుకులంలో ఏర్పాటుచేసిన అభినందన కార్యక్రమంలో ప్రిన్సిపాల్ డా.టి.రాములు అధ్యాపక ఉపాధ్యాయులతో కలిసి విద్యార్థులకు మెడల్స్,సర్టిఫికెట్స్ అందజేశారు.

**బహుమతులు సాధించిన క్రీడల వివరాలు**

కబడ్డీ అండర్ 19 విభాగంలో మొదటి స్థానం, అండర్17 విభాగంలో రెండవ స్థానం, ఫుట్ బాల్ అండర్ 17 విభాగంలో మొదటి స్థానం, అథ్లెటిక్స్ విభాగం లో రెండవ స్థానం, క్యారమ్స్ లో మొదటిస్థానం లో నిలిచారు. ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపాల్ ఐనాల సైదులు, వ్యాయామ ఉపాధ్యాయులు ఆర్. సతీష్, ఎస్ కె మౌలాలి సీనియర్ అధ్యాపక ఉపాధ్యాయులు లింగాల నరేష్, రామయ్య,సుధాకర్, రామా చారి,అంజయ్య, బుచ్చయ్య,రేణుక, శ్యామ్సన్,కృష్ణమూర్తి,రామకృష్ణ, మహేష్,శరత్,అనీల్ తదితరులు పాల్గొన్నారు.

# క్రీడాకారులకు నగదు అందజేత

మాజీ ఎంపీటీసీల పోరం అధ్యక్షులు కృష్ణ యాదవ్



**అక్షర విజేత గజ్వేల్ :** సిద్దిపేట జిల్లా మర్కూక్ మండలం దామరకుంట గ్రామంలో గత రెండు రోజుల క్రితం క్రికెట్ క్రీడా పోటీలు ప్రారంభమయ్యాయి. గత రెండు రోజులుగా జరుగుతున్నటువంటి దామరకుంట ప్రీమియర్ లీగ్ క్రికెట్ పోటీలో నాలుగు జట్లు తలపడ్డాయి. ఈ క్రికెట్ పోటీలో మొదటి బహుమతి సండే రైసర్ కెప్టెన్ మాదరి నవీన్ టీం సభ్యులకు 10000 రూపాయలు రెండవ బహుమతి ఈగల్ టీం కెప్టెన్ శేఖర్ బాబు టీం సభ్యులకు 5000 రూపాయల నగదు ను మాజీ ఎంపీటీసీ ల పోరం అధ్యక్షులు కృష్ణ యాదవ్ అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ యువకులు క్రీడాల్లో రానించాలని క్రిడలు శారీరకంగా మానసికంగా దోహదపడతాయని అన్నారు. యువత చెడుదారి పట్టకుండా చదువుపై క్రీడాలపై అసక్తి పెట్టాలన్నారు. ప్రతభ ఉండి ఆర్థికంగా వెనుకబడిన విద్యార్థులను క్రీడాకారులను ప్రోత్సహిస్తూ వారికీ అండగా ఉంటానని తెలిపారు.ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ గాయత్రి బాల్ నర్సయ్య, మాజీ ఉప సర్పంచ్ ఆంజనేయులు, నాయకులు సంతోష్ యాదవ్, గునింటి కనకయ్య,మాదరి రాజు, క్రీడాకారులు సందీప్,శరత్ బాబు,సాయి బాను, తదితరులు పాల్గొన్నారు.

# భౌతిక కాయానికి నివాళులర్పించిన మల్లి బాబు యాదవ్, గింజల నర్సిరెడ్డి



**అక్షర విజేత కామేపల్లి :** కామేపల్లి మండలం గోవింద్రాల గ్రామానికి చెందిన తాజా మాజీ ఎంపీటీసీ సునీత అత్త మరియు మండల కాంగ్రెస్ నాయకులు బొడ్డుపల్లి లక్ష్మీనారాయణ తల్లి ఐ న బొడ్డు సక్కుబాయి (74) ఆదివారం సాయంత్రం నాలుగు గంటలకు అనారోగ్యంతో మరణించారు. ఈ విషయం తెలిసిన కామేపల్లి మాజీ జెడ్పిటిసి జిల్లా కాంగ్రెస్ నాయకులు మేకల మల్లి బాబు యాదవ్, కామేపల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గింజల నర్సిరెడ్డి గోవింద్రాల కు చేరుకొని మృతురాలి భౌతికకాయంపై పుష్పగుచ్ఛం ఉంచి ఘనంగా నివాళులర్పించారు. వారి పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని, కుటుంబ సభ్యుల్ని పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. ఇన్నాళ్లు పెద్ద దిక్కుగా ఉన్న ఆ కుటుంబానికి ఆమె లేని లోటు తీర్చలేనిదని విచార%శీ% వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మాలోత్ బాబు సింగ్, మాలోత్ సరిరాం నాయక్, మేకపోతుల మహేష్, సోమనబోయిన మల్లికార్జున్, తాజా మాజీ ఎంపీటీసీ గబ్రు నాయక్, బాదావత్ నాగరాజు ,చల్ల మల్లయ్య, రాయబరపు కవి రాజు,ఆలోత్ లక్ పతి, వంగూరి శ్రీను,ఇమామ్, మోహన్ వినోద్ రాజేష్, శంకర్ నాయక్, మరియు తదితరులు పాల్గొన్నారు.

# అందెశ్రీ మృతి తెలంగాణ సాహితీ లోకానికి తీరని లోటు

బ్యాతల శివశంకర్ మాదిగ ఎమ్మార్పీఎస్ రంగారెడ్డి జిల్లా కార్యదర్శి



**అక్షర విజేత,చేవెళ్ల :** తెలంగాణ రాష్ట్ర గీత రచయిత ప్రముఖ ప్రజా గాయకుడు అందెశ్రీ అకాల మరణం పై రంగారెడ్డి జిల్లా కార్యదర్శి బ్యాతల శివశంకర్ మాదిగ తీవ్ర దిగ్భ్రాంతిని వ్యక్తం చేశారు తెలంగాణ ఉద్యమంలో ఆయన కీలక పాత్ర పోషించారని, తెలంగాణ ఆవిర్భావంలో ఆయన రచనలు గానం కీలక పాత్ర పోషించాయని పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్ర గీతం జయ జయహే తెలంగాణను రచించారు. మాయమైపోతున్నడమ్మా మనిషన్నవాడు అనే గీతంతో మంచి పేరు తెచ్చుకున్నారు. తెలంగాణ సాహితీ శిఖరం నేలకూలిందంటూ.ఆయన మరణం పట్ల బ్యాతల శివశంకర్ తన సంతాపాన్ని వ్యక్తం చేశారు స్వరాష్ట్ర సాధనలో, జాతిని జాగృతం చేయడంలో ఆయన చేసిన కృషి చిరస్థాయిగా నిలిచి ఉంటుందన్నారు. వారి ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతున్ని ప్రార్థించారు.

# రేవల్లి మండల కేంద్రంలోని సేమ్ క్యాంటీన్ ప్రారంభం.!

ధర తక్కువ సరుకులు ఎక్కువ..!!

గాంధీ చౌరస్తాలో ఘనంగా ప్రారంభోత్సవం

252 రూ"చెల్లించి సేమ్ కార్డు తీసుకోవాలి

ఇక్కడ షాపింగ్ చేయాలి అంటే ఆధార్ కార్డ్, పాన్ కార్డ్, బ్యాంక్ డీటెయిల్స్, మెయిల్ వివరాలు తప్పనిసరి






**అక్షర విజేత గోపాల్పేట్, రేవల్లి :** వనపర్తి జిల్లా రేవల్లి మండల కేంద్రంలోని గాంధీ చౌరస్తాలో సేమ్ క్యాంటీన్ ప్రారంభం ఘనంగా ప్రారంభోత్సవం జరిగింది. సేమ్ క్యాంటీన్ ను జోనల్ ఇంచార్జీ కృష్ణవేణి మేడమ్ నూకం బాలకృష్ణ షాపును రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. ముందుగా పూజ కార్యక్రమాలు చేశారు. జోనల్ ఇంచార్జీ కృష్ణవేణి మాట్లాడుతూ... సేమ్ క్యాంటీన్ అనేది పేదవారికి చాలా తక్కువ ధరలలో కిరాణం సరుకులు మొదలుకొని ఎలెక్ట్రిక్ వస్తువులు వరకు 60% ధరకే ఇవ్వడం జరుగుతుంది. ఈ అవకాశాన్ని పేద ప్రజలు అందరూ సద్వినియోగ పరుచుకోవాలన్నారు. ప్రతి పేద కుటుంబానికి కావాల్సిన నిత్యావసర సరుకులు తక్కువ ధరకు అందిస్తున్నట్లు, తద్వారా సపూర్ణ ఆరోగ్యగా ఉండేందుకు తోడ్పాటు అందించాలనే ప్రయత్నం చేస్తున్నట్లు తెలిపారు. జిల్లా ఇంచార్జీ జి. ప్రణయ్ బాబు మాట్లాడుతూ... పేద ప్రజలు అందరూ 252/- చెల్లించి సేమ్ కార్డు తీసుకోవాలని.. దానికి మీ ఆధార్ కార్డు %ుు% పాన్ కార్డ్,%ుు% బ్యాంకు డీటెయిల్స్, మెయిల్ వివరాలు ఇవ్వాలని తెలిపారు. ప్రతి ఒక్కరికీ నెలకు 5 వేల విలువైన సరుకులు పంపిణీ చేస్తామని అన్నారు.క్యాంటీన్ లో అన్ని రకాల సరుకులు అందుబాటులో ఉన్నాయని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల ఇంచార్జీ వినయ్ ఏ.ఓ లు కె. మహేశ్, కె.జానకి రాములు. వివిధ మండల ఇంచార్జీ లు నాగమణి, మాధవి, షణ్ముకి ,దినేష్, రామస్వామి,గురవయ్య గౌడ్,.ఏవో లు షాపు ఓనర్ లు గా.రాములు, మాసి రెడ్డి,తదితరులు పాల్గొన్నారు.

# రేణుక ఎల్లమ్మ గుడికి కుర్చీలు, హైమాస్ లైట్లు వితరణ



**అక్షర విజేత ఇల్లంతకుంట :** మండల కేంద్రంలోని రేణుక ఎల్లమ్మ గుడికి తూముకుంట మోహన్‌రెడ్డి, కట్ట నరసింహారెడ్డి, మారుపాక అనిల్‌లు కలిపి 30 కుర్చీలు విరాళంగా అందజేశారు. అదేవిధంగా మామిడి రాజు,కాసుపాక శంకర్ పరస ఐలయ్య, మూడు మీల్స్ టేబుళ్లు విరాళంగా ఇచ్చారు. అంతేకాక మామిడి రాజు ఎల్లమ్మ గుడి వద్ద ఏర్పాటు చేయుటకు రెండు హైమాస్ లైట్లు కూడా విరాళంగా అందజేశారు. ఈ సందర్భంగా దాతలకు ఇల్లంతకుంట గౌడ సంఘ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గౌడ సంఘం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# కన్నుల పండుగగా వార్షికోత్సవ వేడుకలు

కొండపోచమ్మ 24 వ వార్షికోత్సవ వేడుకలు ప్రారంభం




**అక్షర విజేత గజ్వేల్ :** తెలంగాణ లో అత్యంత ప్రసిద్ధి గాంచిన పుణ్య క్షేత్రం శ్రీ కొండపోచమ్మ ఆలయం అని ఆలయ చైర్మన్ అనుగీత అన్నారు.సిద్దిపేట జిల్లా జగదేవపూర్ మండలం లోని తీగుల్ నర్సపూర్ గ్రామంలోని శ్రీ కొండపోచమ్మ 24 వ వార్షికోత్సవ వేడుకలు సోమవారం ఘనంగా ప్రారంభమయ్యాయి, ఈ కార్యక్రమంలో ఈఓ రవి కుమార్,ఆలయం చైర్మన్ అనుగీత , గ్రామ మాజీ సర్పంచ్ రజిత రమేష్,కొండపోచమ్మ పాలక వర్గం సభ్యులు దేవాలయం సిబ్బంది పాల్గొని పూజలు నిర్వహించి వార్షికోత్సవ వేడుకలు ప్రారంభించారు. వార్షికోత్సవం రెండు రోజులు కొనసాగుతాయని తెలిపారు. మొదటిరోజు సోమవారము ఉ? 9 గంలకు గణపతి పూజ, పుణ్యాహ వాచనము అఖండ దీపస్థాపన ఋత్విగ్వరణము అగ్ని ప్రతిష్ఠాపన మూలమంత్ర హవనము అభిషేకము నిర్వహించారు. ఈ కార్యక్రమంలో దేవాలయం అర్చకులు పాలక వర్గం డైరెక్టర్లు రామ్ రెడ్డి,కోట ఆశయ్య,నరేష్,పోకల నర్సింలు,గడ్డం రాజు,మంగి కిషన్,గుండు లక్ష్మణ్,అనసూయ, ఆగమాళ్ళు,జుర్రు రాజు,దేవాలయం సిబ్బంది అర్చకులు కనకయ్య, తిరుపతి, ఐలయ్య,లక్ష్మణ్,సుధాకర్, చందు, తదితరులు పాల్గొన్నారు.

# రైతులు పత్తి కొనుగోలు కేంద్రలను సద్వినియోగం చేసుకోవాలి

అలీరాజ్ పేట లో సిసిఐ పత్తి కొనుగోలు కేంద్రం ప్రారంభం




**అక్షర విజేత గజ్వేల్ :** సిద్దిపేట జిల్లా జగదేవపూర్ మండల పరిధిలోని అలీరాజపేట గ్రామంలో గల విశ్వతేజ కాటన్ ఇండస్ట్రీ లో సీసీఐ పత్తి కొనుగోలు కేంద్రాన్ని సిసి ఇన్చార్జి దుర్గ ప్రసాద్ సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వ దారం కొనుగోలు జరిపే సీసీఐ పత్తి కొనుగోలు కేంద్రాలను రైతులు వినియోగించుకొని సంపూర్ణ మద్దతు పొందాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో వారి వెంట కొల్ల రమణ రావు, మార్కెట్ చైర్మన్ జనవెస్లీ,సూపర్వైజర్,సిబ్బంది బాల స్వామి తదితరులు పాల్గొన్నారు.

# పాడైన రెండు కిడ్నీలు..

దాతల సాయం కోసం నిరుపేద బాధితుడి ఎదురుచూపు

కిడ్నీ మార్పిడికి 15 లక్షలు ఖర్చు అవుతుందన్న డాక్టర్లు

దాతలు స్పందించి ఆదుకోవాలని కోరుతున్న బాధితుడు, కుటుంబ సభ్యులు



**అక్షరవిజేత, వికారాబాద్ ప్రతినిధి :** నిరుపేద కుటుంబానికి చెందిన వ్యక్తి రెండు కిడ్నీలు పాడైపోవడంతో చికిత్స చేయించుకునేందుకు చేతిలో చిల్లి గవ్వలేక దిక్కుతోచని స్థితిలో సాయం కోసం ఎదురుచూస్తున్నాడు. ఎవరైనా దాతలు ముందుకు వచ్చి ఆర్థికంగా ఆదుకోవాలని వేడుకుంటున్నాడు. వివరాల్లోకి వెళితే వికారాబాద్ జిల్లా దారూర్ మండలం తరిగోపుల గ్రామానికి చెందిన ఎరుకల మల్లేశం (27) కొన్ని ఏళ్లుగా అనారోగ్యంతో బాధపడుతున్నాడు. దగ్గరలో ఉన్న అనేక ఆసుపత్రుల్లో చికిత్స కొరకు వెళ్ళగా రెండు కిడ్నీలు పాడయ్యాయని వైద్యులు నిర్ధారించారు.దీంతో మెరుగైన వైద్యం కోసం హైదరాబాద్ లోని ప్రైవేటు ఆసుపత్రికి తీసుకెళ్లారు. డాక్టర్లు టెస్ట్ చేసి కిడ్నీ మార్పిడి చేయాలని లేదంటే ప్రాణానికి ప్రమాదమని చెప్పారు.అందుకు గాను 15 లక్షల రూపాయలు ఖర్చవుతుందని తేల్చి చెప్పారు. డబ్బులు లేక చికిత్స చేసుకోలేని దీనస్థితిలో ఉన్న బాధితుడు ఉండగా..దాతలు ఎవరైనా స్పందించి మల్లేశం ప్రాణాలు కాపాడాలని అతడి భార్య,మామలు,కుటుంబీకులు వేడుకుంటున్నారు.తనకు ఏమైనా నా భార్య,ఏడాది పసిపాప బ్రతుకు దెరువు ప్రశ్నార్థకంగా మారుతుందని బాధితుడు ఎరుకల మల్లేష్ చేతులు జోడించి దాతల సాయం కొరకు వేడుకుంటున్నాడు. దాతలు ఎవరైనా సాయం చేయాలనుకుంటే బాధితుడి ఫోన్ పే మరియు గూగుల్ పే నంబరు: 7893427405 లో సాయం అందించాలని బాధితుడు వేడుకుంటున్నాడు.

# ధూప దీప నైవేద్య అర్చక సంఘం.కార్తీక వనసమారాధన



**అక్షర విజేత ఖమ్మం:-** ఖమ్మం జిల్లా ధూప దీప నివేదన అర్చక సంఘం కార్తీక వన సమారాధన 12-11-2025 బుధవారం రోజున ఎర్రుపాలెం మండలం జమలాపురం గ్రామం లో మామితోటలో నిర్వహిస్తున్నట్లు ఖమ్మం జిల్లా డిడిఎన్ సంఘం అధ్యక్షులు మునగలేటి రమేష్ శర్మ,ప్రధాన కార్యదర్శి మరింగంటి భార్గవాచార్యులు,కన్వీనర్/కోశాధికారి అన్నావజ్జల ప్రసాద్ శర్మ సంయుక్త ప్రకటన ద్వార తెలియజేశారు ఎర్రుపాలెం మండలం డీడీఎన్ అర్చకుల సహకారంతో నిర్వహించే వన సమారాధనకు జిల్లా లోని డీడీఎన్ అర్చకులందరు కుటుంబ సమేతంగా వచ్చి వన సమారాధనను విజయవంతం చేయాలని విజ్ఞప్తి చేశారు వన సమారాధనలో రుద్రాభిషేకం, సత్యనారాయణ స్వామి అర్చన,సాంస్కృతిక కార్యక్రమాలు మరియు అర్చకుల పడకలపై అవగాహన అర్చకుల సమస్యలపై చర్చలు అర్చక పెద్దలకు సన్మానం కార్యక్రమాలు ఉంటాయని తెలియజేశారు అన్ని మండలాల నుండి అర్చకులు పెద్దఎత్తున తరలిరావాలని విజ్ఞప్తి చేసారు.

# మొక్కజొన్న కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే



**అక్షర విజేత, చేవెళ్ల :** రంగారెడ్డి జిల్లా చేవెళ్ల మండలకేంద్రంలో పిఏసిఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మొక్కజొన్నల కొనుగోలు కేంద్రాన్ని ఎమ్మెల్యే కాలే యాదయ్య, పిఏసిఎస్ చైర్మన్ దేవర వెంకట్ రెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ పెంటయ్య గౌడ్ తో కలిసి ప్రారంభించారు. క్వింటాకు రూ.2,400 ధర కల్పిస్తూ ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల్లో.. రైతులు తమ మొక్కజొన్నను విక్రయించి మద్దతు ధర పొందాలని సూచించారు . 14 శాతంలోపు తేమతో మొక్కజొన్నలను కేంద్రాలకు తీసుకొచ్చి వారం రోజుల్లో డబ్బులు పొందాలని చెప్పారు. ఈ కేంద్రానికి వచ్చే రైతులు పంట సాగు ధ్రువీకరణ పత్రం, పట్టా పాస్ పుస్తకం జిరాక్స్, ఆధార్ కార్డు జిరాక్స్‌లు వెంట తీసుకురావాలని సూచించారు. రైతులు నాణ్యత ప్రమాణలను అనుసరించి మొక్కజొన్నలను ఎండబెట్టి పూర్తిగా శుభ్రపరిచి మద్దతు ధరను పొందాలని రైతులకు సూచించారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర పొల్యూషన్ కంట్రోల్ బోర్డు మెంబర్ చింపుల సత్యనారాయణ, చేవెళ్ల పిఏసిఎస్ చైర్మన్ లు దేవర వెంకట్ రెడ్డి, గోనె ప్రతాప్ రెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ పెంటయ్య గౌడ్, కాంగ్రెస్ పార్టీ డి సి సి ఉపాధ్యక్షులు బండారి ఆగి రెడ్డి, సీనియర్ నాయకులు మార్పల్లి కృష్ణరెడ్డి,గోపాల్ రెడ్డి, చేవెళ్ల మాజీ సర్పంచ్ శైలజ ఆగిరెడ్డి, సమతా రెడ్డి, మాజీ సర్పంచులు శంకర్, మధుసూదన్ గుప్తా, భీమయ్య, మాజీ ఎంపీటిసిలు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజావాణి లో దరఖాస్తుల స్వీకరణ





**అక్షర విజేత, ఆదిలాబాద్ జిల్లా బ్యూరో** : ఆదిలాబాద్ జిల్లా బజార్ హత్నూర్ మండల స్థానిక తాహసిల్దార్ కార్యాలయంలో కలెక్టర్ రాజార్షి షా ఆదేశాల మేరకు, ప్రతి సోమవారం నిర్వహించే, ప్రజా ఫిర్యాదుల విభాగానికి, వివిధ సమస్యలపై దరఖాస్తులు రాగా, అందులో ఇందిరమ్మ ఇళ్ల గురించి కొన్ని దరఖాస్తులు వచ్చినవి, ఈ కార్యక్రమంలో తహసిల్దార్ శ్యాంసుందర్, ఎంపీడీవో శ్రీనివాస్, వ్యవసాయ అధికారి, వైద్య శాఖ, అటవీ విశాఖ, అన్ని శాఖల అధికారులు పాల్గొన్నారు.

# గోపాల్పేట్ నూతన ఎంఇఓ ఆధ్వర్యంలో ప్రధానోపాధ్యాయుల సమావేశం

## విద్యాభివృద్ధిలో గోపాల్పేట్ మండలం ముందు స్థానంలో ఉండాలి






**అక్షర విజేత గోపాల్పేట్ ,రేవల్లి :** వనపర్తి జిల్లా గోపాల్పేట్ మండల కేంద్రంలోని సోమవారం జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో నూతన ఎంఈఓ చంద్రశేఖర్ ఆధ్వర్యంలో వివిధ అంశాలపై ప్రధానోపాధ్యాయుల సమావేశం జరిగింది.ఈ సందర్భంగా ఎంఈఓ మాట్లాడుతూ ప్రాథమిక పాఠశాలలో ఎఫ్ ఎల్ ఎన్ అలాగే ఉన్నత పాఠశాలలో లిప్(ఎల్ఐపి) కార్యక్రమాలు బాగా అమలయ్యేటట్లు చూడాలన్నారు. విద్యార్థులకు మారుతున్న కాలానికి అనుగుణంగా వినూత్న పద్ధతిలో విద్యార్థులకు బోధించాలన్నారు. పాఠశాల స్థాయిలో అమలయే వివిధ కార్యక్రమాలలో భాగంగా యుడైస్ లో పాఠశాలకు సంబంధించిన భౌతిక వనరులు అన్ని నమోదు చేయాలన్నారు. విద్యార్థులకు అలాగే ఉపాధ్యాయులకు రోజువారి ఫేస్ రికగ్నైజేషన్ సిస్టంలో హాజరు నమోదు చేయాలన్నారు. మండలంలోని ఉపాధ్యాయులు అందరూ అంకితభావంతో పనిచేసి జిల్లాలోని గోపాల్పేట మండలాన్ని ముందు వరసలో ఉండే విధంగా విద్యాభివృద్ధికి కృషి చేయాలని కోరారు. సమావేశానికి ముందు కవి,రచయిత అందెశ్రీ గారి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. సమావేశ అనంతరం మాజీ ఎంఈఓ ఎం ఇ ఓ ప్రభాకర్ కి నూతన ఎంఈఓ చంద్రశేఖర్ గారికి ప్రధానోపాధ్యాయులందరూ ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు రంగస్వామి , వేణాచారి , గురుకుల ప్రిన్సిపల్ ఆరోగ్యం , భాస్కర్ నాయక్, ఈశ్వర చారి,సి ఆర్ పి లు చంద్రశేఖర్,అమృత,ఎమ్మార్సీ సిబ్బంది మోహన్,శ్రీనాథ్ మండలంలోని అన్ని పాఠశాలల ప్రధానోపాధ్యాయులు పాల్గొన్నారు.

# పోలీసు ప్రజావాణిలో 14 ఫిర్యాదుల స్వీకరణ

## పోలీస్ కమీషనర్ సాయి చైతన్య



**అక్షర విజేత, నిజామాబాద్ ప్రతినిధి :** పోలీసు ప్రజావాణిలో 16 ఫిర్యాదులు స్వీకరించినట్లు పోలీసు కమిషనర్ సాయిచైతన్య తెలిపారు. నిజామాబాదు జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో సోమవారం సీపీ సాయి చైతన్య ఫిర్యాదుదారుల సమస్యలను విని వాటిని చట్టప్రకారం పరిష్కరించాల్సిందిగా సంబంధిత అధికారులకు పలు సూచనలు చేశారు. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ఫిర్యాదుదారుల నుండి అర్జీలను స్వీకరించి వాటిని తక్షణ పరిష్కారం కోసం సంబంధిత పోలీస్ స్టేషన్ ల ఎస్.ఐ, సిఐలకు ఫోన్ ద్వారా మాట్లాడి సమస్య స్థితిని పరిష్కారానికి సూచనలు చేశారు. ప్రజలు నిర్భయంగా, మూడో వ్యక్తి ప్రమేయం లేకుండా ఎలాంటి, పైరవీలు లేకుండా స్వచ్ఛందంగా పోలీసు సేవల్ని వినియోగించుకుంటూ వారి వారి సమస్యలు చట్ట ప్రకారం పరిష్కరించుకొనేలా పోలీసులు ప్రజలకు మరింత దగ్గరయ్యేలా శాంతి భద్రతలు పరిరక్షిస్తూ ముందుకు సాగడమే లక్ష్యంగా జిల్లా పోలీస్ శాఖ పని చేస్తుందని సీపీ తెలిపారు. ప్రజా సమస్యలపై ఫిర్యాదులు నేరుగా స్వీకరిస్తూ ప్రతి సోమవారం ప్రజావాణి కార్యక్రమం ద్వారా సమస్యలు పరిష్కారిస్తున్నామని తెలిపారు.

# తెలంగాణ సాహితీ శిఖరం, ప్రజల కవి అందెశ్రీ కి నివాళులు

## కవి అందెశ్రీ మరణం సాహితీ లోకానికే తీరని లోటు.



**అక్షర విజేత మహేశ్వరం :** తెలంగాణ ఉద్యమంలో తన అక్షరాన్ని ఇంధనంగా మార్చి ప్రజల్లో నిత్య చైతన్యాన్ని జ్వలింపచేసిన గొప్ప యోధుడు అందెశ్రీ. నిత్యం పేదల పక్షాన గొంతుక వినిపించిన నిస్వార్థ తెలంగాణ మట్టి మనిషి. అందెశ్రీ భౌతికంగా మన మధ్య లేకపోయినా తెలంగాణ రాష్ట్ర అధికారిక గీతమైన "జయ జయహే తెలంగాణ జననీ జయకేతనం" గేయంగా నిత్యం ప్రజల గుండెల్లో నిలిచి ఉంటారు.

# పబ్బ ఆరాధ్య గుప్తను ఆశీర్వదించిన ఎమ్మెల్యే మాజీ ఎమ్మెల్యే పి ఎం జి యువసేన సభ్యులు!!






**అక్షర విజేత ,శివంపేట :** శివంపేట మండల ఆపద్బాంధవుడు, సంఘ సేవకులు తాజా మాజీ జెడ్పిటిసి పబ్బ మహేష్ గుప్తా స్వాతి దంపతుల కూతురు పబ్బ ఆరాధ్య గుప్తా సారీ ఫంక్షన్ ఘనంగా వైభవంగా జరిగింది. సారీ ఫంక్షన్ వేడుకకు ముఖ్యఅతిథిగా నర్సాపూర్ శాసనసభ్యులు ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి, మాజీ ఎమ్మెల్యే మదన్ రెడ్డి మరియు బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర జిల్లా నాయకులు మరియు పీఎంజి యువజన సభ్యులు పెద్ద ఎత్తున ప్రముఖులు రాజకీయ నేతలు బంధుమిత్రులు హాజరై, ప్రతి ఒక్కరూ పబ్బా మహేష్ గుప్తా స్వాతి దంపతుల కూతురు ఆరాధ్య గుప్త ను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలిపారు. మహేష్ గుప్తా ఏర్పాటుచేసిన విందు కార్యక్రమానికి హాజరైన వారందరికీ విందు ఏర్పాటు చేసి దగ్గరుండి ఏర్పాట్లు చేశారు. పబ్బ ఆరాధ్య గుప్తా కు శుభాకాంక్షలు తెలిపిన వారిలో నర్సాపూర్ ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి, మాజీ ఎమ్మెల్యే మదన్ రెడ్డి, ఎంపీపీలపురం జిల్లా మాజీ అధ్యక్షులు కల్లూరి హరికృష్ణ, మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు రాజా రమణ గౌడ్, జిల్లా మాజికోప్షన్ సభ్యులు మన్సూర్, జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ చంద్ర గౌడ్, ఆత్మ కమిటీ మాజీ చైర్మన్ గొర్రె వెంకట్ రెడ్డి, శివంపేట మాజీ సర్పంచ్ పత్రల శ్రీనివాస్ గౌడ్, ఉప సర్పంచ్ రాజీపేట పద్మా వెంకటేశ్వర్ ముదిరాజ్, శివంపేట గ్రామ బిరాస అధ్యక్షులు ఎం, లక్ష్మీ నరసయ్య, ఎల్ఐసి శ్రీనివాస్ గుప్తా, ములుగు నాగేశ్వరరావు, మరియు పబ్బ మహేష్ గుప్తా యువసేన సభ్యులు తదితరులు ఆశీర్వదించారు.

# ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులు అందజేత

## వంటిమామిడి మార్కెట్ కమిటీ డైరెక్టర్ పత్తి నర్సింలు యాదవ్



**అక్షర విజేత గజ్వేల్:** సిద్దిపేట జిల్లా మర్కూక్ మండలం దామరకుంట గ్రామానికి చెందిన వనం పర్వతాలకు 15 వేల రూపాయలు బొల్లబోయిన అజయ్ కు 30 వేల రూపాయలు ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి చెక్కు రూపంలో విడుదలైన నిధులను వంటిమామిడి మార్కెట్ కమిటీ డైరెక్టర్ పత్తి నర్సింలు యాదవ్ అందజేశారు. ఈ సందర్భంగా పత్తి నర్సింలు మాట్లాడుతూ ముఖ్యమంత్రి సహాయ నిధి పేదలకు ఒక వరం అని రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం పేద ప్రజలకు ఎల్లవేళలా అండగా ఉంటుందని నిరుపేదల బాగోగుల గురించి ఆలోచించే ఏకైక పార్టీ కాంగ్రెస్ పార్టీ అని అన్నారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షులు బి.ప్రభు,పత్తి శంకర్,సంజీవ, ఆంజనేయులు,ఐలేని,బాలచందర్తదితరులు పాల్గొన్నారు.

# మేడ్చల్ మున్సిపాలిటీలోని 4,19వ వార్డులో ఇందిరమ్మ ఇల్లు ప్రారంభోత్సవం

## మేడ్చల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌ఛార్జ్ తోటకూర వజ్రేష్ యాదవ్ చేతులమీదుగా ప్రారంభం..






**అక్షర విజేత, మేడ్చల్ :** మేడ్చల్ నియోజకవర్గంలోని మేడ్చల్ మున్సిపాలిటీ పరిధిలోని 4,19 వ వార్డ్ లో నిర్మించిన ఇందిరమ్మ ఇల్లు గృహ ప్రవేశ పూజా కార్యక్రమం ఘనంగా జరిగింది.ఈ కార్యక్రమంలో మేడ్చల్ నియోజకవర్గ కాంగ్రెస్ ఇన్‌ఛార్జ్ తోటకూర వజ్రేష్ యాదవ్,మేడ్చల్ జిల్లా డీసీసీ అధ్యక్షుడు సింగిరెడ్డి హరివర్ధన్ రెడ్డి ముఖ్య అతిథులుగాపాల్గొన్నారు.ఇందిరమ్మ ఇండ్ల ప్రారంభోత్సవ కార్యక్రమంలో మేడ్చల్ మార్కెట్ కమిటీ చైర్మన్ బొమ్మలపల్లి నర్సింహులు యాదవ్,మేడ్చల్ మున్సిపల్ అధ్యక్షులు శ్రీనివాస్ రెడ్డి , మాజీ వైస్ చైర్మెన్ రమేష్ మాజీ కౌన్సిలర్లు,మాజీ ప్రతినిధులు సీనియర్ కాంగ్రెస్ పార్టీ మరియు పలువురు నాయకులు, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.ఈ సందర్భంగా తోటకూర వజ్రేష్ యాదవ్ మాట్లాడుతూ ప్రతి అర్హ కుటుంబానికి ఇల్లు కలగాలన్నదే కాంగ్రెస్ పార్టీ ధ్యేయం.ఇందిరమ్మ ఇళ్లు సామాజిక సమానత్వానికి చిహ్నం.పేద ప్రజల గృహ కల సాకారం కావడంలో ఈ కార్యక్రమం కీలకమైనది అన్నారు.

# అందెశ్రీ మరణం తెలంగాణ ప్రజలకి తీరని లోటు!

## అక్షరాన్ని ఇంధనంగా మార్చి ప్రజల్లో నిత్య చైతన్యాన్ని జ్వలింపచేసిన గొప్ప యోధుడు.!!

## తాజా మాజీ జెడ్పిటిసి పబ్బ మహేష్ గుప్తా!!!





**అక్షర విజేత ,శివంపేట :** తెలంగాణ సాహితీ శిఖరం, ప్రజల కవి అందెశ్రీ మరణం తీవ్ర దిగ్భ్రాంతిని, ఆవేదనను కలిగించింది అని శివంపేట మండల మాజీ జెడ్పిటిసి పబ్బ మహేష్ గుప్తా అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అందెశ్రీ మరణం సాహితీ లోకానికే కాదు మన అంధరికి తీరని లోటు. తెలంగాణ ఉద్యమంలో తన అక్షరాన్ని ఇంధనంగా మార్చి ప్రజల్లో నిత్య చైతన్యాన్ని జ్వలింపచేసిన గొప్ప యోధుడు, నిత్యం పేదల పక్షాన గొంతుక వినిపించిన నిస్వార్థ తెలంగాణ మట్టి మనిషి అతను అని అన్నారు. అందెశ్రీ భౌతికంగా మన మధ్య లేకపోయినా తెలంగాణ రాష్ట్ర అధికారిక గీతమైన "జయ జయహే తెలంగాణ జననీ జయకేతనం" గేయంగా నిత్యం ప్రజల గుండెల్లో నిలిచి ఉంటారు. ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుడిని ప్రార్థిస్తూ, కుటుంబ సభ్యులకు నా ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తున్నాను అని శివంపేట మండల తాజా మాజీ జెడ్పిటిసి పబ్బమహేష్ గుప్తా అన్నారు.

# ఏబీవీపీ ఆధ్వర్యంలో కొండమల్లేపల్లి నూతన కార్యవర్గం ఎన్నిక





**అక్షరవిజేత, దేవరకొండ :** విద్యార్థులలో దేశభక్తి పెంచుతూ భారతదేశంలో విద్యార్థులని ఒక స్టూడెంట్ ఆర్మీల తయారుచేసే ఆర్గనైజేషన్ ఏబీవీపీ అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ కొండమల్లేపల్లి శాఖ ఆధ్వర్యంలో సోమవారం నూతన కొండమల్లేపల్లి ఏబీవీపీ ఆధ్వర్యంలో కమిటీ నిర్వహించారు. ఈ కార్యక్రమం లో ఏబీవీపీ నల్గొండ విభాగ్ ప్రముక్ కత్తుల ప్రమోద్ కుమార్ మాట్లాడుతూ అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ 1949 జులై 9న కేవలం నలుగురు వ్యక్తులతో స్థాపించబడిన సంస్థ ప్రపంచంలోనే నెంబర్ వన్ స్టూడెంట్ ఆర్గనైజేషన్ గా నిలిచిందని అలాగే ఏబీవీపీ చేసే కార్యక్రమాల గురించి వారు వివరించారు దేవరకొండ లోని జూనియర్ కళాశాల ఆటస్థల ప్రాంగణంలో వెజ్ నాన్ వెజ్ మార్కెట్ యార్డ్ నిర్వహించొద్దని ఏబీవీపీ పోరాటం చేసిందని, కధనబేరి మార్పు కోసం మహా ఉద్యమం అనే కార్యక్రమాన్ని చేపట్టి గతంలో ఉన్న బిఆర్ఎస్ ప్రభుత్వాన్ని గద్దె దించి విజయం సాధించిందని అన్నారు. అదేవిధంగా కరోనా సమయంలో ఏబీవీపీ చేసిన సేవా కార్యక్రమాల గురించి అదే సమయంలో చేపట్టిన కోటివృక్ష అభియాన్ అనే కార్యక్రమం గురించి ఏబీవీపీ దేశం కోసం పనిచేసే విధానాన్ని క్లుప్తంగా విద్యార్థులకు వివరించారు. నూతనంగా కమిటీలో ఎన్నికైన వారు నూతన కొండమల్లేపల్లి కార్యదర్శిగా పర్వతం దినేష్ జాయింట్ సెక్రెటరీగా ఎన్. స్పందన, కె. వైష్ణవి, పి. మేఘన,కుమార్, గణేష్, హేమంత్, సాయి చరణ్ వైస్ ప్రెసిడెంట్ శిరీష, నందిని, మురళి, లక్ష్మణ్, రాకేష్, రాఘవేంద్ర, సందీప్ నగర్ గర్ల్స్ కన్వీనర్ బి. సుస్మిత, అనుష్క, నగర సోషల్ మీడియా కన్వీనర్ ఎన్.చరణ్ స్టూడెంట్ ఫస్ట్ డెవలప్మెంట్ ఎస్ ఎఫ్ డి కన్వీనర్ ఈ మహేష్, ఏంటి ఆరిఫ్, స్టూడెంట్ ఫర్ సేవ ఎస్ ఎఫ్ ఎస్ కన్వీనర్ ఆర్ రాకేష్, ఎన్ యశ్వంత్ నగర కార్యవర్గ సభ్యులు మానస, సప్న, లోహిత, అమ్ములు, అఖిల్ సందీప్ తదితరులను ఎన్నుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో నల్లగొండ విభాగ్ హాస్టల్స్ కన్వీనర్ యలమల గోపీచంద్, పూర్వ కార్యకర్త కొత్త అఖిల్,దమ్ముజు అమితేష్, భూష రాజు రాకేష్, శివ, దయాకర్, ప్రేమ్ తదితరులు పాల్గొన్నారు

# ఆర్టిజన్ కార్మికులకు కన్వర్షన్ ఇవ్వాలి

## టీవిఏఈ జేఏసీ ఉమ్మడి మెదక్ జిల్లా చైర్మన్ స్వామి




**అక్షర విజేత గజ్వేల్ :** సిద్దిపేట జిల్లా గజ్వేల్ డివిజన్ తెలంగాణ విద్యుత్ ఆర్టిజన్ ఎంప్లాయిస్ జాయింట్ యాక్షన్ కమిటీ సమావేశము సోమవారం రోజు గజ్వేల్ పట్టణంలోని షాది ఖానా లో రవి కుమార్ గౌడ్ అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశంనికి ముఖ్యఅతిథిగా ఉమ్మడి మెదక్ జిల్లా చైర్మన్ స్వామి హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎన్నికల ముందు విద్యుత్ సంస్థల పని చేసినటువంటి కార్మికులకు గత ప్రభుత్వం రెగ్యులర్ చేసింది కానీ వారిని సరిగ్గా చేయలేదు మేము అధికారంలోకి రాగానే రెగ్యులర్ పోస్టులోకి కన్వర్షన్ ఇస్తామని చెప్పి ఇప్పటివరకు న్యాయం చేయలేదు ఇప్పటికైనా విద్యుత్ సంస్థలో పనిచేస్తున్న ఆర్టిజన్ కార్మికులకు విద్య అర్హతను బట్టి రెగ్యులర్ పోస్టులోకి కన్వర్షన్ చేయాలని అన్ మాన్ కార్మికులను రెగ్యులర్ చేయాలని పీస్ రేట్ కార్మికులైన మీటర్ రీడర్స్ ,పి ఏఐ, రెవెన్యూ క్యాష్ కలెక్టర్. ఎస్ పి ఎం కార్మికులు స్టోర్ హమాలీలు కనీస వేతన జీవో 11 నెంబర్ ప్రకారం వేతనాలు ఇచ్చి 30 రోజులు పనీ కల్పించాలని వారు డిమాండ్ చేశారు. ఈ డిమాండ్లన్నీ పరిష్కరించని తరుణంలో సమ్మె కైనా వెళ్తామని వారు హెచ్చరించారు.ఈ సమావేశంలో టీజీ యుఈఈ యు సి ఐ టీ యు సిద్దిపేట జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ గుంటుపల్లి సధాకర్, జేఏసీ ఉమ్మడి మెదక్ జిల్లా కన్వీనర్ షాదుల్లా జేఏసీ కో చైర్మన్ రవికుమార్, నాయకులు,హరీష్ గొర్ల కుమార్ యాదవ్. తడం కుమార్ పాల్గొనారు.అనంతరం డివిజన్ నూతన కమిటీ ఎనుకోవడం జరిగింది.చైర్మెన్ సిరినేని భూపతి రాజు. కన్వీనర్ వై శ్రీధర్,మహేష్, కోచర్మెన్ యాదగిరి గౌడ్, ఖలీల్ పాష,కో కన్వీనర్ చంద్రం యాదవ్, స్వామి జాయింట్ సెక్రెటరీ యాదగిరి, శ్రావణ్ రెడ్డి, జాంగిర్, బుచ్చిరెడ్డి, బాలకిషన్, బాబు ఆర్గనైజింగ్ సెక్రటరీ: - బాబు, గుర్రం శ్రీనివాస్, బండ్ల శ్రీనివాస్, రమేష్, సాయి కిరణ్, కనకరాజు, కోశాధికారి కుంట కిషన్ సోషల్ మీడియాపి శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

# సత్యనారాయణ స్వామి వ్రతంలో పాల్గొన్న 57 జంటలు



**అక్షర విజేత ఎర్రుపాలెం :** ఎర్రుపాలెం మండలం జమలాపురం శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో కార్తీక మాసం ప్రత్యేక పూజలు ఘనంగా నిర్వహించారు. దేవాలయం కార్యనిర్వహణాధికారి కొత్తూరు జగన్మోహన్రావు పర్యవేక్షణలో కార్తీక పౌర్ణమిని పురస్కరించుకొని సోమవారం దేవాలయములో ఉచిత సామూహిక సత్యనారాయణ స్వామి వ్రతం నిర్వహించగా అందులో పరిసర గ్రామ ప్రజలు 57 మంది జంటలు ఈ వ్రతంలో పాల్గొన్నట్లు వారు తెలిపారు. కమిషనర్ ధర్మాదాయ శాఖ ఆదేశాల మేరకు కార్తీక మాసం ప్రత్యేక కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్లు ఈవో తెలిపారు. ఈ వ్రతంలో పాల్గొన్న భక్తులకు తీర్థప్రసాదముతో పాటుగా 300 మందికి అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్తీకమాసంలో నాలుగు సోమవారములు,రెండు ఏకాదశులు మరియు పౌర్ణమి రోజు నిర్వహించబడునని తెలిపారు.ఈ కార్యక్రమంలో ప్రధాన అర్చకులు ఉప్పల శ్రీనివాస్ శర్మ,ఆలయ వేద పండితులు, ప్రధాన ముఖ్య అర్చకులు ఎం రఘురామకృష్ణ, అర్చకులు కాసులనాటి రామకృష్ణ శాస్త్రి, దేవస్థానం అర్చకులు, సిబ్బంది ,భక్తులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు ఇంటర్మీడియట్ కీలకదశ...కష్టపడి చదివితే బంగారు భవిష్యత్! ప్రిన్సిపాల్ రవికిరణ్



**అక్షరవిజేత మామడ :** మండలంలోని పొన్కల్ గ్రామంలో సోమవారం రోజున తల్లిదండ్రుల సమావేశాన్ని నిర్వహించారు ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపల్ రవికిరణ్ మాట్లాడుతూ.. మామడ మండల కేంద్రం లోని కళాశాలలో చదువుతున్న విద్యార్థులను తప్పనిసరిగా పంపించాలని తల్లిదండ్రులకు సూచించారు. పొలం నాటు వేసిన నుంచి ప్రతి రోజు మనం దాని వద్దకు వెళ్లి వివిధ పనులు చేసి కోత దశకు వచ్చే వరకు దాన్ని ఏ విధంగా కాపాడుకుంటామో అలాగే మన పిల్లల కాపాడుకోవాలని పలు సూచనలు చేశారు. విద్యార్థులకు ఇంటర్మీడియట్ కీలకమని మంచిగా చదువుకొని తల్లిదండ్రులకు, గ్రామానికి మంచి పేరు తీసుకురావాలన్నారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు తల్లిదండ్రులు, నాయకులు అధ్యాపకులు పాల్గొన్నారు.

# సిజే పై దాడికి నిరసనగా నవంబర్ 17న ఛలో ఢిల్లీ

### ఈ దేశ చట్టపరమైన వ్యవస్థలకు కూడా దళితులు అంటరానివారయ్యారు

### ఈ కులవివక్షతను ఎదుర్కోవడానికే దళిత ఆత్మగౌరవ పోరాటం

**అక్షర విజేత మహేశ్వరం :** విశ్వాసాలు, ధర్మాల పేరుతో చట్టాలను రాజ్యాంగ వ్యవస్థలను గౌరవించకుండా దాడులు చేస్తామంటే సహించేది లేదు. ఎమ్మార్పీఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రాగళ్ల ఉపేందర్ మాదిగ. సీజే,పై దాడి చేసి దళితుల ఆత్మగౌరవాన్నే కాకుండా న్యాయ వ్యవస్థ స్వతంత్రతను, రాజ్యాంగ స్ఫూర్తిని దెబ్బతీశారని దీనికి వివక్షతనే ప్రధాన కారణమని ఆ వివక్షతను ఎదుర్కోవడానికే నవంబర్ 17న చలో ఢిల్లీ నిర్వహిస్తున్నామని ఈ ఢిల్లీకి యువతరం సిద్ధమై ఆత్మగౌరవ పోరాటంలో భాగం కావాలని ఎమ్మార్పీఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, రంగారెడ్డి జిల్లా ఇంచార్జి రాగళ్ల ఉపేందర్ మాదిగ పిలుపునిచ్చారు. మహేశ్వరం మండలం కల్వకోల్ గ్రామంలో ఎమ్మార్పీఎస్ ముఖ్య కార్యకర్తల సమావేశానికి ఎమ్మార్పీఎస్ మండల ఇంచార్జి బక్కని రవి మాదిగ అధ్యక్షత వహించగా ముఖ్యఅతిథిగా పాల్గొన్న రాగల్ల ఉపేందర్ మాదిగ మాట్లాడుతూ... భారతదేశ అత్యున్నత న్యాయస్థానమైన సుప్రీంకోర్టు చీఫ్ జస్టిస్ బి ఆర్ గవాయ్, మీద దాడి జరిగితే ఈ దేశ వ్యవస్థలన్నీ ఎలాంటి చర్యలకు ఉపక్రమించకుండా మౌనం వహించి అంటరానితనాన్ని ప్రదర్శించాయని అన్నారు. ఈ దేశ చట్టపరమైన వ్యవస్థలకు కూడా దళితులు అంటరానివారయ్యారని మండిపడ్డారు. గవాయి, దళితుడు కావడం వల్లనే వ్యవస్థలన్నీ మౌనం వహించాయని , కానీ అదే స్థానంలో ఉన్నత వర్గాలకు చెందిన న్యాయమూర్తి ఉంటే ఇప్పటికే స్పందించి శిక్షలు వేసే వారని అన్నారు.దేశానికి అత్యున్నతమైన న్యాయ వ్యవస్థ అధిపతిగా ఉన్నా కూడా ఇంత కులవివక్షత పాటించడం అత్యంత అమానుషం అని అన్నారు. సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తికే రక్షణ లేకుంటే సామాన్యుల పరిస్థితి ఏమిటని..? ఇలాంటి పరిస్థితుల్లో రక్షణ ఎక్కడ ఉంటుందని ఆవేదన వ్యక్తం చేశారు. అందుకే దళితుల ఆత్మగౌరవ ఉద్యమానికి శ్రీకారం చుట్టామని అన్నారు. దేశంలో రాజ్యాంగ వ్యవస్థలన్నీ చట్టప్రకారం పని చేయాలని అన్నారు.దాడులకు పాల్పడ్డ వారు దాడులను సమర్థించుకుంటుంటే ,మళ్ళీ దాడులు చేస్తామని మాట్లాడుతున్న చట్టపరమైన చర్యలు ఎందుకు తీసుకోవడం లేదని గుర్తుచేశారు.విశ్వాసాల పేరుతో దాడులకు పాల్పడితే శిక్షలు వేయకపోవడం చట్టవిరుద్ధం అని విశ్వాసాల పేరుతో, ధర్మాల పేరుతో దళితుల మీద దాడికి పాల్పడితే కేసులు పెట్టరా ? శిక్షలు వేయారా? అరెస్టులు చేయరా ? ఇదేమి న్యాయం అని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ వివక్షతను గట్టిగా ఎదుర్కోవడానికి ఈ నెల 17న మందకృష్ణ మాదిగ, నేతృత్వంలో ఛలో డిల్లీకి పిలుపునిస్తున్నామని,



రాజ్యాంగ రక్షణ కోసం ,దళితుల మీద దాడులు ఎదుర్కోవడం కోసం ఎక్కడైతే దాడి జరిగిందో అక్కడే దేశానికే ఓ సంకేతనిద్దాం మన ఆస్తిత్వాన్ని, ఆత్మ గౌరవాన్ని, న్యాయాన్ని కాపాడుకోవడం కోసం నవంబర్ 17న ఛలో డిల్లీకి దళితులు, పీడిత వర్గాల ప్రజలు పెద్ద ఎత్తున తరలిరావాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు పెంటనోళ్ళ నరసింహ మాదిగ, మండల అధ్యక్షులు ఎర్ర గణేష్ మాదిగ, మండల నాయకులు బక్కని అశోక్ మాదిగ, అనిల్ మాదిగ, జోగు నాగభూషణం మాదిగ, కల్లేపల్లి బాలరాజు మాదిగ, సుమన్ మాదిగ, సిద్ధులు మాదిగ, వరుణ్ మాదిగ, ఎర్ర నవీన్ మాదిగ, సుదర్శన్ మాదిగ తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ రచయిత, ప్రజాకవి ప్రకృతికవి, డాక్టర్ అందేశ్రీ కి శ్రద్ధాంజలి!నివాళులు!!



### తెలంగాణ రాష్ట్ర గీతం " జయ జయహే తెలంగాణ" గీతం రచించిన తెలంగాణ రచయిత, ప్రజాకవి, ప్రకృతి కవిగా సుప్రసిద్ధులైన డా. అందెశ్రీ ఇక లేరు!శ్రద్ధాంజలి ! నివాళులు!!

**అక్షర విజేత ఖమ్మం:-** అనారోగ్యంతో బాధపడుతున్న అందెశ్రీ 2025 నవంబర్ 10న అస్వస్థతకు గురిఅయ్యి స్వగృహంలో స్పృహ తప్పి కుప్పకూలగా, కుటుంబసభ్యులు వెంటనే గాంధీ ఆస్పత్రికి తరలించగా ఆస్పత్రిలో చికిత్స పొందుతూ మరణించారు. "పోతనదీ పురిటిగడ్డ రుద్రమదీ వీరగడ్డ గండరగండడు కొమురం భీముడే నీ బిడ్డ, కాకతీయ కళాప్రభల కాంతి రేఖ రామప్ప గోలుకొండ నవాబుల గొప్ప వెలుగే చార్మినార్" వంటి పద్యాలతో తెలంగాణ మట్టివాసనను సాహిత్యంలో నిలబెట్టిన కవిగా అందెశ్రీ గుర్తింపు పొందారు.ఆయనకు ముగ్గురు కుమార్తెలు, ఒక కుమారుడు ఉన్నారు.డా. అందెశ్రీ వరంగల్ జిల్లా, జనగాం వద్ద గల రేబర్తి (మద్దూర్ మండలం) అనే గ్రామంలో జన్మించారు. ఈయన అసలు పేరుఅందెఎల్లయ్య.ఈయన ఒకఅనాథగా పెరిగారు. ఏ విధమైన చదువు చదవలేదు. కాకతీయ విశ్వవిద్యాలయం నుండి గౌరవ డాక్టరేట్ పొందారు.గొర్రెల కాపరిగా జీవన ప్రస్థానాన్ని ప్రారంభించిన ఆయన భవన నిర్మాణ కార్మికుడిగా కూడాపనిచేసికుటుంబబాధ్యతలను నిర్వర్తించారు. పాఠశాల చదువు లేకుండానే మేటి రచయితగా రాణించారు. తెలంగాణ ఉద్యమంలో కీలక పాత్ర పోషించారు.'మాయమైపోతున్నడమ్మా' పాటతో ప్రజల్లో విశేషమైన పేరును సంపాదించుకున్నారు. అశువు కవిత్వం చెప్పడంలో అందెశ్రీ ఆయనకు ఆయనే సాటి. తెలంగాణ ప్రత్యేక రాష్ట్ర ఉద్యమంలో కీలకపాత్ర పోషించిన ఆయన సినీ రంగానికి సేవలందించారు.వన ప్రస్థానాన్ని ప్రారంభించిన ఆయన భవన నిర్మాణ కార్మికుడిగా కూడా పనిచేసి కుటుంబ బాధ్యతలను నిర్వర్తించారు. పాఠశాల చదువు లేకుండానే మేటి రచయితగా రాణించారు.మాయమైపోతున్నడమ్మా' పాటతో ప్రజల్లో విశేషమైన పేరును సంపాదించుకున్నారు. అశువు కవిత్వం చెప్పడంలో అందెశ్రీ ఆయనకు ఆయనే సాటి. తెలంగాణ ప్రత్యేక రాష్ట్ర ఉద్యమంలో కీలకపాత్ర పోషించిన ఆయనసినీరంగానికిసేవలందించారు.ఇటీవల అందెశ్రీ తెలంగాణ ఉద్యమంలో కీలక పాత్ర పోషించినందుకుగాను 2025 జూన్ 2న తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా సికింద్రాబాద్ పరేడ్ గ్రౌండ్‌లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేతులమీదుగా రూ.కోటి నగదు పురస్కారాన్ని అందుకున్నారు.





గొర్ల కాపరిగా పనిచేసే అందెశ్రీ ని శృంగేరి మఠానికి సంబంధించిన స్వామీ శంకర్ మహారాజ్ ఇతను పాడుతుండగా విని ఇతడిని చేరదీసాడు. రాష్ట్రవ్యాప్తంగా ఈయన పాటలు ప్రసిద్ధం. నారాయణ మూర్తి ద్వారా వచ్చిన విప్లవాత్మక సినిమాల విజయం వెనుక ఈ పాటలున్నాయి. తెలంగాణ, ప్రకృతి లాంటి అంశాలపై ఈయన గేయరచన చేసారు. ఈయన అశువు కవిత్వం చెప్పటంలో దిట్ట. 2006లో గంగ సినిమాకు గానూ నంది పురస్కారాన్ని అందుకున్నారు. ఈయన తెలంగాణ మాతృగీతం రచించారు. "బతుకమ్మ" సినిమా కోసం ఈయన సంభాషణలు కూడా రాసారు.

**సినీ పాటల జాబితా.**

1) జయజయహే తెలంగాణ జననీ జయకేతనం (తెలంగాణ మాతృగీతం)
2) పల్లెనీకు వందనములమ్మో
3) మాయమై పోతున్నడమ్మో మాయమై పోతున్నాడమ్మా మనిషన్నవాడు
4) గలగల గజ్జెలబండి
5) కొమ్మ చెక్కితే బొమ్మరా...
6) జన జాతరలో మన గీతం
7) యెల్లిపోతున్నావా తల్లి
8) చూడ చక్కని
9) ఆవారాగాడు (సినిమా)

**పురస్కారాలు, గుర్తింపులు...**

1) 2014లో తెలంగాణ ప్రభుత్వం ఈయనను భారత అత్యున్నత పురస్కారమైన పద్మశ్రీ అందుకొనుటకు ప్రతిపాదించింది.
2) ఎర్ర సముద్రం సినిమా కోసం రచించిన మాయమైపోతుండమ్మా మనిషన్నవాడు ఆంధ్రప్రదేశ్ లోని విశ్వవిద్యాలయాల తెలుగు విషయం రెండో సంవత్సరం సిలబస్ లో చేర్చారు.
3) కాకతీయ విశ్వవిద్యాలయం ఈయనకు గౌరవ డాక్టరేట్ అందించింది.
4) అకాడమి ఆఫ్ యూనివర్సల్ గ్లోబల్ పీస్, వాషింగ్ టన్ డి.సి వారి గౌరవ డాక్టరేట్ తోపాటు లోకకవి అన్న బిరుదునిచ్చి 2014 ఫిబ్రవరి 1లో సన్మానించారు.
5) వంశీ ఇంటర్నేషనల్ ఫౌండేషన్ వారిచే దాశరథి సాహితీ




పురస్కారం (2015 ఆగస్టు 14)
6) డాక్టర్ రావూరి భరద్వాజ, రావూరి కాంతమ్మ ట్రస్ట్ వారిచే జ్ఞానపీఠ్ పురస్కార గ్రహీత డాక్టర్ రావూరి భరద్వాజ సాహితీ పురస్కారం (2015 జూలై 5)
7) నంది పురస్కారం కూడా అందుకున్నారు.
8) మలిదశ తెలంగాణ ఉద్యమంలో కవిగా మహోన్నతమైన పాత్రను నిర్వర్తించాడు. అంతేకాకుండా తెలంగాణ ధూంధాం కార్యక్రమ రూపశిల్పిగా తెలంగాణ 10 జిల్లాల్లోని ప్రజల్లో ఉద్యమ స్ఫూర్తిని కలిగించాడు.
9) అందెశ్రీ రచించిన జయజయహే తెలంగాణ గీతాన్ని తెలంగాణ ప్రజలు ముక్కోటి గొంతుకలతో... ఇప్పటికి విద్యాసంస్థలలో, ఇతర ప్రభుత్వ, ప్రభుత్వేతర కార్యక్రమాలలో తెలంగాణ జాతి గీతంగా, ప్రార్థనాగీతంగా పాడుకోవడం విశేషం.
10) సుద్దాల హనుమంతు-జానకమ్మ జాతీయ పురస్కారం , సుందరయ్య విజ్ఞాన కేంద్రం, 2022 అక్టోబరు 15)
11) దాశరథి కృష్ణమాచార్య సాహితీ పురస్కారం-2024

లోక్ నాయక్ పురస్కారం -అందెశ్రీకి లోక్ నాయక్ పురస్కారం వరించింది. ఆంధ్రప్రదేశ్ విశాఖపట్నం లోక్ నాయక్ ఫౌండేషన్ వారు ఎన్.టి రామారావు పుణ్యతిథి రోజున గత ఇరువై సంవత్సరం నుండి అవార్డు ఇస్తున్నారు. పురస్కారం తో పాటు రెండు లక్షల నగదు బహుమతులు ప్రదానం చేస్తారు.ప్రజాకవి అందెశ్రీ మరణం తెలంగాణ ప్రజల హృదయాల్లో లోటు నింపలేని బాధగా నిలిచింది. ఆయన కవిత్వం, తెలంగాణ భాషా ప్రేమ, ఉద్యమ స్ఫూర్తి ఎప్పటికీ చరిత్రలో చిరస్మరణీయంగా నిలుస్తాయి.

# సాయి బాబు కుటుంబాన్ని అన్ని విధాలుగాఆదుకుంటాం- మందుమూల పరమేశ్వర్ రెడ్డి

### ముగ్గురు పిల్లలను చదివిస్తా

### ఉప్పల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ మందుముల పరమేశ్వర్ రెడ్డి..

**అక్షర విజేత, ఉప్పల్ :** మేడ్చల్ జిల్లా ఉప్పల్ మండలం ఉప్పల్ మునిసిపాలిటీ పరిధిలోని ఇందిరా నగర్ కు చెందిన వెల్దండ సాయి బాబు మూడు రోజుల క్రితం గుండె పోటుతో మృతి చెందారు. సాయి బాబుకు భార్య, ముగ్గురు పిల్లలు ఉన్నారు. విషయం తెలుసుకున్న ఉప్పల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ మందుముల పరమేశ్వర్ రెడ్డి సోమవారం సాయి బాబు కుటుంబాన్ని స్థానిక కాంగ్రెస్ నాయకులతో కలిసి పరామర్శించారు.కుటుంబ పరిస్థితులను అడిగి తెలుసుకున్నారు. చిన్న వయసులోనే సాయి బాబు మృతి చెందడం చాలా బాధాకరంగా ఉందని ఈ సందర్భంగా పరమేశ్వర్ రెడ్డి అన్నారు.సాయి బాబు కుటుంబానికి తక్షణ ఆర్థిక



సహాయాన్ని అంద చేశారు. ముగ్గురు పిల్లలను తన సొంత ఖర్చులతో చదివిస్తానన్నారు. ఈ కుటుంబానికి కాంగ్రెస్ పార్టీ అన్ని విధాలా అండగా నిలుస్తుందని హామీ ఇచ్చారు.కార్యక్రమంలో బాకారం



లక్ష్మణ్, లింగంపల్లి రామకృష్ణ, తోకట రాజు,మద్దూరి కుమార్, గంజాయి ప్రకాష్, ఎల్దండా రాజు, దప్పు నందు, ఒక్కస్ నరేందర్, అలుగుల అనీల్ కుమార్,మండల నాగరాజు, జాజర్ల సాయికుమార్, తోకట రాము, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# కంగ్టి లో ప్రజలు లేని ప్రజా దర్బార్



### తూతూ మంత్రంగా సామాజిక తనిఖీ,

### ప్రజల భాగస్వామ్యం లేని ప్రజావేదిక

**అక్షర విజేత,కంగ్టి :** సంగారెడ్డి జిల్లా కంగ్టి మండలంలోని ఎంపీడీవో కార్యాలయంలో సోమవారం15వ విడత సామాజిక తనిఖీని ఎంపిడిఓ సత్తయ్య అధ్యక్షతన నిర్వహించరు. మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధిహామీ పథకం 15వ విడత సామాజిక తనిఖీ ప్రజావేదికలో ప్రజల భాగస్వామ్యం లేకుండానే అధికారులు నిర్వహించారు.ఈ కార్యక్రమానికి జిల్లా అదనపు డిఆర్డిఓ బాలరాజు,జిల్లా విజిలెన్స్ అధికారి నాగేశ్వరరావు, హాజరయ్యారు.మండలంలో 33 గ్రామ పంచాయతీల పరిధిలో 2024 ఏప్రిల్ 1 నుంచి 2025 మార్చి 31 వరకు నిర్వహించిన ఉపాధి హామీ పనుల పై సామాజిక తనిఖీ నిర్వహించారు.ప్రజావేదికలో ప్రజలు లేకుండానే ప్రజా దర్బార్ కొనసాగింది. ప్రజావేదికలో అసలే ప్రజలు పాల్గొనలేరు. కేవలం అధికారులు, ఉద్యోగులు మాత్రమే సమీక్ష సమావేశంల నిర్వహించారు. అధికారులే ప్రశ్నించడం, మళ్ళీ వాళ్ళే సంజాయించడం, జరిగింది.పనికితగ్గ కూలీలు రాలేదని, పనులు జరుగకున్న బిల్లులు డ్రా చేశారని, ఒకరికి బదులుగా మరొక్కరు పనిచేశారని ప్రశ్నించేవారే కాన రాకుండా పోయారు.ఈ విధంగా కేవలం అధికారులు, ఉద్యోగులు మాత్రమే సామాజిక తనిఖీలు నిర్వహించుకుంటే తప్పిద్దాలు ఎలా బయటపడతాయని ప్రజలు గుసగుసలాడుకుంటున్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధి హామీ అంబుడ్స్మన్ భోజిరెడ్డి, ఏపిడి రాజు,సోషల్ ఆడిట్ ఎస్ఆర్పి కొమురయ్య,11మంది డిఆర్పిలు,ఏపీవో నర్సింలు,టెక్నికల్ అసిస్టెంట్లు,పంచాయతీ కార్యదర్శులు,ఫీల్డ్ అసిస్టెంట్లు,అధికారులు పాల్గొన్నారు.

# శ్రీ నాగలింగేశ్వర స్వామి రెడ్డి గుడి పార్వతీ పరమేశ్వరుల ఊరేగింపు మహోత్సవం







**విజేత ,గణపురం :** గణపురం మండల కేంద్రంలోని కాకతీయకాలంనాటిప్రసిద్ధిగాంచిన ఈ నాగలింగేశ్వర స్వామి రెడ్డి గుడి పార్వతీ పరమేశ్వరుల కళ్యాణం ఆదివారం ఎంతో కన్నుల పండుగగా జరిగింది. సోమవారం సాయంత్రం స్వామివారి ఊరేగింపు రెడ్డి గుడి దేవాలయ పూజారి కొలనుపాక భద్రయ్య కళ్యాణ దాతలు మోటపోతులసరిత రవీందర్ దంపతులుప్రత్యేకపూజాకార్యక్రమం నిర్వహించారు.అనంతరం గణపురం పురవీధులలో అంగరంగ వైభవంగా మహిళల కోలాటం ,ఆటపాటలతో ఊరేగింపు మహోత్సవం ఘనంగా కొనసాగింది.పార్వతిపరమేశ్వరుల ఊరేగింపులోమహిళలుమంగళహారతులతో అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారి ఆశీస్సులు తమపై ఎల్లప్పుడూఉండాలనిపార్వతీపరమేశ్వరులను కోరుకున్నారు.ఈ కార్యక్రమంలో శ్రీ నాగ లింగేశ్వర స్వామి రెడ్డి గుడి ఆలయ కమిటీతోపాటు ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# రోడ్డు ప్రమాదంలో గాయపడ్డ పోలీసు సిబ్బందిని పరామర్శించిన సీపీ





**అక్షర విజేత, నిజామాబాద్ ప్రతినిధి :** బైక్ ప్రమాదంలో గాయపడ్డ పోలీసు సిబ్బందిని పోలీసు కమిషనర్ సాయిచైతన్య సోమవారం పరామర్శించి వారి ఆరోగ్య పరిస్థితి అడిగి తెలుసుకున్నారు. నగరంలోని సాయినగర్ -2లో ఆదివారం రాత్రి బైక్ పై హెూంగార్డ్ అల్లం భూమయ్య ఆయన కూతురు మహిళ కానిస్టేబుల్ అల్లం మాధురిను డ్యూటీ కి తీసుకువెళ్లే సమయంలో ఎదురుగా వచ్చిన బైక్ ఢీకొట్టింది. దీంతో అల్లం భూమయ్య, ఆయన కూతురి తలకు గాయాలయ్యాయి. వారిని నిజామాబాద్ పోలీస్ కమిషనర్ సాయి చైతన్య సోమవారం నగరంలోని మెడికవర్ ఆసుపత్రిలో పరామర్శించారు. వారి ఆరోగ్యం గురించి సీపీ వైద్యులను అడిగి తెలుసుకున్నారు.

# ఆవుల రాజిరెడ్డి సహకారంతో సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కు అందజేత !

### నర్సాపూర్ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ పెద్ద పట్లూరి మాధవరెడ్డి!!

**అక్షర విజేత ,శివంపేట :** శివంపేట మండల కేంద్రంలోని గోమార గ్రామానికి చెందిన నీరుడి లక్ష్మి అనారోగ్యంతో బాధపడుతు ప్రైవేట్ ఆసుపత్రులలో చికిత్స చేయించుకొని ఆర్థికంగా ఇబ్బందులు పడుతున్న పేదింటి కుటుంబాలకు ప్రభుత్వం అందిచే సీఎం రిలీఫ్ పండ్ ఆర్థికంగా ఆసరాగా నిలిస్తాయాన్ని నర్సాపూర్ మార్కెట్ కమిటీ మాజీ వైస్ చేర్మెన్ పెద్దపట్లోరి మాధవరెడ్డి అన్నారు.



ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ శివంపేట మండలంలోని గోమారం గ్రామానికి చెందిన నిరూడీ లక్ష్మి కి గతంలో అనారోగ్యం బారిన పడి ప్రైవేట్ ఆసుపత్రిలో వైద్యం చేయించుకుని ఆర్థిక సహాయం కోసం ప్రభుత్వనికి దరఖాస్తు చేసుకోగ నర్సాపూర్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ అవ్వుల రాజిరెడ్డి సహకారంతో మంజూరు అయినా రూ.60 వేల సీఎం రిలీప్ పండ్ చెక్కున్ను లబ్ధిదారులకు అందజేశారు. పేదల సంక్షేమం కోసం సీఎం రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఎంతో కృషి చేస్తోందనరూ ఈ కార్యక్రమంలో గోమారం మాజీ ఎంపీటీసీ దొంతిరెడ్డి నర్సింహారెడ్డి. గోమారం మాజీ ఉప సర్పంచ్ కాముని శ్రీనివాస్, మాజీ వార్డ్ సభ్యులు. దొంతి రెడ్డి శ్రీధర్ రెడ్డి.ఆంజనేయులు.నాగరాజు. కుంటి శ్రీనివాస్. నర్సింగ్ తదితరులు పాల్గొన్నారు.

# స్వర్ణ జ్యోతి గ్రామైక సంఘం ఆద్వర్యం లో వరి ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం.....





**అక్షర విజేత,వెంకటాపూర్, (రామప్ప):-** ములుగు జిల్లా వెంకటాపూర్ మండలం నల్లగుంట గ్రామంలో స్వర్ణ జ్యోతి గ్రామైక సంఘం ఆద్వర్యం లో వరి ధాన్యం కొనుగోలు కేంద్రం ను ప్రారంబించడం జరిగింది.ఈ కార్యక్రమంలో సిసి బీమా నాయక్,గ్రామ వివో లు బల్ల నాగరాణి, మంతెన రమ, మహిళా సంఘం అధ్యక్షులు బండి కోమల,కార్యదర్శి పోలుదాసరి లలిత,బుక్ కీపింగ్ బల్ల రాధిక, మహిళా సంఘం సభ్యులు ఇటికాల సుమలత, ఇటికాల సుకన్య, బండి నందిని,సాధ అనిత, రామగిరి శ్రావ్య మహిళా సంఘం సభ్యులు,రైతుల ఆధ్వర్యంలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించడం జరిగింది.నల్లగుంట గ్రామ మహిళా సంఘ సీసీ భీమా నాయక్ మాట్లాడుతూ రైతులందరూ మీరు పండించిన పంటను ప్రభుత్వ ఇచ్చే గిట్టుబాటు ధరకు అమ్ముకోవాలని మహిళా సంఘాలకు వరి ధాన్యం అమ్ముకొని లాభం పొందాలని కోరారు.దళారులను నమ్మి వరి ధాన్యం అమ్ముకొని మోసపోవద్దని తెలిపారు.ప్రతి రైతు సన్న వడ్ల కు ప్రభుత్వం ఇచ్చే బోనసును పొందాలని కోరారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్న రైతులు మాజీ ఉప సర్పంచ్ భూక్యా శంకర్, మండల మధుకర్ రెడ్డి, పిన్ రెడ్డి భూమిరెడ్డి,పులి మధుసూదన్ రెడ్డి, పిన్ రెడ్డి రాజిరెడ్డి,బండి సాంబయ్య,పిన్ రెడ్డి సంజీవరెడ్డి,బల్ల చంద్రయ్య,సాద రమేష్, మెరుగు మల్లయ్య, హమాలి ఇతర రైతులు తదితరులు పాల్గొన్నారు.

# కదులుతున్న రైలులో మర్డర్




**అక్షర విజేత, నిజామాబాద్ ప్రతినిధి ::** కదులుతున్న రైలులో ఓ వ్యక్తి హత్యకు గురయ్యాడు. ఈ సంఘటన సోమవారం సాయంత్రం జరిగింది. మహారాష్ట్రలోని కరికెల్లి %-% ధర్మాబాద్ మధ్య అకోలా- కాచిగూడ ఇంటర్ సిటి రైలు లో ఈ ఘటన జరిగింది. నాందేడ్ జిల్లా ఉమ్రి గ్రామానికి చెందిన అతిశ్ (40) సంవత్సరాల వయస్సు గల వ్యక్తి ని అతనితో పాటు ప్రయాణిస్తున్న షేక్ జమీర్ అనే వ్యక్తి కత్తితో పొడిచాడు. అతిష్ వాటర్ బాటిళ్లు రైలులో అమ్ముతున్న సమయంలో జమీర్ గొడవపడి బాటిల్ (సీసా)ను పగులగొట్టి నడుము కిందిభాగంలో, తోడపై పొడవడంతో తీవ్రంగా గాయపడ్డాడు. అదే రైలులో అతడిని నిజామాబాద్ కు తరలించారు. రైల్వేస్టేషన్ కు డాక్టర్ ను పిలిపించి అతిష్ ను పరీక్షించగా అప్పటికే మరణించినట్లు గుర్తించారు. స్టేషన్ మాస్టర్ ఇచ్చిన సమాచారం మేరకు రైల్వే ఎస్ఐ సాయిరెడ్డి జీరో ఎఫ్ఐఆర్ చేసినట్లు తెలిపారు. హత్య జరిగిన సంఘటన స్థలం మహారాష్ట్రలో ఉండడంతో డెడ్ బాడిని నాందేడ్ కు తరలించినట్లు ఎస్ఐ తెలిపారు.

# నేలకొరిగిన ఉద్యమ శిఖరం అందే శ్రీ




**అక్షర విజేత గజ్వేల్ :** జన జాతరలో మన గీతం జయకేతనమై ఎగరాలి అని గర్జించిన ప్రజా గొంతుక రాజ్యాలకు రాజులకు రాజ్య ప్రాకారాలకు పాటను తాకట్టు పెట్టనని శపథం చేసిన ప్రజా గాయకుడు అందె శ్రీ కి గజ్వేల్ లో దళిత సంఘాల ఆధ్వర్యంలో సోమవారం నాడు అంబేద్కర్ విగ్రహం వద్ద అశ్రు నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మార్పిఎస్ రాష్ట్ర నాయకులు పొన్నాల కుమార్ మాట్లాడుతూ అందే శ్రీ భౌతికంగా వారు లేకపోయినా వారి పాట మాట రాజ్యంపై ధిక్కార స్వర పతాకమై ఎగురుతూనే ఉంటుందన్నారు. డిబిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి దాసరి ఏగొండ స్వామి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర చరిత్రలో అందే శ్రీ అనే పేరు సువర్ణాక్షరాలతో లిఖించబడుతుందన్నారు. జయ జయహే తెలంగాణ అని పాడే ప్రతి గొంతులో అందే శ్రీ చిరంజీవిగా నిలుస్తారన్నారు. దళిత సంఘాల ఐకాస రాష్ట్ర నాయకులు చిప్పల యాదగిరి మాట్లాడుతూ మాయమైపోతున్నాడమ్మా మనిషన్నవాడు అంటూ యావత్ తెలంగాణ తెలుగుజాతి ఉన్నంతకాలం ప్రజల హృదయాల్లో చెరగని స్థానం అందే శ్రీ దన్నారు. మాలమహానాడు యువజన రాష్ట్ర కార్యదర్శి నిరుడు స్వామి మాట్లాడుతూ అందే శ్రీ భౌతికంగా దూరమవ్వచుగాక కానీ తెలంగాణ ఉన్నన్నాళ్లు ప్రతి ఉదయం జయ జయహే తెలంగాణ అంటూ నీ పాటనే పాడుకుంటాం.. నీ స్ఫూర్తిని గుండెల్లో నింపుకుంటామ్నారు. డిబిఎఫ్ జిల్లా కార్యదర్శి బ్యాగరి వేణు మాట్లాడుతూ అందే శ్రీ స్వరం తెలంగాణ ప్రజల ఆలోచన రాష్ట్ర గీతం, మా హృదయాల్లో స్థిరస్థానం. అయన లేని ఈ శూన్యం, కన్నీళ్ల సముద్రమన్నారు. ఈ కార్యక్రమంలో దేవేందర్,అశోక్,బాకీ స్వామి . రమణకర్,కిశోర్,వంశీ,ఎర్రొళ్ళ గణేష్,రమేష్,పెదమాతరి గణేష్ తదితరులు పాల్గొన్నారు.

# అందెశ్రీ మరణం తెలంగాణ ప్రజలకి తీరని లోటు!

## అక్షరాన్ని ఇంధనంగా మార్చి ప్రజల్లో నిత్య చైతన్యాన్ని జ్వలింపచేసిన గొప్ప యోధుడు.!!

## మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొడకంచి సుదర్శన్ గౌడ్!!!




**అక్షర విజేత ,శివంపేట :** తెలంగాణ సాహితీ శిఖరం, ప్రజల కవి అందెశ్రీ మరణం తీవ్ర దిగ్భ్రాంతిని, ఆవేదనను కలిగించింది అని శివంపేట మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొడకంచి సుదర్శన్ గౌడ్ అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అందెశ్రీ మరణం సాహితీ లోకానికే కాదు మన అంధరికి తీరని లోటు. తెలంగాణ ఉద్యమంలో తన అక్షరాన్ని ఇంధనంగా మార్చి ప్రజల్లో నిత్య చైతన్యాన్ని జ్వలింపచేసిన గొప్ప యోధుడు, నిత్యం పేదల పక్షాన గొంతుక వినిపించిన నిస్వార్థ తెలంగాణ మట్టి మనిషి అతను అని అన్నారు. అందెశ్రీ భౌతికంగా మన మధ్య లేకపోయినా తెలంగాణ రాష్ట్ర అధికారిక గీతమైన "జయ జయహే తెలంగాణ జననీ జయకేతనం" గేయంగా నిత్యం ప్రజల గుండెల్లో నిలిచి ఉంటారు. ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుడిని ప్రార్థిస్తూ, కుటుంబ సభ్యులకు నా ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తున్నాను అని శివంపేట మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొడకంచి సుదర్శన్ గౌడ్ అన్నారు.

# జాతీయ బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ఘన సన్మానం

## చోల్లేటి భాస్కరాచారి



**అక్షర విజేత, దేవరకొండ :** దేవరకొండ పట్టణంలోని స్థానిక టీటీడీ కళ్యాణ మండపంలో డాక్టరేట్ పొందినటువంటి సామాజిక ఉద్యమకారుడు డాక్టర్ చోల్లేటి భాస్కరాచారి గత 40 సంవత్సరాలనుండి వివిధ రంగాలలో విశిష్ట సేవలు అందించినందుకు గాను అదేవిదంగా ఎల్,బాషా చౌహన్ నాయక్ గత 25 సంవత్సరాలనుండి తన సేవలను అందించినందుకు గాను అరుదైన డాక్టరేట్ అవార్డు దేవరకొండ వాసులకు దక్కడం గర్వకారణమని బీసీ సంక్షేమ సంఘం నాయకులు కొనియాడారు స్నేహితులు బంధువులు సంతోషం వ్యక్తం చేశారు బీసీ సంఘం ఆధ్వర్యంలో ఘనంగా శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు

# రాత్రిపూట నిద్రిస్తున్న వారి మెడల నుండి బంగారు ఆభరణాలు దొంగతనం చేస్తున్న ముఠాను అరెస్ట్ చేసిన అర్వపల్లి పోలీసులు






## నలుగురు నిందితుల అరెస్ట్.

## నిందితులపై ఆంధ్రప్రదేశ్ లో 3 కేసు, సూర్యాపేట జిల్లాలో 4, జనగామ జిల్లాలో 1, నల్గొండ జిల్లాలో 1 కేసు గుర్తింపు.

## నిందితుల నుండి 5 లక్షల విలువైన బంగారం 50వేల విలువైన వెండి రెండు బైకులు నాలుగు సెల్ ఫోన్లు సీజ్.

## జిల్లా ఎస్పీ నరసింహ ఐపిఎస్

**అక్షర విజేత సూర్యాపేట ప్రతినిధి :** జిల్లా పోలీస్ కార్యాలయం నందు ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశం నందు అరెస్టు వివరాలు వెల్లడించిన జిల్లా ఎస్పీ నరసింహ ఐపిఎస్ కేసు వివరాలు రాత్రి పూట ఆరుబయట నిద్రిస్తున్న వారిని లక్ష్యంగా చేసుకుని గత కొన్ని రోజులుగా సూర్యాపేట, నల్గొండ, జనగామ జిల్లాలో, ఆంధ్రప్రదేశ్ లో కొన్ని జిల్లాలో బంగారు ఆభరణాలు దొంగతనం చేస్తున్న 4 గురు నిందితులను అర్వపల్లి మండల కేంద్రంలో జిల్లా సీసీస్, అర్వపల్లి పోలీసు లు సంయుక్తంగా తనిఖీలు నిర్వహించి పట్టుబడి చేయడం జరిగినది. సీసీస్ ఇన్స్పెక్టర్, నాగారం సీఐ ఆధ్వర్యంలో కేసును చేదించడం జరిగినది. అక్టోబర్ నెల చివరి వారంలో అర్వపల్లి మండలంలో రెండు వరుస దొంగతనం కేసులు నమోదు అవ్వడం జరిగినది వీటిపై దర్యాప్తు చేస్తుండగా నమ్మదగిన సమాచారంపై ఈరోజు మధ్యాహ్నం సీసీస్ పోలీసులు, ఆర్వపల్లి ఆధ్వర్యంలో అర్వపల్లి మండల కేంద్రంలోని జంక్షన్ వద్ద తనిఖీలు నిర్వహిస్తుండగా రెండు ద్విచక్ర వాహనాలపై అనుమానాస్పదంగా వస్తున్న వ్యక్తులను ఆపి విచారించగా నలుగురు వ్యక్తులు ఆంధ్ర ప్రదేశ్ జిల్లాకు చెందిన వారిగా గుర్తించడం జరిగినది. వీరి వద్ద తనిఖీలు చేయగా రూ.5 లక్షల విలువైన 4.25 తులాల బంగారము, రూ.50 వేల విలువైన వెండి లభించింది, వీరు ప్రయాణిస్తున్న రెండు వాహనాలు , ఉపయోగిస్తున్న నాలుగు మొబైల్స్ ను స్వాధీనం చేసుకోవడం జరిగింది. విచారించగా గత నెలలో అర్వపల్లి, నాగారం, తుంగతుర్తి,శాలిగౌరారం పోలీస్ స్టేషన్ల పరిధిలో రాత్రిపూట దొంగతనాలు చేసినట్లు ఒప్పుకున్నారు అలాగే ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం లో మరో మూడు దొంగతనాలు చేసినట్లు ఒప్పుకున్నారు. రాత్రిపూట తలుపులు తీసిన నిద్రిస్తున్న ఇంట్లో, ఆరు బయట నిద్రిస్తున్న వారిని టార్గెట్గా చేసుకొని వారి మెడలో ఉన్న బంగారు ఆభరణాలు మరియు ఇంట్లో వస్తువులు దొంగలించడం వీరి యొక్క దొంగతనం శైలి.

**నిందితులు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం చెందినవారు.**

1 - ఓలేటి మహాలక్షాల రావు మహా వయసు 23 సంవత్సరాలు వృత్తి కూలీ ఎదురులంక పోలవరం మండలం బిఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా.

2 - గద్దెడ సురేంద్ర వయసు 25 సంవత్సరాలు చిన్న మల్ల విలేజ్, పెనుగొండ మండలం, వెస్ట్ గోదావరి డిస్ట్రిక్ట్.

3 - అల్లేటి రాజేష్ వయసు 26 సంవత్సరాలు వృత్తి కూలీ వీరభద్రపురం గ్రామం తణుకు మండలం వెస్ట్ గోదావరి జిల్లా.

4 - వెంద్ర రాఘవేంద్రరావు వయసు 37 సంవత్సరాలు వృత్తి డ్రైవర్ వేదులూరు గ్రామం, వెస్ట్ గోదావరి జిల్లా.

ఈ నలుగురు నిందితులు రాత్రిపూట నిద్రిస్తున్న వారిని టార్గెట్ గా చేసుకొని ఆభరణాల దొంగతనాలకు పాల్పడ్డారు. ఈ నిందితులు తొమ్మిది కేసుల్లో దొంగతనాలు గుర్తించడం జరిగింది.

**నిందితుల గత నేరచరిత్ర**

1 నిందితుడు పై 37 కేసులు ఉన్నట్లు ఇతడు కాకినాడ జైలు నుండి తప్పించుకున్నట్లు సమాచారం ఉన్నది. ఏ 2 నిందితుడు పై 16 కేసులు గుర్తించాము. ఏ 3 నిందితుడిపై ఏడు కేసులు గుర్తించడం జరిగింది, ఏ 4 నిందితుడిపై కేసులను పరిశీలిస్తున్నాము.

ఈ ముఠాను పట్టుకోవడంలో విశేషంగా పనిచేసిన సి సి ఎస్ సి ఐ, సిసిఎస్ ఎస్ఐ,సిసిఎస్ స్టాఫ్, సిఏ నాగారం, ఎస్సై అర్వపల్లి మరియు సిబ్బందిని మెచ్చుకోవడం జరిగింది. ఈ కేసు విషయంలో ప్రతిభ కనబరిచిన సిబ్బందికి రివార్డులు అందజేయడం జరుగుతుంది. ఈ కార్యక్రమంలో డీస్పీ ప్రసన్న కుమార్, సీఐ నాగేశ్వరరావు, సీసీస్ హరికృష్ణ, అర్వపల్లి ఎస్సై సైదులు, సిబ్బంది ఉన్నారు.

# అందెశ్రీ మరణం సాహితీ లోకానికి తీరనిలోటు

## సబ్బుబిళ్ళ మీద చిత్రం చిత్రించి నివాళులు అర్పించారు

## భక్తిరత్న, కళారత్న, సేవారత్న, అవార్డు గ్రహీత రామకోటి రామరాజు




**అక్షర విజేత గజ్వేల్ :** అందెశ్రీ మరణం సాహితీ లోకానికి తీరానిలోటు అని సబ్బుబిళ్ళ మీద అందెశ్రీ అద్భుత చిత్రాన్ని చిత్రించి ఘన నివాళిలు అర్పించారు. సిద్దిపేట జిల్లా గజ్వేల్ పట్టణానికి చెందిన జాతీయ అవార్డు గ్రహీత, శ్రీరామకోటి భక్త సమాజం. సంస్థ వ్యవస్థాపక అధ్యక్షులు రామకోటి రామరాజు. ఈ సందర్భంగా మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రము, సిద్దిపేటలో జన్మించారు. అసలు పేరు అందె ఎల్లయ్యను అందెశ్రీ గా కలం పేరుగా మార్చుకుని మాయమవుతున్నాడమ్మా మనిషన్నవాడు అంటూ నేటి సమాజంలో అదృశ్యమౌతున్న మానవత్వపు దుస్థితిని కళ్ళకు కట్టినట్లు తన గేయ రచన ద్వారా విన్పించారన్నారు. తెలుగు సాహితీ లోకాన్ని అనాథను చేసి తిరిగిరాని లోకానికి తరలి వెళ్లిన అందెశ్రీ కి అశృనివాళులు అర్పించారు. తెలంగాణ సాహితీ శిఖరం, ప్రజల కవి అందెశ్రీ మరణం తీవ్ర దిగ్భ్రాంతిని ఆవేదనను కలిగించిందన్నారు. తెలంగాణ ఉద్యమంలో తన అక్షరాన్ని ఇంధనంగా మార్చి ప్రజల్లో నిత్య చైతన్యాన్ని జ్వలింపచేసిన గొప్ప యోధుడు అందెశ్రీ సేవలను కొనియాడారు.

# ఉప్పల్ డివిజన్ సమగ్ర అభివృద్ధికి అన్ని విధాలుగా కృషి- మందుమూల పరమేశ్వర్ రెడ్డి

## న్యూ విజయపురి కాలనీలో రూ.కోటి 80 లక్షలతోజరుగుతున్న సీసీ రోడ్డు నిర్మాణ పనులు..

## పనులను పరిశీలించిన కార్పొరేటర్ మందుముల రజితపరమేశ్వర్ రెడ్డి..




**అక్షర విజేత, ఉప్పల్ :** మేడ్చల్ జిల్లా ఉప్పల్ మండలం ఉప్పల్ డివిజన్ సమగ్ర అభివృద్ధికి కృషి చేస్తున్నట్టుగా కార్పొరేటర్ మందుముల రజితపరమేశ్వర్ రెడ్డి పేర్కొన్నారు. ఉప్పల్ డివిజన్ న్యూ విజయపురి కాలనీ లో రూ.కోటి 83 లక్షల నిధులతో చేపట్టిన సీసీ రోడ్డు నిర్మాణ పనులను సోమవారం కార్పొరేటర్ రజితాపరమేశ్వర్ రెడ్డి పరిశీలించారు. న్యూ విజయపురి కాలనీలో తొందరలోనే కొత్త మంచినీటి పైపు లైన్లు ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించారు డివిజన్ లోని అన్ని కాలనీలలో సీసీ రోడ్లు, డ్రైనేజీలను నిర్మాణాలను చేస్తున్నట్టుగా ఈ సందర్భంగా రజిత పరమేశ్వర్ రెడ్డి చెప్పారు. ఉప్పల్ డివిజన్ ను సమస్యలు లేని డివిజన్ గా, ఆదర్శ డివిజన్ గా తీర్చి దిద్దుతున్నట్టుగా తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఈ రాజ్ కుమార్ ,కాలనీ అధ్యక్షులు వెంకటేశ్ ,తెల్కల మోహన్ రెడ్డి,నాగి రెడ్డి ,పబ్బు నర్సింహ,సల్ల ప్రభాకర్ రెడ్డి,వర్కాల మదన్ గౌడ్,పాపయ్య,శంకరయ్య,పూస సతీష్,భాస్కర్,దానయ్య,నర్సింహ కురుమ,వెంకటేశ్వర రావు,పద్మ సుమిత్ర సావిత్రి అండాలు తదితరులు పాల్గొన్నారు.

# అజరామరుడు.. ప్రజాకవి అందెశ్రీ

## అందెశ్రీ మరణం సమాజానికి తీరనిలోటు డాక్టర్ రామ్మూర్తి యాదవ్.

## ఆనాడు డాక్టర్ రామ్మూర్తి యాదవ్ ని ప్రశంసించిన అందెశ్రీ.



**అక్షర విజేత సూర్యాపేట ప్రతినిధి :** తెలంగాణ రాష్ట్ర సాధనలో అవిరళ కృషి చేసిన తెలంగాణ ఉద్యమ వాగ్గేయకారుడు తెలంగాణ రాష్ట్ర గేయంతో పాటు ఎన్నో పోరాట, ఉద్యమ గేయాలను రచించి ప్రజలను పోరాటానికి సిద్ధం చేసిన అందెశ్రీ(అందె యల్లయ్య) మరణం తెలంగాణ సాహితీ, కళా సాంస్కృతిక రంగానికి వారి కుటుంబానికి తీరని లోటని ప్రముఖ వైద్యులు డాక్టర్ రామ్మూర్తి యాదవ్ అన్నారు. సూర్యాపేట జిల్లాకేంద్రంలోని ఓ సభలో డాక్టర్ రామ్మూర్తి యాదవ్ మాట్లాడిన విధానం, సమాజానికి స్ఫూర్తిని ఇచ్చేవిధంగా ఉందని ఆనాడు అందెశ్రీ తనను ప్రశంసించారని ఈ సందర్భంగా గుర్తుచేసుకున్నారు. వైద్య వృత్తితో పాటు సామాజిక సేవారంగంలో కూడా రాణించాలని తనను సూచించినట్లు తెలిపారు. అందెశ్రీ మరణం సమాజానికి తీరనిలోటని ఆయన ఆశయ సాధనకు ప్రతిఒక్కరూ కృషిచేయాలని కోరుతూ.. వారికి సంతాపం తెలుపుతూ.. కుటుంబసభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు.

# లోక కవికి సుధా బ్యాంక్ పాలకవర్గం కవులఘన నివాళి




**అక్షర విజేత సూర్యాపేట ప్రతినిధి :** తెలంగాణ రాష్ట్రీయ గీత కర్త, లోక కవి. అందే శ్రీ ఆకస్మిక మరణం పట్ల సుధా బ్యాంక్ పాలకవర్గం సుధా బ్యాంక్ భవనాలు ఏర్పాటు చేసిన సంతాప సభలో ఘనంగా నివాళి అర్పించింది. వీరితోపాటు సూర్యాపేట పట్టడానికి చెందిన కవులు అందెశ్రీ స్నేహితులు ఈ సభలో పాల్గొని తమ సంతాపాన్ని వ్యక్తపరిచారు. స్వర్గీయ అందేశ్రీతో తమకు గల అనుబంధాన్ని వారు రాసిన వేలాది పాటల్ని నెమరు వేసుకున్నారు. ప్రముఖ సాహితీవేత్త పెద్దిరెడ్డి గణేష్ మాట్లాడుతూ. గత మాసంలోనే సూర్యాపేట వచ్చి తిరిగి మళ్లీ వస్తానని మాట ఇచ్చారు కానీ మాట నిలబెట్టుకోలేదు అని చెప్పారు. ఇటువంటి ప్రజాకవి నూటి కో కోటికో ఆయా కాలాల్లో పుడతారని, మన కాలంలో పుట్టిన మహాకవి అందెశ్రీ అని చెప్పారు. ఈ కార్యక్రమంలో సుధాకర్ చైర్మన్ మీలా మహదేవ్, వైస్ చైర్మన్ కక్కిరేణి చంద్రశేఖర్, బ్యాంక్ డైరెక్టర్లు ,తోట శ్యాం ప్రసాద్, పటేల్ నరసింహారెడ్డి, ఏపూరి శ్రవణ్ కుమార్, అప్పం శ్రీనివాస్ ,డాక్టర్ మీలా సందీప్, కవులు శీల అవిలేను, వీరాచారి మనం వికాస వేదిక సభ్యులు గెల్లీ అంజన్ ప్రసాద్. చిట్టి పాక వీరయ్య బ్యాంకు సిబ్బంది తదితరులు పాల్గొని నివాళులర్పించారు.

# యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలి

## మన ఊరు మన బాధ్యత పోస్టర్ ఆవిష్కరించిన సీఐ సదన్ కుమార్



**అక్షర విజేత: చిగురుమామిడి:** కరీంనగర్ జిల్లా చిగురుమామిడి పోలీస్ స్టేషన్ ల్లో తిమ్మాపూర్ సిఐ గడ్డం సదన్ కుమార్,ఎస్.ఐ రేణికుంట సాయికృష్ణ ఆధ్వర్యంలో పోలీస్ సిబ్బందితోపాటు ప్రజలతో కలిసి గంజాయి,మత్తు పదార్థాలు నిర్మూలించడంలో మన ఊరు మన బాధ్యత అనే గోడపత్రికలను ఆవిష్కరించారు. అనంతరం సీఐ సదన్ కుమార్ మాట్లాడుతూ దేశ భవిష్యత్‌ను నిర్ణయించే యువత మత్తు పదార్థాల బారినపడకుండా ఉండేందుకు సరఫరాదారులు,ఉత్పత్తిదారులపై ఉక్కుపాదం మోపే దిశగా ముందుకు వెళ్తున్నమన్నారు. గంజాయి లాంటి మత్తు పదార్థాలను సేవించిన అమ్మిన,రవాణా చేసిన,సాగుచేసిన,ఆన్లైన్ బెట్టింగ్ ఆడిన, ఇతరులతో ఆడించిన తమ దృష్టికి తీసుకురావాలని,వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని చెప్పారు. మండలంలోనీ అన్ని గ్రామాలకు విలేజ్ పోలీస్ ఆఫీసర్ లను కేటాయించామని గ్రామంలో జరిగే కదలికలపై వారికి తగు సమాచారం అందిస్తూ సామాజిక బాధ్యతను నెరవేర్చాలన్నారు. మత్తు పదార్థాల బారిన పడి తమ విలువైన జీవితాలను నాశనం చేసుకోవద్దని యువతను సీఐ కోరారు. యువత మత్తు పదార్థాల బారిన పడకుండా కాపాడుకోవాల్సిన బాధ్యత గ్రామ ప్రజలందరిపై ఉందన్నారు ప్రజలకు మత్తు పదార్థాలు సేవించిన వారిని వారి యూరిన్ ను టెస్ట్ చేసి నిమిషాల్లో పట్టుకుంటామని, ఎవరు తప్పించుకోలేరని సిఐ హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఏఎస్ఐ తిరుపతి,పోలీస్ సిబ్బంది, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# ఘనం గా అనంతపేట భీమన్న జాతర




**అక్షరవిజేత మామడ:** మండలంలోని అనంతపేట గ్రామంలో సోమవారం భీమన్న జాతర నిర్వహించారు. రెండు రోజుల పాటు నిర్వహించిన ఉత్సవాల్లో భాగంగా ఆదివారం భీమన్న గజాలను పొన్కల్ గోదావరి నదికి గంగ స్నానానికి ఘనంగా సాగనంపారు. ముందుగా ఆలయంలోని గజాలను గ్రామంలో బాజాభజంత్రీల మధ్య ఊరేగింపు నిర్వహించిన అనంతరం గంగస్నానానికి తరలించారు. సోమవారం రోజున గ్రామస్తులు ఘనం గా జాతర నిర్వహించారు. ఉత్సవం లో భాగంగా బండారు బసంతం నిర్వహించి అగ్నిగుండం ఏర్పాటు చేశారు.

# కత్తిపోట్ల కలకలం



**అక్షర విజేత నర్సింహులపేట :** కత్తితో ఓ వ్యక్తిని పొడుస్తుండగా అడ్డుకోబోయిన తల్లిని కూడా పొడిచి కలకలం సృష్టించిన సంఘటన మహబూబాబాద్ జిల్లా నర్సింహులపేట మండలం కొమ్ములవంచ గ్రామంలో సోమవారం సాయంత్రం చోటుచేసుకుంది.స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం మండలంలోని కొమ్ములవంచ గ్రామానికి చెందిన బూరుగడ్డ రవి అదే గ్రామానికి చెందిన పారునంది అర్జున్ లకు పాత కక్షలతో జరిగిన ఘర్షణలో కొట్టుకున్నారు.ఈ క్రమంలో రవి కత్తి తీసుకువచ్చి అర్జున్ ను పొడుస్తుండగా అడ్డుకోబోయిన తల్లి సునీతను కూడా చేయి దగ్గరకత్తి తో పొడిచాడు.దీంతో తీవ్ర గాయాలయ్యాయి.బాధితులు తల్లి,కొడుకు ఇరువురు తప్పించుకుని నర్సింహులపేట పోలీస్ స్టేషన్ కు ఫిర్యాదుకు వచ్చారు.స్థానిక ఎస్ఐ సురేష్ వెంటనే అంబులెన్స్ పిలిపించి జిల్లా ఏరియా ఆసుపత్రికి తరలించారు.ఘర్షణ చోటు చేసుకోవడానికి పాత కక్షలే కారణమని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు.

# అందే శ్రీ చిత్ర పటానికి నివాళులు



**అక్షర విజేత:రఘునాథపల్లి :** ప్రజా గాయకుడు రచయిత అందెశ్రీ సోమవారం గుండెపోటుతో మరణించగా మండల చెందిన కవులు ఉద్యమ కళాకారులు గాయకులు ఆధ్వర్యంలో అండర్పాస్ వద్ద అందెశ్రీ చిత్రపటానికి నివాళులు అర్పించారు. ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర ఉద్యమంలో సంస్కృతిక ఉద్యమ పాటలను గుర్తు చేసుకున్నారు. సామాజిక గేయాలు ఉద్యమ గేయాలు ప్రకృతి గేయాలు సినిమా గేయాల రాయడం లో అందెశ్రీ కి ఎవరు సాటిలేరని అన్నారు. అనంతరం లాలపేట లోని ప్రొఫెసర్ జయశంకర్ గ్రౌండ్లో తన పార్థివ దేహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. తన పాటలు సమాజాన్ని మార్పు లో తెలంగాణ రాష్ట్రం సిద్ధించడం లో ప్రముఖ పాత్రను పోషించాయని గుర్తుచేశారు. ఈ కార్యక్రమంలో వెల్ది మాజీ సర్పంచ్ కొయ్యడ మల్లేష్ మాదిగ, కల్పకూరీ హరినాథ్, జాతీయ మాల మహానాడు అఫ్ ఇండియా జనగామ జిల్లా కార్యదర్శి రాసమల్ల మల్లేష్,జీడికంటి శ్రీనివాస్, నీలం భాస్కర్,గొంగళ్ళ కుమార్, సింగపురం అఖిల్, మాటూరి శివ తదితరులు పాల్గొన్నారు.

# సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ చేసిన ఎమ్మెల్యే ధన్ పాల్





**అక్షర విజేత, నిజామాబాద్ ప్రతినిధి :** వివిధ కారణాలతో అనారోగ్యంతో బాధపడి చికిత్స చేసుకున్న బాధితులకు సీఎంఆర్ఎఫ్ చెక్కులను అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్యనారాయణ పంపిణీ చేశారు. సోమవారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో నిర్వహించిన సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ సీఎం సహాయ నిధి ద్వారా 100 మందికి 26,49,000 రూపాయల విలువ గల చెక్కులను ఎమ్మెల్యే అందజేశారు. ఈ సందర్భంగా ధన్ పాల్ మాట్లాడుతూ ప్రజా సమస్యలు పరిష్కరించడానికి, అత్యవసర ఆరోగ్య అవసరాలకు సీఎం సహాయ నిధి పేద, మధ్యతరగతి ప్రజలకు ఆర్థిక భరోసా లభిస్తుందని అన్నారు. తన నియోజకవర్గంలో ఎవరైనా ఆర్థికంగా ఇబ్బంది పడుతూ వైద్యం పొందలేని పరిస్థితిలో ఉంటే, వారికి ఈ పథకం ద్వారా ఆదుకోవడం తన బాధ్యతగా భావిస్తున్నాట్లు తెలిపారు.ఇప్పటి వరకు అనేకమందికి సీఎంఆర్ఎఫ్ నిధులు మంజూరు చేయించామని, అర్హులైన ప్రతిఒక్కరికీ సహాయం అందేలా ప్రయత్నిస్తామని ఆయన తెలిపారు.సీఎంఆర్ఎఫ్ దరఖాస్తుల విషయంలో ఎటువంటి జాప్యం లేకుండా ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం నుండి అప్లయ్ చేసుకున్న ప్రతి లబ్ధిదారుని దరఖాస్తులను సెక్రటరేట్ కి పంపించడం జరుగుతుందన్నారు. ఇళ్లు లేని నిరుపేదలకు ఇందిరమ్మ ఇండ్లు వచ్చే విధంగా నియోజకవర్గ ప్రజల కోసం కృషి చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి నాగల్లో లక్ష్మి నారాయణ, మాజి కార్పొరేటర్లు న్యాలం రాజు , పంచ రెడ్డి శ్రీధర్, మాస్టర్ శంకర్, కృష్ణ, బట్టు రాఘవేంద్ర , కిషోర్, ముత్యాలు, మఠం పవన్, బట్టికిరి ఆనంద్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# కొయ్యడ ఉదయ్ కుమార్ ను సన్మానించిన సింగరేణి సిఎండి బలరాం నాయక్ ఐఆర్ఎస్



**అక్షర విజేత:రఘునాథపల్లి :** మండల కేంద్రానికి చెందిన కాంగ్రెస్ సీనియర్ నాయకుడు కొయ్యడ లక్ష్మీ ప్రభాకర్ పెద్ద కుమారుడు కొయ్యడ ఉదయ్ కుమార్ సింగరేణిలో పర్సనల్ మేనేజర్ గా ఉద్యోగం చేస్తూ ఇటీవల వెలువడిన గ్రూప్ 1 ఫలితాలలో గ్రేడ్-2 మున్సిపల్ కమిషనర్ గా ఉద్యోగం సాధించగా సోమవారం సింగరేణి సిఎండి బలరాం నాయక్ ఐఆర్ఎస్ కొయ్యడ ఉదయ్ కుమార్ ను, తన తమ్ముడు కొయ్యడ ప్రణయ్ కుమార్ ఐఏఎస్ నారాయణపేట అసిస్టెంట్ కలెక్టర్ ఇరువురిని హైదరాబాదులోని ఎస్ సి సి ఎల్ హెడ్ ఆఫీస్ లో సన్మానించి అభినందనలు తెలియజేయండం జరిగింది

# ఎంబీబీఎస్ సాధించిన విద్యార్థి కొమ్ము వైష్ణవి కి అభినందనలు



**అక్షర విజేత తెలకపల్లి :** తెలకపల్లిమండల కేంద్రం కేకే రెడ్డి ఉన్నత పాఠశాల విద్యార్థిని కొమ్ము వైష్ణవి ఎంబీబీఎస్ సీటు సాధించింది, 2021 -22 సంవత్సరానికి 10వ తరగతి చదివిన పాఠశాల విద్యార్థిని అనంతరం హైదరాబాదులోని ఒక ప్రైవేట్ కళాశాలలో ఇంటర్మీడియట్ చదివింది, తర్వాత నిర్వహించిన నీటి పరీక్షలో ఉత్తీర్ణత సాధించిన వైష్ణవి సిద్దిపేట సురభి మెడికల్ కాలేజీలో ఎంబిబిఎస్ సీట్ సంపాదించింది, మండల కేంద్రానికి చెందిన కొమ్ము ఈశ్వర్ కూతురైన వైష్ణవి కష్టపడి చదివి ఎంబీబీఎస్ సీటు సంపాదించడం పట్ల పాఠశాల ప్రిన్సిపల్ కార్తీక్ కుమార్ రెడ్డి, సిబ్బంది, గ్రామస్తులు తదితరులు అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా వైష్ణవి మాట్లాడుతూ ఎంబీబీఎస్ కోర్సు పూర్తి చేసి అనంతరం డాక్టర్ గా స్థిరపడి పేద ప్రజలకు తన వంతు వైద్య సేవలు అందించాలని లక్ష్యంగా పెట్టుకున్నట్టు ఆమె తెలిపారు.

# నాగారం మున్సిపాలిటీలో మహిళా పారిశుధ్య కార్మికుల గౌరవం కాపాడండి




## పబ్లిక్ మూత్రశాలలను తక్షణమే ప్రజల వినియోగం కోసం తెరవాలిలి




తాళాలు వేసివున్న దృశ్యం....




శిధిలావస్థకు చేరుకున్నది అనేదానికి సాక్ష్యం



అక్కడ చెత్త చెదారం నిండి పోయిన పరిస్థితి....

**అక్షర విజేత,కీసర నాగారం :** మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా కీసర మండలం నాగారం మున్సిపాలిటీలో పెద్ద కప్పు దగ్గర నిర్మించిన పబ్లిక్ మూత్రశాలలు దాదాపు 5 నుండి 6 నెలల క్రితమే పూర్తయినప్పటికీఇప్పటి వరకు ప్రజల వినియోగం కోసం అందుబాటులోకి రాలేదు.ఇది అత్యంత దురదృష్టకరమైన మరియు ప్రజలతో పాటు పారిశుధ్య మహిళా కార్మికుల పట్ల అన్యాయమైన పరిస్థితి.రోజు మొత్తం శ్రమించే మహిళా కార్మికులు ఎక్కడికి వెళ్లాలో తెలియక ఇబ్బందులుపడుతున్నారు.పలుమార్లు ఈ సమస్యను అధికారుల దృష్టికి తీసుకెళ్లినప్పటికీ ఇప్పటి వరకు చర్యలు లేవు.నాగారం మున్సిపాలిటీలోని అన్ని వార్డుల్లో పెద్ద కప్పు వద్ద సహా నిర్మించిన పబ్లిక్ మూత్రశాలలను తక్షణమే ప్రజలకు అందుబాటులోకి తేవాలి.ఇది కేవలం సౌకర్యం కాదు ఇది మహిళల గౌరవం మరియు మానవ హక్కుల ప్రశ్న.పట్టణ అభివృద్ధి కేవలం భవనాల నిర్మాణంతో కాకుండా, ప్రజల ప్రాథమిక అవసరాలు తీర్చడంలో ఉంది.మున్సిపల్ కమిషనర్ వెంటనే స్పందించి ఈ సమస్యను పరిష్కరించాలని తెలంగాణ రాజ్యాధికార పార్టీ తరపున మేము గట్టిగా డిమాండ్ చేస్తున్నాము.తెలంగాణ రాజ్యాధికార పార్టీ. నాగారం మున్సిపాలిటీ

# ఎఫ్‌డీలను ముందుగా తీసుకుంటే ఇంత నష్టమా బ్యాంకులు విధించే చార్జీలు ఇవే

సురక్షితమైన, లాభదాయకమైన పెట్టుబడి మార్గాలలో ఫిక్స్ డ్ డిపాజిట్లు (ఎఫ్ డీలు) ముందు వరుసలో ఉంటాయి. వివిధ బ్యాంకులు అందించే ఎఫ్ డీ పథకాలను అందరూ విశ్వసిస్తారు. గ్రామీణుల నుంచి నగర ప్రజల వరకూ వీటిలో డబ్బులను పెట్టుబడి పెడతారు. పిల్లల పుట్టగానే వారి మీద డిపాజిట్ చేస్తారు. వారు పెరిగి పెద్దవారైన తర్వాత చదువులు, పెళ్లిళ్ల కోసం ఆ డబ్బును వినియోగిస్తారు. మన సమాజంలో ఎఫ్ డీలకు అంతటి ప్రాధాన్యం ఉంది. నిర్ణీత సమయానికి వడ్డీతో కలిసి పెట్టుబడిని తిరిగి తీసుకునే అవకాశం ఉండటం, మార్కెట్ ఒడిదొడుకులతో సంబంధం లేకపోవడమే ఎఫ్ డీల మనుగడకు ప్రధాన కారణం. అయితే నిర్ణీత కాలవ్యవధి కంటే ముందుగానే ఎఫ్ డీలో డబ్బులు తీసుకుంటే ఏమవుతుంది. బ్యాంకులు ఏమైనా చార్జీలు వసూలు చేస్తాయా అనే విషయాన్ని తెలుసుకుందాం. ప్రభుత్వ, ప్రైవేటు రంగానికి చెందిన అన్ని బ్యాంకుల్లో ఎఫ్ డీ పథకాలు అమలవుతున్నాయి. ఖాతాదారులను ఆకట్టుకునేందుకు ఆయా బ్యాంకులు తమ నిబంధనల మేరకు వడ్డీరేట్లను అమలు చేస్తాయి. ఇది బ్యాంకుల వారీగా మారుతుంది. సాధారణ ఖాతాదారులకు, సీనియర్ సిటిజన్లకు, సూపర్ సీనియర్ సిటిజన్లకు వేర్వేరు వడ్డీరేట్లు అమలవుతాయి. కాబట్టి సురక్షితమైన, నమ్మకమైన, వడ్డీ ఎక్కువ ఇచ్చే బ్యాంకును ఎంపిక చేసుకుని డబ్బులను డిపాజిట్ చేయాలి. ఎఫ్ డీకి నిర్ణీత కాలవ్యవధి ముగిసిన తర్వాత వడ్డీతో కలిసి అసలును చేతికిచ్చేస్తారు. కానీ అత్యవసర పరిస్థితులు, అవసరాలు తదితర వాటి కోసం ముందుగానే ఎఫ్ డీని రద్దు చేయాలనుకుంటే బ్యాంకులు వసూలు చేసే చార్జీలు ఈ కింద తెలిపిన విధంగా ఉంటాయి. మెచ్యురిటీ తేదీ కన్నా ముందుగానే ఎఫ్ డీని రద్దు చేసుకుంటే దాన్ని ముందస్తు ఉపసంహరణ అంటారు. దీనికి బ్యాంకులు సాధారణంగా పెనాల్టీని విధిస్తాయి. ఇది చివరి వడ్డీ చెల్లింపు నుంచి కట్ చేస్తాయి. లేకపోతే పెట్టుబడిని తిరిగి ఇచ్చేటప్పుడు తీసి వేస్తాయి. స్టేట్ బ్యాంకు ఆఫ్ ఇండియా లో ఎఫ్



డీలను ముందస్తుగా ఉపసంహరించుకుంటే రూ.5 లక్షల లోపు డిపాజిట్లపై 0.50 శాతం పెనాల్టీ విధిస్తారు. అంతకంటే ఎక్కువ డిపాజిట్లపై ఒక శాతం వసూలు చేస్తారు. ఇక ఏడు రోజుల లోపు ఉపసంహరించుకున్న డిపాజిట్లపై వడ్డీ చెల్లించరు. ప్రముఖ ప్రైవేటు బ్యాంకు అయిన హెచ్ డీఎఫ్ సీలో ఎఫ్ డీల ఉపసంహరణపై పెనాల్టీ ఒక శాతం కన్నా తక్కువగా ఉంటుంది. ఆ సొమ్ము బ్యాంకులో ఉన్న కాలం ఆధారంగా ఎంత చార్జీ వసూలు చేయాలో నిర్ణయం తీసుకుంటారు. పంజాబ్ నేషనల్ బ్యాంకులో ఒక శాతం జరిమానా విధిస్తారు. చెల్లించాల్సిన వడ్డీ రేటు మైనస్ ఒక శాతం జరిమానాలో ఏది తక్కువైతే అది అమలు చేస్తారు. ఐసీఐసీఐ బ్యాంకులో ఎఫ్ డీల అకాల ఉపసంహరణకు 0.50 నుంచి ఒక శాతం చార్జీ వసూలు చేస్తారు. బ్యాంకులో ఉన్న డిపాజిట్ కాలవ్యవధిని బట్టి దాన్ని నిర్ణయిస్తారు. బ్యాంకు ఆఫ్ ఇండియాలో ఎఫ్ డీలను 12 నెలల తర్వాత ఉపసంహరించుకుంటే ఎలాంటి జరిమానా ఉండదు. అంతకంటే ముందుగా రద్దు చేసుకుంటే 0.50 శాతం వసూలు చేస్తారు. కెనరా బ్యాంకులో డిపాజిట్ మొత్తం, ఉపసంహరణ కాలవ్యవధిని బట్టి 0.50 నుంచి ఒక శాతం చార్జీ కట్టించుకుంటారు. ఎస్ బ్యాంకులో అకాల ఉప సంహరణకు ఒక శాతం పెనాల్టీ విధిస్తారు. డిపాజిట్ సమయంలో వర్తించే వడ్డీరేటు, పెనాల్టీలో ఏది తక్కువ ఉంటే అది అమలు చేస్తారు.

# రూ.14.99 లక్షల కారు కేవలం రూ.5.35 లక్షలకే ఆఫర్ మిస్ చేసుకుంటే అంతే



కారు కొనుగోలు చేయాలనే ఆశ అందరికి ఉంటుంది. అది అందరికి సాధ్యం కాకపోవచ్చు. కానీ సామాన్యుడి కల నెరవేరాలంటే అది సెకండ్ హ్యాండ్ కేటగిరిలో సాధ్యమవుతుంది. తక్కువ ధరల్లో అద్భుతమైన కార్లు సొంతం చేసుకోవచ్చు. ఇక్కడ రూ.14.99 లక్షల కారును కేవలం రూ.5.35 లక్షలకే సొంతం చేసుకోవచ్చు.. హ్యుందాయ్ కి చెందిన ప్రసిద్ధ హ్యుందాయ్ క్రెటాను ఇష్టపడనివారంటూ ఉండరు. మీరు కూడా ఈ %ాఖు౦%ని కొనుగోలు చేయాలనుకుంటే, మీ బడ్జెట్ రూ. 7 లక్షల వరకు మాత్రమే ఉంటే, ఆందోళన చెందాల్సిన అవసరం లేదు. మీరు ఈ కారును రూ. 7 లక్షల కంటే తక్కువ ధరకు ఎలా కొనుగోలు చేయవచ్చు. ఆన్‌లైన్‌లో చాలా ప్లాట్‌ఫారమ్‌లు ఉన్నాయి. ఇక్కడ ఉపయోగించిన కార్లను చాలా తక్కువ ధరలకు అంటే సెకండ్ హ్యాండ్‌లో మంచి కండీషన్ ఉన్న కార్లను కొనుగోలు చేయవచ్చు. డ్రూమ్, స్పిన్నీ, కార్స్24 వంటి ఆన్‌లైన్ ప్లాట్‌ఫారమ్‌లలో క్రెటా ఎంత ధరకు విక్రయించబడుతుందో తెలుసుకుందాం.

**హ్యుందాయ్ క్రెటా ఏ మోడల్?**

ఈ సెకండ్ హ్యాండ్ కారు 2017 మోడల్ కేవలం రూ.5 లక్షల 35 వేలకే అమ్ముడవుతున్నట్లు సమాచారం. డీజిల్ ఇంధన ఎంపికలో అందుబాటులో ఉన్న ఈ వాహనం సెక్టార్ 16 నోయిడా ప్రాంతంలో అందుబాటులో ఉంది. ఇది లో జాబితా చేయబడి ఉంది. మీరు ఈ డీజిల్ కారును ఢిల్లీ రిజిస్ట్రేషన్‌తో 10 సంవత్సరాల పాటు నడపవచ్చు, ఈ సందర్భంలో మీరు ఈ కారును 2027 వరకు నడపవచ్చు. ఈ కారుకు ఫస్ట్ ఓనర్ విక్రయిస్తున్నట్లు జాబితా ఉంది. ఈ కారు 70 వేల కిలోమీటర్లు నడిచింది. కొత్త క్రెటా డీజిల్ వేరియంట్ ధర రూ. 14,99,990 (ఎక్స్-షోరూమ్) ఉంది.ఈ సందర్భంగా మీరు కేవలం సగానికంటే తక్కువ ధరల్లో కొనుగోలు చేయవచ్చు. 24 సమాచారం ప్రకారం, సెకండ్ హ్యాండ్ హ్యుందాయ్ క్రెటా 2016 పెట్రోల్ వేరియంట్ రూ.6 లక్షల 15 వేలకు అందుబాటులో ఉంది. ఢిల్లీలోని రోహిణి ప్రాంతంలో అందుబాటులో ఉన్న ఈ కారు 88,094 కిలోమీటర్లు నడిచింది. హర్యానా రిజిస్ట్రేషన్. ఈ కారును సెకండ్ ఓనర్ విక్రయిస్తున్నట్లు జాబితాలో ఉంది. 1 డ్రూమ్ వెబ్‌సైట్‌లో ఇచ్చిన సమాచారం ప్రకారం, హ్యుందాయ్ క్రెటా యొక్క 2016 డీజిల్ వేరియంట్ 6 లక్షల 15 వేల 625 రూపాయలకు అమ్ముడవుతోంది. ఈ %ాఖు౦% 90 వేల కిలోమీటర్లు నడిచింది. మీరు ఆటోమేటిక్ ట్రాన్స్మిషన్ ఎంపికలో ఈ కారును పొందుతారు.

**భారతదేశంలో హ్యుందాయ్ క్రెటా ధర:** ఈ హ్యుందాయ్ పెట్రోల్ మోడల్ ధర రూ. 10,99,900 (ఎక్స్-షోరూమ్) నుండి రూ. 20,14,900 (ఎక్స్-షోరూమ్) వరకు ఉంటుంది. మరోవైపు, డీజిల్ వేరియంట్ ధర రూ. 12,55,700 (ఎక్స్-షోరూమ్) నుండి రూ. 20,29,800 (ఎక్స్-షోరూమ్) వరకు ఉంది. ఉపయోగించిన కారును కొనుగోలు చేసే ముందు, వాహనం అన్ని డాక్యుమెంట్లను చూసుకోవడం మంచిది. కారు కండీషన్ చెక్ చేయకుండా తీసుకోకండి. అన్ని విధాలుగా నచ్చిన తర్వాతే.. అది కూడా అన్ని డాక్యుమెంట్లు సరిగ్గా ఉన్నాయని నిర్ధారించుకున్న తర్వాతే కొనుగోలు చేయండి.

# వెయ్యి రూపాయలు తగ్గిన బంగారం ధర హైదరాబాద్‌లో ఎంతో తెలుసా



పరుగులు పెట్టిన బంగారం ధరలు కాస్త ఉపశమనం కలిగిస్తున్నాయి. ఒక రోజు తగ్గితే మరో రోజు పెరుగుతున్న బంగారం ధరలు ప్రస్తుతం దిగి వస్తున్నాయి. తాజాగా నవంబర్ 26 మంగళవారం దేశీయంగా భారీగా తగ్గుముఖం పట్టింది. నిన్నటి ధరలతో పోల్చుకుంటే ఏకంగా వెయ్యి రూపాయల వరకు తగ్గింది. నిన్న ఇదే సమయానికి తులం బంగారం ధర రూ.79,630 ఉండగా, ప్రస్తుతం రూ.78,540 వద్ద కొనసాగుతోంది. అదే దాదాపుగా వెయ్యికిపైగా తగ్గిందన్నట్లు. ఈ రోజు ఉదయం 6 గంటల సమయానికి 22 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ.71,990 ఉండగా, 24 క్యారెట్ల 10 గ్రాముల ధర రూ.78,540 ఉంది. ఈ ధరలు ఉదయం 6 గంటలకు నమోదైనవి మాత్రమే. రోజులో తగ్గవచ్చు.. పెరగవచ్చు.. లేదా స్థిరంగా కొనసాగవచ్చు.

దేశంలో ప్రధాన నగరాల్లో ధరల వివరాలు...

ఢిల్లీలో 22 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ.72,140 ఉండగా, 24 క్యారెట్ల 10 గ్రాముల ధర రూ.78,690 వద్ద ఉంది.
ముంబైలో 22 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ.72,990 ఉండగా, 24 క్యారెట్ల 10 గ్రాముల ధర రూ.78,540 వద్ద ఉంది.
హైదరాబాద్‌లో 22 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ.72,990 ఉండగా, 24 క్యారెట్ల 10 గ్రాముల ధర రూ.78,540 వద్ద ఉంది.
విజయవాడలో 22 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ.72,990 ఉండగా, 24 క్యారెట్ల 10 గ్రాముల ధర రూ.78,540 వద్ద కొనసాగుతోంది.
చెన్నైలో 22 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ.72,990 ఉండగా, 24 క్యారెట్ల 10 గ్రాముల ధర రూ.78,540 వద్ద ఉంది.
బెంగళూరులో 22 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ.72,990 ఉండగా, 24 క్యారెట్ల 10 గ్రాముల ధర రూ.78,540 వద్ద ఉంది.
కోల్‌కతాలో 22 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ.72,990 ఉండగా, 24 క్యారెట్ల 10 గ్రాముల ధర రూ.78,540 వద్ద ఉంది.

# గుత్తాధిపత్యం గతచరిత్రే




ఏ మాత్రం అవకాశం దొరికినా ప్రాంతీయ పార్టీల మీద జాతీయ పార్టీలు దుమ్మెత్తి పోస్తుంటాయి. తమది సువిశాలమైన జాతీయవాదమనీ, వాటిది సంకుచిత ప్రాంతీయ వాదమనేది ప్రధానంగా ముందుకుతెచ్చే వాదన. కానీ, ఆసేతు హిమాచలం పరచుకొని ఉన్నది వైవిధ్యభరితమైన భారతం. దేశాన్ని ఒకే గాటన కట్టి పబ్బం గడుపుకోవాలన్నదే జాతీయ పార్టీల భావన. ఈ విషయంలో బీజేపీ, కాంగ్రెస్ అన్న తేడాలు ఉండవు. దొందూ దొందే. విభిన్నమైన జాతులు, భాషలు, ఆచారాలు ఉండటమనేది సమస్య కాదు. ప్రజలందరూ కలిసి మెలిసి ఉండాలనే కోరుకుంటారు. కానీ, ఒక్కో ప్రాంతం ప్రజల ఆశలు, ఆకాంక్షలు భిన్నంగా ఉంటాయి. అందులో నుంచే ప్రాంతీయ వాదం, దానికి కొనసాగింపుగా పార్టీలు ఆవిర్భవిస్తాయి. అధికారం కోసం జరిగే పోరులో ఓట్ల రూపంలో, సీట్ల రూపంలో ఆ ఆకాంక్షలే వ్యక్తమవుతాయి. తాజాగా వెలువడిన మహారాష్ట్ర, జార?ండ్ అసెంబ్లీ ఎన్నికల ఫలితాలు ప్రాంతీయ శక్తుల ప్రాముఖ్యాన్ని, అనివార్యతను చాటిచెప్పాయి. మహారాష్ట్రలో శివసేన షిండే వర్గం, ఎన్సీపీ అజిత్ పవార్ వర్గంతో పొత్తు పెట్టుకొని బీజేపీ తన ఉనికిని నిలబెట్టుకున్నది. రెండు ప్రాంతీయ పార్టీలను చీల్చి, ఆ చీలిక వర్గాలతో కలిసి పోటీచేసింది. అత్యధికంగా 149 స్థానాల్లో పోటీ చేసినప్పటికీ సొంతంగా మెజారిటీకి కొద్దిదూరంలో ఆగిపోయింది. అంటే మిత్రపక్షాలైన ప్రాంతీయ పార్టీల మీద ఆధారపడక తప్పని పరిస్థితి. 'ఏక్ హై తో సేఫ్ హై' వంటి హద్దు మీరిన ప్రచారం జరిపినప్పటికీ వేర్వేరు ప్రాంతాల్లో మిత్రపక్షాలైన ప్రాంతీయ పార్టీల ఓటు బదిలీ నుంచి లాభపడింది. కాంగ్రెస్ సీట్లు భారీగా నష్టపోతే బీజేపీ అతిపెద్ద పార్టీగా ముందుకువచ్చి పట్టు బిగించింది. ఇటు కాంగ్రెస్ చీలిక పార్టీల అవశేష వర్గాలతో కలిసి పోటీచేసినా కనీసం ప్రధాన ప్రతిపక్ష హోదాకు అవసరమైనన్ని సీట్లు కూడా దక్కించుకోలేకపోయింది. జాతీయ పార్టీలు, ప్రాంతీయ పార్టీలు గెలిచిన సీట్ల సంఖ్యను పోల్చి చూసుకుంటే అంతరం అంతంత మాత్రమేనని తెలిసిపోతుంది. జార?ండ్ ఫలితాలు ప్రాంతీయ పార్టీల ఉనికిని బలంగా చాటాయనే చెప్పాలి. రాష్ట్ర సాధనకు ఉద్యమించిన జేఎంఎం కేంద్రం వేధింపులను, బీజేపీ విష ప్రచారాన్ని తట్టుకొని నిలిచి ప్రజాక్షేత్రంలో జెండా ఎగురవేసింది. కాంగ్రెస్ అంటకాగే పార్టీ స్థాయికి దిగజారిపోయింది. కేంద్ర, రాష్ట్ర అధికార పీఠాలను జాతీయ పార్టీలు అధిరోహించాలంటే ప్రాంతీయ పార్టీల మద్దతు, అండదండలు లేకుండా సాధ్యమయ్యే రోజులు ఎప్పుడో పోయాయని ఈ ధోరణి సూచిస్తున్నది. రెండు పెద్ద పార్టీలు ఎంతగా వద్దనుకుంటున్నా ప్రాంతీయపార్టీలు మళ్లీ మళ్లీ తలెత్తుకుంటూనే ఉన్నాయి. తమ సత్తాను, అనివార్యతను చాటుకుంటున్నాయి. సమాఖ్యవాదం ప్రాముఖ్యాన్ని పదే పదే గుర్తుచేస్తూనే ఉన్నాయి. జాతీయ పార్టీలు ప్రాంతీయ ఆకాంక్షల పరిపూర్తిలో ఘోరంగా విఫలం కావడమే అందుకు ప్రధాన కారణం. ఎప్పటికైనా ప్రాంతీయ పార్టీలే దేశానికి శ్రీరామరక్ష అని చెప్పకతప్పదు.

# ఈ లక్షణాలు కనిపిస్తున్నాయా అయితే అది ఫ్యాటీ లివర్ సమస్య కావచ్చు



మన శరీరంలో లివర్ అనేక ముఖ్య విధులను నిర్వహిస్తుంది. సుమారుగా 800 జీవక్రియలు సక్రమంగా నిర్వర్తించేందుకు లివర్ అవసరం అవుతుంది. అయితే లివర్ చేసే పనుల వల్ల అందులో కొవ్వు పేరుకుపోతుంది. దీంతో ఫ్యాటీ లివర్ సమస్య వస్తుంది. దీన్ని రెండు రకాలుగా చెబుతారు. నాన్ ఆల్కహాలిక్, ఆల్కహాలిక్ అని ఫ్యాటీ లివర్ రెండు రకాలుగా ఉంటుంది. మద్యం ఎక్కువగా సేవించడం వల్ల ఆల్కహాలిక్ ఫ్యాటీ లివర్ వ్యాధి వస్తుంది. మద్యం సేవించకపోయినా తీసుకునే ఆహారాల వల్ల శరీరంలో కొవ్వు పేరుకుపోయి నాన్ ఆల్కహాలిక్ ఫ్యాటీ లివర్ వ్యాధి వస్తుంది. అయితే రెండింటిలోనూ లక్షణాలు సమానంగా కనిపిస్తాయి. వాటిని గుర్తించడం ద్వారా ఫ్యాటీ లివర్ సమస్య వచ్చిందని అర్థం చేసుకోవచ్చు.

**సైజ్ పెరుగుతుంది..**

ఫ్యాటీ లివర్ సమస్య ఉన్నవారిలో లివర్ వాపులకు గురవుతుంది. దీంతో లివర్ సైజు పెరుగుతుంది. లివర్ ఉన్న చోట చర్మం ఉబ్బెత్తుగా మారుతుంది. దీన్ని అందరూ గుర్తించలేకపోవచ్చు. కానీ లివర్ ఉన్న భాగంలో మాత్రం కాస్త నొప్పిగా అనిపిస్తుంది. ఇక లివర్ పెరిగిపోవడాన్ని హెపాటోమెగాలి అంటారు. ఫ్యాటీ లివర్ వచ్చిన వారిలో ఇలా జరుగుతుంది. కనుక మీకు ఈ లక్షణం కనిపిస్తే ఏమాత్రం ఆలస్యం చేయకుండా వెంటనే డాక్టర్‌ను కలవండి. అలాగే ఫ్యాటీ లివర్ సమస్య ఉన్నవారిలో పాదాలు వాపులకు గురై కనిపిస్తుంటాయి.

**జీర్ణవ్యవస్థపై..**

ఫ్యాటీ లివర్ సమస్య ఉంటే జీర్ణవ్యవస్థ పనితీరుపై ప్రభావం పడుతుంది. దీంతో తిన్న ఆహారం సరిగ్గా జీర్ణం కాక అజీర్తి ఏర్పడుతుంది. అలాగే ఆకలిగా కూడా ఉండదు. మెటబాలిజం సరిగ్గా ఉండదు. కొందరికి కడుపులో నొప్పి కూడా ఉంటుంది. ఏ ఆహారాన్ని చూసినా వాంతికి వచ్చినట్లు అనినిస్తుంది. ఈ లక్షణాలు ఉంటే ఫ్యాటీ లివర్ సమస్యగా అనుమానించాల్సిందే. మీరు నిద్ర నుంచి అప్పుడే లేచినప్పటికీ తీవ్రమైన అలసట ఉందంటే దాన్ని కూడా ఫ్యాటీ లివర్ సమస్యగా అనుమానించాలి. ఈ దశలో చిన్న పని చేసినా తీవ్రంగా అలసిపోయినట్లు అనిపిస్తుంది. శరీరంలో శక్తి స్థాయిలు లేనట్లు అనిపిస్తుంది.

**పొట్ట ఉబ్బరం..**

లివర్ సమస్య ఉన్నవారిలో సహజంగానే పొట్ట ఉబ్బిపోయి కనిపిస్తుంది. ఉన్నట్లుండి అకస్మాత్తుగా ఈ సమస్య వచ్చినా కూడా దాన్ని ఫ్యాటీ లివర్ సమస్యగా అనుమానించాలి. లివర్ వ్యాధి ఉంటే శరీరంలోని వ్యర్థాలు సరిగ్గా బయటకు పోవు. దీంతో చర్మం దురదగా అనిపిస్తుంది. కొందరికి చర్మంపై దద్దుర్లు కూడా ఏర్పడుతుంటాయి. ఫ్యాటీ లివర్ వ్యాధి ఉన్నప్పుడు చికిత్స తీసుకోకపోతే అది లివర్ సిర్రోసిస్‌గా మారే ప్రమాదం ఉంటుంది. కొందరికి ఇది క్యాన్సర్‌గా కూడా మారవచ్చు. కనుక ఈ లక్షణాలు కనిపిస్తే ఎవరైనా సరే జాగ్రత్త పడాల్సిందే. వెంటనే డాక్టర్‌ను కలిసి పరీక్షలు చేయించుకోవాల్సి ఉంటుంది. ఫ్యాటీ లివర్ ఉన్నట్లు తేలితే డాక్టర్ సలహా మేరకు మందులను వాడాలి. అలాగే ఆరోగ్యవంతమైన ఆహారాలను తినాలి. దీంతో లివర్ పనితీరు మెరుగు పడుతుంది. లివర్ మళ్లీ ఎప్పటిలా పనిచేస్తుంది.

# గజగజ వణికిస్తున్న చలి పులి
## అన్ని జిల్లాల్లో 15 డిగ్రీలలోపు రాత్రి ఉష్ణోగ్రతలు



తెలంగాణలో చలి పంజా విసురుతోంది. తెలంగాణ వ్యాప్తంగా అన్ని జిల్లాల్లో 15 డిగ్రీలలోపు కనిష్ఠ రాత్రి ఉష్ణోగ్రతలు నమోదవుతున్నట్టు వాతావరణశాఖ అధికారులు వెల్లడించారు. ఉత్తర, మధ్య తెలంగాణ జిల్లాల్లో చలి తీవ్రత ఎకువగా ఉన్నదని చెబుతున్నారు. కుమ్రంభీం ఆసిఫాబాద్ జిల్లాలో రాష్ట్రంలోనే అత్యంత కనిష్ఠ ఉష్ణోగ్రతలు రికార్డవుతున్నాయి. సిర్పూర్(యూ)లో రికార్డు స్థాయిలో 8.3 డిగ్రీల సెల్సియస్ ఉష్ణోగ్రత నమోదైనట్టు అధికారులు వెల్లడించారు. సంగారెడ్డి జిల్లా కోహీర్‌లో అత్యల్పంగా 8.8, ఆదిలాబాద్ జిల్లా బేలలో 9.9 డిగ్రీలు నమోదైంది. జోగులాంబ గద్వాలలో 15.1, సూర్యాపేటలో 15.6, వనపర్తిలో 15.9 డిగ్రీలుగా నమోదైంది. తూర్పు, ఈశాన్య ప్రాంతాల నుంచి రాష్ట్రం వైపు గాలులు వీస్తుండటమే చలి తీవ్రత పెరగటానికి కారణమని వాతావరణశాఖ అధికారులు తెలిపారు. తెలంగాణ వ్యాప్తంగా రానున్న మూడ్రోజులు చలి తీవ్రత మరింత అధికంగా ఉంటుందని అంచనా వేస్తున్నారు. ఆసిఫాబాద్, సంగారెడ్డి, ఆదిలాబాద్ జిల్లాల్లో 10 డిగ్రీలలోపు కనిష్ఠ ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. మిగిలిన 27 జిల్లాల్లో 15 డిగ్రీల లోపు కనిష్ఠ ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి.ఈ మేరకు ఆయా జిల్లాలకు ఆరెంజ్ అలర్ట్ జారీ చేశారు. చలి తీవ్రత పెరుగుతున్న నేపథ్యంలో ప్రజలు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని డాక్టర్లు సూచిస్తున్నారు. ప్రతి ఏడాది డిసెంబర్‌లో ఉష్ణోగ్రతలు తకువ స్థాయికి పడిపోతుంటాయి. ఈ ఏడాది కొన్ని జిల్లాల్లో నవంబర్‌లోనే చలి తీవ్రత విపరీతంగా పెరిగింది. పదేళ్లతో పోల్చితే ఈ నెల 23న రాత్రి నాలుగు జిల్లాల్లో కనిష్ఠ ఉష్ణోగ్రతలు నమోదైనట్టు వాతావరణశాఖ అధికారులు వెల్లడించారు.

# ప్రాంతీయ పార్టీలు చిరంజీవులు




దేశంలో ప్రాంతీయ పార్టీలు లేకుండా చేయాలని, జాతీయ పార్టీలైన తమది మాత్రమే ఎదురులేని ఆధిపత్యం కావాలని కాంగ్రెస్, బీజేపీ కొన్ని దశాబ్దాలుగా ప్రయత్నిస్తున్నాయి. అది నెరవేరేది కాదని ఇప్పటికే అనేకసార్లు రుజువైంది. ఈ రెండు జాతీయ పార్టీలు తమ సొంత బలంతో అధికారానికి రాలేక ప్రాంతీయ పార్టీలతో పొత్తు పెట్టుకోక తప్పని దశ వచ్చిన తర్వాత సైతం, ఒకవైపు వాటిపై ఆధారపడుతూనే మరొకవైపు వాటిని బలహీనపరిచి, చీల్చి, కబళించే వ్యూహాలను సాగిస్తూ వస్తున్నారు. ఆయా పరిస్థితుల్లో ఈ వ్యూహాలు అప్పుడప్పుడు పనిచేసి ప్రాంతీయ పార్టీలు బలహీనపడిన సందర్భాలు లేకపోలేదు. కానీ, అవి చిరంజీవుల వలె తిరిగి అంతలోనే పైకి లేస్తూ జాతీయ పార్టీలకు తమతో కలిసి నడవక తప్పని విధిలేని స్థితిని సృష్టిస్తున్నాయి. కొద్దిరోజుల కిందటి మహారాష్ట్ర, ఝార?ండ్ అసెంబ్లీ ఫలితాలు అందుకు తాజా ఉదాహరణ. ఎదురుగా ఉన్న సీట్ల లెక్కలే ఆ మాట చెప్తున్నాయి. మహారాష్ట్రలో బీజేపీ రెండు ప్రాంతీయ పార్టీలతో, కాంగ్రెస్ మూడు పార్టీలతో పొత్తులు కలిసాయి. ఝార?ండ్‌లోనూ ఇరువురూ అదే పనిచేశారు. ఆ రెండింటిలో గెలిచిందెవరు ఓడిందెవరు, ఎవరికెన్ని సీట్లు వచ్చాయి అన్నవి కాదు ప్రశ్నలు. ఇరువురు కూడా ఒంటరిగా పోటీ చేయలేకపోయారు, ప్రాంతీయ పార్టీలతో పొత్తు తప్పదనుకున్నారనేది విషయం. అట్లా భావించి బీజేపీ ఎన్డీయేని, కాంగ్రెస్ పార్టీ యూపీఏని ఏర్పాటుచేసుకోవటం మొదలై రెండు నుంచి మూడు దశాబ్దాలు గడిచాయి. వాటి బలహీనతలు అం తకు మరో దశాబ్దం ముందు నుంచి ఆరంభమయ్యాయి. ఆ బలహీనతలకు మూలాలను వెతకాలంటే ఇంకొక రెండు దశాబ్దాలు వెనుకకు వెళ్లాలి. ముఖ్యంగా కాంగ్రెస్‌కు సంబంధించి. స్వాతం త్ర్యం వచ్చినప్పటి నుంచి అది మన దేశాన్ని పాలిస్తున్న పార్టీ గనుక. ఆ విధంగా ఇది కనీసం అరవై ఏండ్ల చరిత్ర. బలహీనతల మూలాలు అప్పటివి కాగా, ప్రాంతీయ పార్టీలతో పొత్తులు తప్పవనుకునే విధిలేని స్థితి బీజేపీకి పూర్వరూపమైన జనసంఘ్‌కు నేషనల్ ఫ్రంట్ వేదికగా 1989లో ఏర్పడగా, కాంగ్రెస్‌కు యూపీఏ వేదికగా 2004లో ఎదురైంది. ఈ విధిలేని స్థితి ఉభయులకు కూడా ఈ 2024లోనూ కొనసాగుతున్నదనేది గుర్తించవలసిన విషయం. అంతే ముఖ్యమైన మరొక విషయం ఏమంటే, ఈ స్థితి నుంచి బీజేపీ, కాంగ్రెస్‌లలో ఏదీ కూడా కనుచూపు మేరలో బయటపడే అవకాశాలు లేవు. ఇది ఏదో జోస్యం వంటిదో లేక ఆశాభావం లాం టి మాటో కాదు. జాతీయస్థాయి పరిస్థితులను, వివిధ రాష్ట్రాల పరిస్థితులను గమనించినప్పుడు తోచేది ఇదే. పరిస్థితులు అంటే ఏమిటి? ఇందు లో ప్రధానంగా గమనించవలసినవి రెండున్నా యి. మొదటిది కాంగ్రెస్, బీజేపీ రెండూ కూడా తమ అస్తవ్యస్త విధానాలు, అసమర్థ పాలనలు, అవినీతి కారణంగా, తాము అధికారంలో ఉండిన సమయాలలో ప్రజల విశ్వాసాన్ని పొందలేకపోవటం. అదే స్థితి ఇప్పటికీ ఉండటం. వైఫల్యాల నుంచి, గత పరాజయాల నుంచి పాఠాలు నేర్వకపోవటం. ఇది మొదటిది కాగా, ప్రజలలో పలురకాల చైతన్యాలు, వాటితో పాటు ఆకాంక్షలు పెరుగుతుండటం. ఏ పార్టీ పట్ల, నాయకుని పట్ల కూడా ఒకప్పటి వలె గుడ్డిగా అనుసరించే విధేయతలు లేకుండా పోతుండటం. ఈ పరిణామాల ఫలితంగా వ్యక్తిగత ప్రయోజనాల నుంచి తమ ప్రాంతీయ ప్రయోజనాల వరకు ప్రధానం అవుతుండటం. ఇది రెండవది. ఇవి రెండూ మౌలికమైన స్థితులు. తక్కినవ న్నీ వీటికి లోబడి వీటి చుట్టూ తిరిగేవే. కాంగ్రె స్, బీజేపీలలో ఎవరు ఏ నినాదాలు ఇచ్చినా, ఏ మ్యానిఫెస్టోలు ప్రకటించినా, ఎవరితో పొత్తులు పెట్టుకున్నా, మరేమి ఎత్తుగడలు వేసి నా, ఏ సిద్ధాంతాలు మాట్లాడినా, ఎటువంటి అజెండాలు తెరపైకి తెచ్చినా, అన్నీ కూడా ఈ రెండు వైఫల్యాలను, బలహీనతలను అధిగమించి, ప్రజలను నమ్మించి, అంతిమంగా అధికారం సంపాదించటానికి మాత్రమే. తిరిగి గుర్తుచేసుకోవాలంటే, తమ అస్తవ్యస్త విధానా లు, అసమర్థ పాలనలు, అవినీతి కారణంగా కోల్పోయిన ప్రజల విశ్వాసాన్ని పలు విధాలుగా వారిని మరొకమారు వంచించటం ద్వారా సంపాదించి, అధికారం చేజిక్కించుకోవటం కోసమే. అదేవిధంగా, ప్రజలలో పెరుగుతున్న చైతన్యాలను, వారి సరికొత్త ఆకాంక్షలను మభ్యపెట్టి, ఏ పార్టీ పట్ల కూడా స్థిరంగా లేకుండాపోయిన విధేయతలను అధిగమించి ఎన్నికలు గెలవటం కోసమే. అందులో సఫలమవుతారా లేదా అన్నది వేరే ప్రశ్న. ఒకసారి కావచ్చు, మరోసారి కాకపోవ చ్చు. వారు ఆ వలయంలోంచి బయటపడలేరన్నది మాత్రం గుర్తించవలసిన ప్రధాన విష యం. బయట పడాలంటే పైన పేర్కొన్న రెండు పరిస్థితులను అధిగమించాలి. ఆ పనిచేయటం వారికి సాధ్యమయ్యేది కాదు. తమ స్వార్థ ప్రయోజనాలు నెరవేరేందుకు అస్తవ్యస్త విధానాలు, అసమర్థ పాలన, అవినీతి, ప్రజల మేలు కోసం చిత్తశుద్ధితో పనిచేయకపోవటం, వారి చైతన్యాలను, ఆకాంక్షలను పట్టించుకోకపోటం, పక్కదారి పట్టించటం, ప్రాంతాల ఫెడరల్ అవసరాలను, హక్కులను హరించి అధికార కేంద్రీకరణలు చేయటం వంటివన్నీ వారికి ఒక తప్పనిసరి అవసరం. తమ స్వార్థ ప్రయోజనాల ప్రాతిపదికగా వారికి ఏర్పడిన స్వభావమది. ఒకవైపు ఇది ఆ రెండు పార్టీల స్వభావం ఎట్లా అయిందో, మరొకవైపు దేశంలోని ప్రాంతాలకు, అక్కడి ప్రజలకు ఫెడరలిజం తమ స్వభావంగా మారింది. ఈ స్వభావం అనే దానిలోకి అనేకం వస్తాయి. తమ ఆర్థిక, రాజకీయ, సామాజిక ప్రయోజనాలు, చరిత్ర, సంస్కృతి, ఆకాంక్షలు, ప్రత్యేక గుర్తింపులు మొదలైనవన్నీ. ఒకవైపు ఇది ఆ రెండు పార్టీల స్వభావం ఎట్లా అయిందో, మరొకవైపు దేశంలోని ప్రాంతాలకు, అక్కడి ప్రజలకు ఫెడరలిజం తమ స్వభావంగా మారింది. ఈ స్వభావం అనే దానిలోకి అనేకం వస్తాయి. తమ ఆర్థిక, రాజకీయ, సామాజిక ప్రయోజనాలు, చరిత్ర, సంస్కృతి, ఆకాంక్షలు, ప్రత్యేక గుర్తింపులు మొదలైనవన్నీ. మరొకవైపు జాతీయపార్టీలకు జాతీయ ప్రయోజనాల పేరిట జాతీయస్థాయి ఆర్థికశక్తుల ప్రయోజనాలు, అనగా పెద్ద ధనవంతులు వ్యాపారాల వారు, వారితో సంబంధాలుండే విదేశీ ఆర్థికశక్తులు ప్రధానమవుతాయి. తమ యూనిటరిస్టు పెత్తందారీతనం ప్రధానమవుతుంది. అందుకు తగిన విధానాలతో పరిపాలిస్తూ అందుకోసం ప్రాంతాల ప్రయోజనాలను, ఆకాంక్షలను బలిపెట్టజూస్తారు. రెండింటి మధ్య వ్యతిరేకతలన్న వి, లేదా వైరుధ్యాలన్నవి అక్కడ మొదలవుతాయి. జాతీయ పార్టీలు, నాయకత్వాలన్నవి నిజం. జాతీయ దృష్టితో మొత్తం అన్ని ప్రాంతా ల ప్రయోజనాలను, వైవిధ్యతలను దృష్టిలో ఉంచుకొని ప్రజాస్వామికంగా పాలించినట్టయి తే, అది మన రాజ్యాంగం చెప్పిన సహకార ఫెడరలిజం అవుతుంది. ఇండియా వంటి వైవిధ్య దేశంలో ప్రాంతాలు, వాటి ప్రయోజనాలు, దేశ ప్రయోజనాలకు మధ్య సహకార సమన్వయాలు ఎంత అవసరమో స్పష్టంగా గుర్తించినందువల్లనే రాజ్యాంగ రచయితలు బలమైన కేంద్రం, బలమైన రాష్ట్రాలు, సహకార ఫెడరలిజం అనే సూత్రీకరణలను ఎంతో ముందుచూపుతో రాజ్యాంగంలో చేర్చారు. కానీ, పైన చెప్పుకున్నట్టు కాంగ్రెస్, బీజేపీలు రెండూ ఈ సూత్రీకరణలను తమ ప్రయోజనాల కోసం ఉల్లంఘిస్తూ రావటం వల్లనే తడబడుతున్నాయి. తరచూ ఓడుతున్నాయి. అధికారాన్ని సంపాదించేందుకు ప్రాంతీయ పార్టీలపై ఆధారపడక తప్పని పరిస్థితులను తమకు తామే సృష్టించుకున్నాయి. కొన్ని దశాబ్దాల కిందటే మొదలైన ఈ స్థితి నుంచి నేటికీ పాఠాలు నేర్చుకోవటం లేదు. అందుకే, ప్రాంతీయ శక్తులు, పార్టీలు ఫెడరలిజం సూత్రాల ప్రాతిపదికగా ఈ సువిశాల వైవిధ్య దేశంలో చిరంజీవులవుతున్నాయి. వాటిని తుద ముట్టించేందుకు కాంగ్రెస్, బీజేపీలలో ఏది ఎన్ని ఎత్తుగడలు వేసినా అది ఎంతమాత్రం సాధ్యం కావటం లేదు. సంఘ్‌పరివార్, బీజేపీ నాయకత్వాలు హిందూత్వ పేరిట ఆ పనిచేయవచ్చునని సాగించిన ఆలోచన సైతం పెండ్యులం కదలికల వలె మిగిలిపోవటం తప్ప, దశాబ్దాలు గడిచినా ప్రాంతీయతలను, ఫెడరలిజాన్ని గోవాల్కర్ తన 'బంచ్ ఆఫ్ థాట్స్'లో రాసినట్టు అంతం చేయలేకపోయాయి. ఆ విషయంలో కాంగ్రెస్ వలెనే ఈ శక్తులు కూడా పైన పేర్కొన్న తమ స్వార్థాలు, బలహీనతల వల్ల విఫలమవుతూ వస్తున్నాయి. మున్ముందు సఫలం కాగల సూచనలూ లేవు. వాటి స్వభావంలోనే అది ఉన్నది. కనుక ప్రాంతీయతలు, ప్రాంతీయశక్తులు, పార్టీలు చిరంజీవులు.

# మానుకోటలో కాళ్లగజ్జల హిమ్మతి




'మా భూములు మాగ్గావాలే' అంటూ లగచర్లలో లంబాడీ బిడ్డల లడాయి మట్టిబిడ్డల పంతానికి అద్దం పట్టింది. భూమి కోసం జరిగిన అన్ని పోరాటాల్లో భూమిపుత్రులే గెలిచారు తప్ప, రాజ్యం ఎన్నడూ పైచేయి సాధించలేదు. ఉన్న ఊరు కన్న తల్లితో సమానమని అంటారు. ఏ కన్నతల్లి తన సొంత బిడ్డకు శాపనార్థాలు పెట్టదు. కానీ, తన సొంత నియోజకవర్గ ప్రజలే 'నీ అధికారం కాలిపోను' అని శపించే దారుణ పరిస్థితికి దిగజారిన తర్వాత ముఖ్యమంత్రిగా ఉండి ఏం లాభమో ఆలోచించుకోవాలి. రాజకీయ వ్యవస్థలో ఏ నాయకుడికై నా తన సొంత నియోజకవర్గమే మొదటి ప్రాధాన్యంగా ఉంటుంది. అందుకే అంటారు వడ్డించేవాడు మనవాడైతే ఏ మూల న కూర్చున్నా డోకా ఉండదని. కానీ, ఆ వడ్డిం చే వాడే నడ్డి విరిచే వాడయ్యాడని కొడంగల్ ప్రజలు కన్నీళ్లు పెట్టే దుస్థితి నెలకొన్నది. ఫార్మా కంపెనీలకు తమ భూములను ధారాదత్తం చెయ్యబోమని, 'మా భూములు మాకే'నని మర్లబడ్డ లగచర్ల రైతుల లడాయిని బెదిరింపులతో, అక్రమ కేసులతో, తన రాజ్యహింసతో, పోలీసుల అణచివేతతో కప్పిపుచ్చాలని రేవంత్‌రెడ్డి చూస్తున్నారు. కానీ, మండే సూర్యుడిని గొంగడిలో దాచడం, నిప్పు రవ్వలను బట్టలో మూలకట్టడం, పారే ఏరును వలలో బంధించడం సాధ్యం కాదని తెలియ దు పాపం. పోరాటాల పురిటిగడ్డలో ప్రశ్నించడానికి అనుమతి తీసుకోవాల్నా? తల్లిపాలు తాగడానికి బిడ్డకు అనుమతి కావాల్నా? గిరిజనులకు, రైతు బిడ్డలకు భూమితో విడదీయరాని అనుబంధం ఉంటుంది. అది తల్లిపాలలాంటి పేగు బంధం. తల్లి నవమాసాలు మోసి అన్నం మెతుకులు అలవాటు అయ్యేదాకా పాలిచ్చి సాకితే, నేల తల్లి, వ్యవసాయ భూమి మాత్రం కట్టె కాలే దాకా అన్నం పెడుతూ తల్లిలా సాకుతుంది. ఆ తల్లిలాంటి భూమిని లాక్కుంటామంటే లడాయి చెయ్యక లొంగిపోతారా? పాలకులకు సైతం పరిమితులుంటాయని మర్చిపోవద్దు. లగచర్ల లడాయికి సంఘీభావంగా మానుకోటలో ధర్నా పెడితే అనుమ తి లేదన్న కాంగ్రెస్ ప్రభుత్వం.. గిరిజనుల భూములు లాక్కోవడానికి ఎవరి అనుమతి తీసుకున్నది? భూమి అంటే కేవలం రియల్ ఎస్టేట్ సరిహద్దులుగానే కనిపించే రేవంత్‌కు భూమి బంధం విలువ తెలుసా? ఈ నేలపై జరిగిన అనేక తిరుగుబాటులు భూమి కోసం, భుక్తి కోసం, తాడిత, పీడిత ప్రజల విముక్తి కోసం జరిగినవే. నాడు భారత స్వాతంత్ర్యం కోసం బ్రిటిష్‌వారితో జరిగిన పోరు, నిజాం నవాబు రజాకార్లకు వ్యతిరేకంగా సాగిన తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటం%ొ% ఏవైనా భూమి కోసం జరిగినవే. నాడు జల్, జంగల్, జమీన్ నినాదంతో కొమురం భీం పోరుసల్పిన నేల ఇది. దేశ్‌ముఖ్ దొరలను ఉరికిచ్చిన చాకలి ఐలమ్మ నడయాడిన నేల ఇది. జైలు గోడల మధ్య మగ్గుతూ ఆ గోడలపైనే బొగ్గుతో 'నా నిజాము తరతరాల బూజు' అని రాసి సంకెళ్ల మధ్య సైతం సమరం సాగించిన ధీశాలి దాశరథి పుట్టిన గడ్డ ఇది. 'అన్యాయాన్నెదిరిస్తే నా గొడవకు సంతృప్తి. అన్యాయం అంతరిస్తే నా గొడవకు ముక్తి ప్రాప్తి. అన్యాయాన్నెదిరించినోడు నాకు ఆరాధ్యుడు' అన్న ధిక్కార స్వరం కాళోజీని కన్న నేల ఇది. పోరాటాలకు పుట్టినిల్లు అయిన ఓరుగల్లు నుంచే కాంగ్రెస్ ప్రభుత్వంపై భారత రాష్ట్ర సమితి పోరుకు సిద్ధమైంది. మా జాతి బిడ్డలకు జరిగిన అన్యాయంపై గర్జించడానికి మానుకోట గడ్డకు బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తన బలగంతో వస్తున్నారన్న మతలబును అందుకొని నలుమూలల నుంచి వేలాదిమంది ప్రజలు మానుకోట నడిబొడ్డుకు చేరుకున్నారు. అడుగడుగునా సర్కారు పెట్టిన నిర్బంధం, కోర్టు విధించిన పరిమితికి మించి గిరిజన బిడ్డలు మానుకోట గడ్డకు తరలిరావడం విశేషం. లగచర్లలో లడాయి జరిగితే మానుకోటకు ఏం సంబంధం? అన్న ప్రభుత్వ ప్రశ్నకు ప్రజా స్పందనే సమాధానమైంది. మానుకోట రాళ్లు నాడు తెలంగాణ ఉద్యమ సత్తా ప్రపంచానికి చాటాయి. నేడు అదే మానుకోట రాళ్లను ముద్దాడి ఆ స్ఫూర్తిని నరనరాన నింపుకొని కాంగ్రెస్ కోటను బద్దలు కొట్టడానికి ప్రతీ తెలంగాణ బిడ్డ కంకణబద్ధులు కావడం శుభపరిణామం.

# వెర్రితలలు వేస్తున్న స్వేచ్ఛ




ఒక దినపత్రికలో ఇటీవల కేసీఆర్ గురించి ప్రచురితమైన తాటికాయంత శీర్షిక ఆయనపై దుష్ప్రచారానికి పరాకాష్ఠ. తెలంగాణ సాధకుడు, తెలంగాణ తొలి ముఖ్యమంత్రి, ప్రజల ఆరాధ్య నాయకుడిపై ఆ వార్తా పత్రిక విషం కక్కిందనడానికి ఆ శీర్షికే నిదర్శనం. ప్రజాస్వామ్యంలో మీడియాను ఫోర్త్ ఎస్టేట్‌గా పరిగణిస్తుంటాం. అలాంటిది ఒక పత్రికకు ప్రజా జీవితంలో ఏ వార్త ప్రధానమో, ఏది కాదో అర్థం కాని పరిస్థితి నెలకొనడం శోచనీయం. ఆ పత్రికకు ఎంత కసి, కక్ష ఉంటే తప్ప ఇంతటి దుస్సాహస శీర్షికతో కూడిన ఒక వార్త ప్రచురిస్తుంది? ప్రజా సంక్షేమాన్ని కాంక్షిస్తూ, విలువలు పాటించవలసిన జర్నలిజం.. నిజనిర్ధారణ సిద్ధాంతాన్ని గాలికి వదిలేసి, విద్వేషపూరిత విష ప్రయోగం మనుషుల మస్తిష్కాల్లోకి జొప్పించజూడటం హేయనీయం. కేసీఆర్ వ్యక్తిత్వ హననానికి నిర్లజ్జగా, నిర్హేతుకంగా సదరు పత్రిక పూనుకోవడం అత్యంత దారుణం. మానసిక హీన దుర్బల ఉద్వేగంలో ఉచ్ఛరించిన పదజాలాన్ని సార్వజనీన ఆమోదమైందని, సత్యదూర భావనలను ప్రచురించడం ఏ పాటి జర్నలిజం నైతిక వర్తనమో అర్థం కావడం లేదు. దేశ కాలమాన పరిస్థితులను, సమస్యల విషవలయంలో చిక్కుకున్న ప్రజలను కాపాడుకోవడానికి సువిశాల మానవీయ దృక్పథంతో విలువలకు కట్టుబడి భావనలను వ్యక్తపరచవలసిన పత్రిక చేయవలసిన పని ఇదేనా? పొద్దస్తమానం మానవ ఉద్వేగాలతో ఆటలాడుతూ జర్నలిజాన్ని పచ్చి వ్యాపారాత్మకంగా, స్వార్థపూరిత ప్రయోజనాల కోసం బలి చేస్తూ సంయమనం, సుహృద్భావం, ప్రజా సంక్షేమం.. ప్రమాణాలుగా విరజిల్లవలసిన మాధ్యమం పచ్చి ప్రకోపాల వ్యక్తీకరణకు వాహకమై ప్రజలను రెచ్చగొట్టి సమాజ కల్లోలానికి ప్రేరేపించడం విచారించదగిన దుష్పరిణామం. ఉద్రేకాలను పురిగొల్పుతూ తాము సంధించే విషపూరిత, విద్వేషపూరిత శీర్షికల వల్ల సాధించేదేముంది? ఏ రాజకీయ పక్షాన్నో, ఏ పార్టీ నాయకుడినో సమర్థించి తను పబ్బం గడుపుకోవడానికి జర్నలిజం వ్యవస్థనే సాధనంగా మలుచుకోవడం ఒక దుష్ట సాంప్రదాయం. భారత రాజ్యాంగం ప్రసాదించిన 'స్వేచ్ఛ' వెర్రితలలు వేస్తున్న జర్నలిజం నియంత్రణ కోల్పోయి ఇలాంటి శీర్షికలు పెడుతూ ప్రజలను మభ్యపెడుతున్నది. తమ స్వార్థపూరిత పరిధిలో సమాజాన్ని నియంత్రించాలనుకోవడం పరమ దుర్మార్గం. ఏది రాస్తే ప్రజలకు చేరుతుందనేది ప్రధానం కాదు. ఏది రాసినా చెల్లుబాటు అవుతుందని.. స్వేచ్ఛ పేరుతో ఇంతగా దిగజారిన పరిస్థితిని కల్పించే ఏ మాధ్యమమైనా ఖండనీయమే. రాష్ట్ర సాధనే ఏకైక లక్ష్యంగా అహరహం తపించి, రాష్ట్రాన్ని సాధించి, ప్రజా సంక్షేమానికి కట్టుబడి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసిన మహోన్నత వ్యక్తి కేసీఆర్. దేశంలో ఎవరికీ ఊహకందని నిర్మాణాత్మక ప్రగతి పథకాలను ప్రవేశపెట్టి, సర్వవిధాలుగా తెలంగాణను తీర్చిదిద్దిన మహా మనీషి కేసీఆర్. అలాంటి వ్యక్తిని కించపరుస్తూ అదే సెన్సేషనల్ వార్తగా ప్రచురిస్తూ పైశాచికానందాన్ని పొందడం జర్నలిజానికి ఒక మాయని మచ్చ.

విజేత

మంగళవారం--11-నవంబర్- 2025

# ఓటమి నేర్పే పాఠం












జీవితంలో ఓడిపోతే.. ఎవరేంటో తెలుస్తుంది. నువ్వేంటో అర్థమవుతుంది. ప్రపంచం ఏమిటో తెలిసొస్తుంది. విజయం అనే పదార్థానికి ఓటమి కొత్త రుచిని అందిస్తుంది. ప్రతీ ఎదురుదెబ్బ.. మళ్లీ పుంజుకోవడానికి అవసరమైన అవకాశాన్ని ఇస్తుంది. అంతకుముందుతో పోలిస్తే గొప్పగా నిలవడానికి దోహదం చేస్తుంది. ఓటమి ఎరుగని వ్యక్తితో పోలిస్తే.. వైఫల్యాలతో పడిలేచిన మనిషే దృఢంగా ఉంటాడు. అందుకే ఓటములకు బెంబేలెత్తిపోకండి. పరాజయాలను గుండెకు హత్తుకోండి. ఫెయిల్యూర్ నేర్పిన పాఠం ఒంటబట్టించుకుంటే.. జీవన సమరంలో అంతిమ విజేత మీరే! 'విజయం వరించినప్పుడు సంబురాలు చేసుకోవడం మంచిదే! కానీ, ఓటమి పాఠాలు నేర్చుకోవడం అంతకంటే ముఖ్యం' అంటాడు మైక్రోసాఫ్ట్ వ్యవస్థాపకుడు, వితరణశీలి బిల్ గేట్స్. విజయవంతైన ఏ వ్యక్తి కథయినా సాదాసీదాగా సాగిపోదు. అందులో వాళ్లు ఎదుర్కొన్న అవమానాలు, గాయాలు, కష్టాలు, వేదన, మానసికంగా నలిగిపోవటాలు.. ఇలా ఎన్నెన్నో అనుభవాలు కనిపిస్తాయి. జీవితంలో ఎదురైన పరాజయాలే తమకు అద్భుతమైన తెలివితేటలు నేర్పాయనీ, తర్వాత ప్రయాణంలో తారసపడిన ప్రతికూల పరిస్థితులను ఎదుర్కొనే శక్తియుక్తులు ఇచ్చాయనీ విజేతల మాట! ఉలి దెబ్బలు ఓర్చుకున్న శిల.. అందమైన శిల్పంగా మారినట్టు, ఓటమి నేర్పిన పాఠాలు.. మనిషిని ఉన్నతుడిగా, అజేయుడిగా నిలబెడతాయన్నమాట! ఏదో ఒక రూపంలో ప్రతిఘటన ఎదురుకాకపోతే.. జీవితంలో మజా రాదు. ఎన్నో కోతలకు గురైతే గానీ వజ్రం విలువ పెరగదు! తీవ్రమైన యాతనలు ఎదురైనా తట్టుకున్నప్పుడే మన విలువ అపరిమితంగా పెరుగుతున్నది సత్యం.

## ఏది విజయం? ఏది అపజయం?

పరీక్షల్లో తక్కువ గ్రేడ్ రావడం, పరీక్ష తప్పటం, ఇంటర్వ్యూకి పిలుపు రాకపోవడం, వచ్చినా ఉద్యోగం పొందలేకపోవడం, వృత్తివ్యాపారాల్లో ఎదురీతలు, కష్టానికి తగిన ప్రతిఫలం పొందకపోవడం, జీవితంలో అగచాట్లు.. ఇవన్నీ వైఫల్యాలు అనుకోవచ్చు. ప్రఖ్యాత విశ్వవిద్యాలయంలో సీటు రావడం, క్యాంపస్ ప్లేస్‌మెంట్‌లో భారీ వేతనంతో ఉద్యోగం పొందడం, కెరీర్‌లో ఊహించనంతగా ఎదగడం, సవాళ్లు ఎదురైనా మీ నిజాయతీని కాపాడుకోవడం, కీర్తి ప్రతిష్ఠలు పొందడం, అందరి ఆదరాభిమానాలు సంపాదించడం, మరిన్ని అవకాశాలను అందుకోవడం ఇవన్నీ గెలుపుబాటలో మైలురాళ్లుగా చెప్పుకోవచ్చు. వైఫల్యం వచ్చినంత మాత్రాన జీవితం ముగిసినట్టుకాదు. ఒక్క విజయంతో అన్నీ సాధించానని అనుకోవడం ఎలా తప్పో.. ఒక్క అపజయంతో అన్నీ కోల్పోయానని కుంగిపోవడమూ సమంజసం కాదు. అయితే ఓటమి మొదట నిరాశకు గురిచేస్తుంది. అయినవారు కూడా చులకనగా చూస్తారన్న భావన కలిగిస్తుంది. ఆ ఆవేదనలోనే కూరుకుపోతే బతుకు పరుగు అక్కడితో ఆగిపోతుంది. లోతుగా ఆలోచిస్తే.. ప్రతి ఓటమీ ఓ అద్భుతమైన పాఠం చెబుతుంది. మిమ్మల్ని ఆలోచింపజేస్తుంది. పరిస్థితులను అవలోకనం చేసుకోమని బోధ చేస్తుంది. అందుకు తగ్గట్టుగా మిమ్మల్ని మీరు తీర్చిదిద్దుకోవాలని హెచ్చరిస్తుంది. ఉదాహరణకు ఒకసారి బ్రేక్ దెబ్బతిని బైక్ పైనుంచి పడిపోయామని అనుకోండి. ఆ తర్వాత నుంచి బైక్ ఎక్కిన ప్రతిసారీ.. బ్రేకులు సరిగ్గా పడుతున్నాయో లేదో చెక్ చేసుకోవడం అలవాటుగా మారుతుంది. ఇంటి గుమ్మానికి తల కొట్టుకుంటే, ఇకపై జాగ్రత్తగా నడవాలని గ్రహిస్తాం. గుమ్మం దాటిన ప్రతిసారీ.. తెలియకుండానే తలొంచుకుంటాం. ఓటమి నేర్పిన పాఠమే కదా ఇది. అయితే వాటిని గుర్తించి, అందుకు తగ్గట్టుగా నడుచుకుంటేనే ఓటమి మనల్ని గెలుపు తీరాలకు చేరువ చేస్తుంది. లేకపోతే.. జీవితంలో ముందుకు వెళ్లడం అసాధ్యమవుతుంది. ఓ వ్యక్తి పిండి వ్యాపారం చేసేవాడు. అందులో రాణించలేకపోయాడు. పశ్చిమ గాలులు విపరీతంగా వీయడం వల్ల పిండి గాలికి ఎగిరిపోయేది. మరోవైపు ఉప్పు వ్యాపారం చేసే వ్యక్తి లాభాలు గడించాడు. ఈ విషయం తెలిసిన మొదటి వ్యక్తి మనసు మార్చుకుని తనూ ఉప్పు వ్యాపారం చేద్దామనుకున్నాడు. ఉత్సాహంగా రంగంలోకి దిగాడు. అప్పటికి వర్షకాలం రావటంతో వానకు మొత్తం ఉప్పు కరిగిపోయి వ్యాపారంలో నష్టం వచ్చింది. పనిని ఎంచుకోవటంలో లోపమే ఇక్కడ వైఫల్యానికి కారణం. ఆఫ్రికాలో తమకు మార్కెట్ ఉంటుందో, లేదో తెలుసుకోవాలని ఓ సంస్థ ఇద్దరు సేల్స్‌మెన్‌లను అక్కడికి పంపింది. ఒకరు తూర్పు తీరానికీ, మరొకరు పశ్చిమ తీరానికీ వెళ్లారు. ఇద్దరూ ప్రాథమికంగా సర్వే చేసి తమ నివేదికలను సంస్థ యజమానికి పంపారు. 'ఇక్కడ ఒక్కరు కూడా షూ ధరించటం లేదు. ఇక్కడ అసలు మార్కెట్టే లేదు' అని మొదటి వ్యక్తి తన సర్వే సారాంశాన్ని పేర్కొన్నాడు. రెండో వ్యక్తి అందుకు భిన్నంగా 'ఇక్కడ షూ ధరించే వ్యక్తులు ఎవరూ లేరు. మనకు మార్కెట్ బ్రహ్మాండంగా ఉంటుంది. వెంటనే ఇన్వెంటరీ పంపండి' అన్నాడు. మనం చూసే దృష్టి కోణాన్ని బట్టి పరిస్థితులు ఉంటాయి! ఇద్దరిలో ఒకరు ఇక్కడ పరిస్థితులు మార్చలేమని భావిస్తే, మరొకరు అద్భుతమైన అవకాశాలు ఉన్నాయని గుర్తించాడు. గెలుపు, ఓటమి సహజం అనే వైఖరి ఉన్నవాళ్లు మొదటి రకం సాధారణ మనుషులు. ప్రతికూల పరిస్థితుల్లోనూ అనుకూలతను దర్శించగలిగిన వాడు రెండో వ్యక్తి తరహా మనిషన్నమాట! 'వైఫల్యం అంటే నేర్చుకోవడంలో తొలి ప్రయత్నం' అంటారు ఏపీజే అబ్దుల్ కలాం. ఓడిపోతామన్న భయం మనిషిని గెలుపునకు దూరం చేస్తుంది. అదే ఓటమిని స్వీకరించగల నైతిక స్థైర్యం ఉంటే.. గెలుపు బావుటా ఎగురవేయడం పెద్ద కష్టమేం కాదనిపిస్తుంది.

## ఓటమి అంటే..

వైఫల్యం వచ్చిందంటే మీరు ఓడిపోయినట్టు కాదు. విజయం కోసం మీరు తాపత్రయపడుతున్నారని! విజయం వరించలేకపోవడానికి కారణాలు అనేకం ఉంటాయి. మీరు పనిచేసే విధానంలో ఏదో లోపం ఉండొచ్చు. విజయాన్ని అందుకునేంత శక్తిసామర్థ్యాలను, సమయాన్ని వెచ్చించి ఉండకపోవచ్చు. అంతమాత్రానికే.. 'మనతో కాదు' అని తోకముడిస్తే గెలుపు అందని ద్రాక్షగానే మిగిలిపోతుంది. మరో రకంగా ప్రయత్నించి చూడండి! మరింత సమయం వెచ్చించండి. మరింత లోతుగా అర్థం చేసుకుంటే.. ఓటమి ఎంత ఎరుకతో ఉండాలో చెబుతుంది. ఆ దిశగా ప్రయత్నిస్తే విజయపథం కనిపిస్తుంది. ఉదాహరణకు శాస్త్రవేత్తలు చేసే ప్రతి ప్రయోగం విజయవంతమైతే.. సైన్స్‌లో ఇన్ని ఆవిష్కరణలకు ఆస్కారం ఉండేది కాదేమో! ప్రయోగాల్లో వైఫల్యమైన ప్రతిసారీ వాళ్లు మరో కొత్త ఆవిష్కరణకు నాంది పలికారు. మీ ఆలోచనలను 'రీ డైరెక్ట్' చేసుకోవడం వల్ల.. మరిన్ని ఆప్షన్లు ఎదురవుతాయి. కొత్త మార్గంలో ప్రయాణించగలుగుతారు. ఓటమి పాలైనంత మాత్రాన మీరు ఆత్మగౌరవాన్ని కోల్పోయినట్టు కాదు. మళ్లీ కొత్తగా ప్రయత్నించటానికి ధైర్యాన్ని పోగు చేసుకున్నారన్నమాట!! ఒక ఇంటర్వ్యూలో ఎంపిక కానంత మాత్రాన మీరు పనికిమాలిన వాళ్లు కాదని గ్రహించాలి. ఆ అపజయాన్ని స్ఫూర్తిగా తీసుకొని మీ నైపుణ్యాలను నిజాయతీగా విశ్లేషించుకోవాలి. అప్పుడు గతంలో కన్నా గొప్ప అవకాశం మీ తలుపు తడుతుంది. ఓడిపోవటం అంటే మీకేదీ మిగలలేదని కాదు. కొత్తదారులలోకి మీరు అడుగుపెట్టవలసిన సమయం వచ్చిందని తెలుసుకోండి. పట్టుదల, ఏకాగ్రతతో ముందుకు వెళ్లండి. ఓడిపోవటం అంటే ప్రయత్నాన్ని ఆపేయమని కాదు. మరింత శక్తిని వెచ్చించి కష్టపడవలసిన అవసరం ఉందన్న సూచన అది. కొన్ని సంవత్సరాల పాటు అహోరాత్రులు కష్టపడితే గానీ విజయం సాధ్యం కాని సివిల్ సర్వీసు పరీక్షల్లో నాలుగోసారి, ఐదోసారి విజయం సాధిస్తున్నవారు ఎంతమంది లేరు. వాళ్లంతా తొలి ప్రయత్నాల్లో విఫలమైన వారేగా! ఓడిపోయారంటే మీరు సాధించలేరని కాదు. ఓర్పు, పట్టుదలతో మరింత ప్రయత్నించాలని అర్థం. ఒక మార్గంలో ఎదురయ్యే అపజయం.. ప్రత్యామ్నాయ మార్గాన్ని ఎంచుకునేందుకు సిద్ధంగా ఉండమని సూచన చేస్తుంది. ఓడిపోయారంటే మీరు బలహీనులని కాదు. మరింత బలం పుంజుకోవాలన్నమాట! వరుస ఓటములు ఎదురైతే.. మీ జీవితం వృథా అని భావించొద్దు. మళ్లీ కొత్తగా ప్రారంభించటానికి ఓ సాకు దొరికిందని సంతోషించాలి. ఓడిపోయారంటే మీకు అవకాశం తప్పిపోయినట్టు కాదు. మీకు రెక్కలు ఎగరటానికి సిద్ధమవుతున్నాయని భావించాలి. మొత్తంగా ఓటమి అంటే గెలుపు వాయిదా పడటం మాత్రమే! ఆ గెలుపు తీరం చేరే దాకా అలుపెరగని పోరాటం కొనసాగించాల్సిందే! ఓటమి నేర్పిన గుణపాఠం.. గెలుపు పాఠాన్ని చెబుతుంది. జీవితంలో గెలిచినప్పుడు మనమే కాదు.ఎవరైనా సంతోషంగానే ఉంటారు. ఓడిపోయినప్పుడు కూడా నిబ్బరంగా ఉండటం, ధైర్యంగా వ్యవహరించటం ఎలాగో తెలిసి ఉండాలి. వైఫల్యాన్ని హుందాగా స్వాగతించ గలిగితే.. గెలుపు వంగి వంగి సలాములు చేస్తుంది. అందుకే వైఫల్యం ఎదురైనప్పుడు లక్షసార్లు ధన్యవాదాలు చెప్పండి. ఇతరుల నుంచి మీ వృత్తికి సంబంధించిన విషయాలు నేర్చుకోండి. ఇతరుల వైఫల్యాల నుంచి మీరు పాఠాలు నేర్చుకోగలిగితే తెలివైన వారు అనిపించుకుంటారు. వైఫల్యాలు మీ తలుపు తడుతున్నాయంటే, మీరు కొత్త పాఠాలు నేర్చుకుంటున్నారని భావించండి. ఆ పాఠాల వల్ల అచిర కాలంలోనే మీరు అద్భుతమైన విజయాన్ని అందుకోగలుగుతారు.

## విజయం సాధించాలంటే..

ఓటమి పాలైనప్పుడు ఎవరిని వాళ్లు నిందించుకుంటారు. ఇంట్లోవాళ్లు సరేసరి. కానీ, మీ అంతర్గత శత్రువులను జయించండి. సంకోచం, అనుమానం, ఆత్మన్యూనతా భావం, సెల్ఫ్ పిటీ అనేవి నాలుగు అంతర్ శత్రువులు. అవి లోపల నుంచి దాడి చేసి మిమ్మల్ని ఎదగనివ్వవు. ఆత్మవిశ్వాసంతో సంకోచాన్ని జయించండి. పరిపూర్ణ విశ్వాసంతో అనుమానాన్ని అధిగమించండి. సమతౌల్యంతో ఆత్మన్యూనతను ఎదుర్కోండి. స్వీయ క్రమశిక్షణతో సెల్ఫ్ పిటీని తరిమికొట్టండి. అన్నిటినీ మించి గతంలో ఉండిపోవద్దు. భవిష్యత్తులో విహరించొద్దు. వర్తమానంలో జీవించాలి. గతంలో ఎదురైన చేదు అనుభవాలు మన ఉత్సాహాన్ని చంపేస్తాయి. అలాగే భవిష్యత్తు పట్ల భయం అవరోధాలను ఎదుర్కొనే అవకాశాన్ని అడ్డుకుంటుంది. ఎవరు కాలాన్ని సద్వినియోగం చేసుకుంటారో వాళ్లు సత్ఫలితాలను సాధించగలుగుతారు. స్ఫూర్తినిచ్చే వ్యక్తుల కథలు చదవడం వల్ల ఉత్సాహం పొందొచ్చు. అలాగని విజయగాథలు చదువుతూ.. వాళ్లు సాధించిన దానికి మనం రొమ్ము విరుచుకోవాల్సిన పనిలేదు. ఓడిపోయిన వ్యక్తుల కథలు చదివితేనే.. ఓటమి తత్వం బోధపడుతుంది. విజేతల గాథలు సందేశాన్నిస్తాయి. ఓటమిపాలైన వ్యక్తుల కథలు గెలవడానికి కొత్త మార్గాలను నిర్దేశిస్తాయి. చివరిగా, పరాజయం అంటే ప్రయత్నించటంలో విఫలం కావటం. అంతే తప్ప అసలు ప్రయత్నించకపోవటం కాదు. ఈ సత్యాన్ని గ్రహించి మీ అదృష్టాన్ని మీరే పునర్ లిఖించుకోండి.

## చీమ చెప్పే సత్యం...

మీరెప్పుడైనా చీమల కదలికలను గమనించారా? వాటికి అంతరాయం కలిగించి చూడండి. అవి పక్కకు తొలిగి ముందుకు వెళ్లాటానికి ప్రయత్నిస్తాయే తప్ప ప్రయాణం ఆపవు. చీమలబారుకు అడ్డంగా ఓ చిన్నకర్రను అడ్డుపెడితే.. చీమలు తమ మార్గాన్ని మార్చుకొని కుడివైపు వెళ్తాయి. మరో కర్ర అడ్డం పెడితే.. అవి మళ్లీ కుడివైపు మళ్లుతాయి. ఇంకోసారి అడ్డుకోవటానికి ప్రయత్నించినప్పుడు వాటికి అర్థమైపోతుంది. ఈసారి అవి అద్భుతమైన నైపుణ్యాన్ని ప్రదర్శిస్తాయి. అవి ఏ వైపూ తిరగకుండా.. కర్రపైకి ఎక్కి ప్రయాణించడం మొదలుపెడతాయి. వాన వచ్చినప్పుడు పక్షులు ఆశ్రయం కోసం చూస్తే, గద్దలు మేఘాలను దాటి పైకి ఎగురుతాయి. ఓటములు ఎదుర్కోవాలే కానీ, వాటి నుంచి పారిపోవద్దు. ఓటమిని ఢీ కొడితే.. విజయం తథ్యం.

## ఆర్థర్ ఆదర్శం...

ప్రసిద్ధ టెన్నిస్ ఆటగాడు ఆర్థర్ యాష్‌కు 1983లో గుండె సర్జరీ జరిగింది. ఆ సందర్భంగా అతనికి అందించిన రక్తం ఇన్‌ఫెక్షన్ కావడంతో ప్రాణాంతకమైన ఎయిడ్స్ వ్యాధి సోకింది. అతను మరణానికి చేరువయ్యాడు. అభిమానులకు గుండె పగిలినంత పనైంది. 'ఇంత దరిద్రమైన వ్యాధి మీకే రావాలా? భగవంతుడు మిమ్మల్నే ఎందుకు ఎంచుకున్నాడు?' అని కన్నీళ్లు పెట్టుకున్నారు. 'ఎందుకు ఎంచుకోకూడదు?' అని వాళ్లను తిరిగి ప్రశ్నించాడు ఆర్థర్. 'ప్రపంచ వ్యాప్తంగా 5,00,00,000 చిన్నారులు టెన్నిస్ ఆడాలని కోరుకుంటున్నారు. 50,00,000 మంది టెన్నిస్ నేర్చుకుంటున్నారు. 5,00,000 వృత్తిపరమైన శిక్షణ పొందుతున్నారు. 50,000 మంది సర్క్యూట్‌కి వస్తారు. 5,000 మంది తర్వాతి దశకు చేరుకుంటారు. అందులో వడపోత తర్వాత 500 మంది మిగులుతారు. 50 మంది గ్రాండ్‌శ్లామ్‌కి చేరతారు. నలుగురు సెమీఫైనల్ దాకా వెళతారు. ఫైనల్‌కి ఇద్దరు చేరతారు. ఒకే ఒక్కరు గెలుస్తారు. నేను విజేతగా కప్పు అందుకున్నప్పుడు%ొ% 'నేనే ఎందుకు?' అని దేవుణ్ని ప్రశ్నించలేదు. అప్పుడు 'నేనే ఎందుకు?' అని అడగనప్పుడు.. ఇప్పుడు 'నాకే ఎందుకు ?' అని అడగటం న్యాయమా? అన్నాడు ఆర్థర్. ఇది నిజంగా ఆలోచించవలసిన అంశం. చిన్న చిన్న ఓటములకే కుంగిపోయి ఆత్మహత్యలకు సిద్ధపడుతున్న వారు ఈ టెన్నిస్ స్టార్ నుంచి ఎంతో నేర్చుకోవాలి. జీవితంలో పరిస్థితులు సానుకూలంగా లేవని ఆవేదనకు గురయ్యే ప్రతి ఒక్కరికీ ఆర్థర్ ఆదర్శం.

## ఓడి గెలిచిన వాళ్లెందరో..

నేడు మనం విజేతలని ఆరాధిస్తున్న ఎందరో తొలిరోజుల్లో పరాజయం చవిచూసిన వాళ్లే. వారిలో క్రీడాకారులు, రాజకీయ ఉద్దండులు, వ్యాపారవేత్తలు, కవులు, కళాకారులు ఎందరో కనిపిస్తారు. వాళ్లు కోరుకున్న ఫలితాలు రాకపోయినా, 'నీ వల్ల కాద'ని ఇతరులు వెనక్కి లాగినా.. రాజీపడలేదు. చిన్నచిన్న ఓటములకు కుంగిపోలేదు. మళ్లీ మళ్లీ శక్తి కూడదీసుకొని లంఘించారు. ఓటమిని జయించి.. గెలుపు శిఖరాలను అధిరోహించారు. చరిత్ర పుటలను తిరగేస్తే.. అలాంటి వారెందరో కనిపిస్తారు. వారిలో కొందరిని ఇక్కడ ప్రస్తావించుకుందాం.. ఆపిల్ సంస్థ సహ వ్యవస్థాపకుడు స్టీవ్‌జాబ్స్‌ను 1985లో ఆ సంస్థ నుంచి బయటికి పంపారు. 1990లో ఆ సంస్థ దాదాపు దివాళా తీసే స్థితికి చేరుకుంది. మళ్లీ 1997లో స్టీవ్ ఆపిల్ సీఈవోగా మళ్లీ బాధ్యతలు చేపట్టాడు. తరవాతి సంగతి మనకు తెలిసిందే! వాల్ట్ డిస్నీలో సృజనాత్మకత, ఊహాబలం తక్కువని పేర్కొంటూ 'సిటీ స్టార్' అనే ఎంటర్‌టైన్‌మెంట్ సంస్థ నుంచి అతణ్ని తొలగించారు. దిగ్గజ దర్శకుడు స్పీల్ బర్గ్‌కూ చేదు అనుభవాలు లేకపోలేదు. యూనివర్సిటీ ఆఫ్ సదరన్ కాలిఫోర్నియాకు అనుబంధంగా ఉన్న స్కూల్ ఆఫ్ సినిమాటిక్ ఆర్ట్స్ స్పీల్‌బర్గ్‌ని మూడుసార్లు తిరస్కరించింది. నాలుగో ప్రయత్నంలో అతనికి ప్రవేశం లభించింది. వాల్ట్ డిస్నీ, స్పీల్ బర్గ్ ఎంతటి సృజనాత్మకత కలిగిన వ్యక్తులో ప్రపంచమంతా తెలిసింది కదా! హైస్కూల్‌లో ఉండగా మైఖెల్ జోర్డాన్‌ను బాస్కెట్ బాల్ ఆటకు పనికిరాదని టీమ్ నుంచి బయటికి పంపారు. కానీ, అతను ఆ క్రీడలో ప్రపంచ ప్రఖ్యాత చాంపియన్‌గా నిలిచాడు. ఎగిరే యంత్రాన్ని కనుగొనడం అసాధ్యమని రైట్ సోదరులను ఎందరో చులకనగా చూశారు. ఆ మాటలకు వాళ్లు కుంగిపోయి ఉంటే.. విమానం ఆవిష్కరణ ఎప్పటికి జరిగి ఉండేదో! ప్రఖ్యాత నవలా రచయిత స్టీఫెన్‌కింగ్ మొదటి నవల 'కేరీ'ని దాదాపు 30 మంది ప్రచురణకర్తలు బాగాలేదంటూ వెనక్కి పంపారట. ప్రపంచవ్యాప్తంగా అత్యధిక కాపీలు అమ్ముడైన నవలల్లో ఒకటిగా కీర్తి మూటగట్టుకున్న 'హారీపాటర్' నావెల్‌ను మొదట 12 మంది పబ్లిషర్స్ 'ఛీ' కొట్టారట. అబ్రహం లింకన్ అమెరికా అధ్యక్షుడు కాకముందు ఎన్నో వైఫల్యాలను చవిచూశాడు. ఐన్‌స్టీన్‌కు చదువు రాదని బడి నుంచి బయటికి పంపారు. తర్వాత రోజుల్లో కూడా అనేక యూనివర్సిటీలు ఆయనకు ప్రవేశం ఇవ్వలేదు. థామస్ ఎడిసన్ బల్బును కనుగొనడానికి ముందు వెయ్యి వైఫల్యాలను చవిచూశాడు. ప్రఖ్యాత శాస్త్రవేత్త మేరీ క్యూరీకి పోలాండ్ యూనివర్సిటీలో అడ్మిషన్ దొరకలేదు. దీంతో ఆమె ఫ్రాన్స్‌కు వెళ్లాల్సి వచ్చింది. ఇలా తరచి చూస్తే.. ఎందరో వ్యక్తులు శక్తులుగా ఎదగడానికి ముందు పతనం లోతులు చూసిన వాళ్లే అని తెలుస్తుంది. పాతాళానికి పడిపోయామని వాళ్లు కుంగిపోయి ఉంటే.. చరిత్రలో వాళ్ల ప్రస్తావన ఉండేది కదా కదా! ఓడిపోయారంటే మీరు సాధించలేరని కాదు.గెలుపు కోసం మరింత ప్రయత్నించాలని అర్థం. అపజయం పొందారంటే మీకు అవకాశం తప్పిపోయినట్టు కాదు. మీకు రెక్కలు ఎగరటానికి సిద్ధమవుతున్నాయని భావించాలి. ఫెయిల్యూర్ అంటే మీకేదీ మిగలలేదని కాదు.కొత్తదారులలోకి మీరు అడుగుపెట్టవలసిన సమయం వచ్చిందని తెలుసుకోండి. పట్టుదల, ఏకాగ్రతతో ముందుకు వెళ్లండి.

# అదానీ దుమారం




ప్రధానమంత్రి నరేంద్ర మోదీకి అత్యంత సన్నిహితుడైన గౌతమ్ అదానీకి అగ్రరాజ్యమైన అమెరికా అరెస్టు వారంట్ జారీచేయడంతో ఇండియాలో రాజకీయ దుమారం చెలరేగింది. భారతదేశంలో విద్యుత్తు ప్రాజెక్టుల కోసం రాజకీయ పెద్దలకు ముడుపులు ఇచ్చారనీ, పెట్టుబడుల సేకరణ సందర్భంగా నిజాలు దాచిపెట్టారనేవి అదానీపై ప్రధానమైన ఆరోపణలు. ఇవి అమెరికా చట్టాల ప్రకారం నేరాలనీ, వీటి ఉల్లంఘన ఎక్కడ జరిగినా తమ న్యాయవ్యవస్థ వదిలిపెట్టదనీ అమెరికా అంటున్నది. భారత కుబేరుడిని ప్రపంచ పెద్దన్న అమెరికా జైలుకు పంపేందుకు సిద్ధమైందన్న వార్త మన దేశంలో సహజంగానే ప్రకంపనలు సృష్టించింది. స్టాక్‌మార్కెట్ కుప్పకూలింది. ముఖ్యంగా అదానీ గ్రూప్ షేర్లు దారుణంగా దెబ్బతిన్నాయి. ఒక్కరోజులోనే కోట్ల రూపాయల నష్టం వాటిల్లింది. అదానీ విషయమై పార్లమెంట్‌లో ప్రతిపక్ష పార్టీలు హంగామా చేస్తున్నాయి. ఇది టీ కప్పులో తుఫానులా సమసిపోతుందా? లేక పైకప్పులు ఎగరగొట్టే వాయుగుండమవుతుందా? అనేది ఇదమిద్ధంగా చెప్పలేం. మోదీ ప్రాపకంలోనే వివాదాస్పద పారిశ్రామికవేత్త గౌతమ్ అదానీ అంచెలంచెలుగా ఎదిగి ప్రపంచ కుబేరుడయ్యారన్న సంగతి మరువరాదు. ఏది ఎలా ఉన్నప్పటికీ అదానీ గ్రూప్ సంస్థలకు హిండెన్‌బర్గ్ ఉదంతాన్ని మించిన నష్టాన్ని అమెరికా అరెస్టు వారంటు కలిగించిందని చెప్పక తప్పదు. అదానీ ప్రతిధ్వనులు మన రాష్ట్రంలోనూ వినిపించాయి. అదానీపై కాంగ్రెస్ అగ్రనేత రాహుల్‌గాంధీ ఢిల్లీలో నిప్పులు చెరుగుతుంటే, రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అదే అదానీకి ఎర్రతివాచీ పరచి స్వాగతిస్తుండటం విస్మయం కలిగించింది. ఇప్పుడు అమెరికా వారంటు నేపథ్యంలో రాష్ట్ర ప్రభుత్వం అదానీతో జరిపిన సయ్యాటలపైకి అందరి దృష్టి మరోమారు మళ్లింది. వివాదాస్పద పారిశ్రామికవేత్త రాష్ట్రంలో పరిశ్రమలు పెట్టేందుకు ఇదివరకూ ప్రయత్నాలు జరుపకపోలేదు. రాష్ట్రంలో 20 వేల మెగావాట్ల థర్మల్ ప్లాంట్ కోసం అదానీ గ్రూప్ వస్తే అప్పటి బీఆర్ఎస్ ప్రభుత్వం సున్నితంగా తిరస్కరించడం తెలిసిందే. కానీ, కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి.. అధిష్ఠానం వైఖరికి భిన్నంగా అదానీపై ప్రత్యేకాభిమానం ప్రదర్శించడం విడ్డూరం. ప్రస్తుత వివాదాలు ముసురుకున్న వేళ రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం ఆత్మసమర్థనలో పడింది. అందులో భాగంగానే అదానీ ఇచ్చిన విరాళంపై యూటర్న్ తీసుకున్నది. స్కిల్ యూనివర్సిటీకి అదానీ ఇచ్చిన రూ.100 కోట్ల విరాళం తిరస్కరిస్తున్నట్టు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి హడావుడిగా ప్రకటించారు. అదానీతో సహా ఏ సంస్థ నుంచీ తెలంగాణ సర్కారు విరాళాలు తీసుకోలేదని మీడియా సాక్షిగా వివరణ ఇచ్చుకున్నారు. అధిష్ఠానం అల్టిమేటంతోనే ఆయన అందుకు సిద్ధమయ్యారనేది తెలుస్తూనే ఉంది. అంతటి ఇరకాటంలోనూ విపక్ష పార్టీపై బట్టకాల్చి మీద వేసే ప్రయత్నాలు ఆపలేదు. కేంద్ర ప్రాజెక్టులను బీఆర్ఎస్ ఖాతాలో వేసేందుకు విఫలయత్నం చేసి అభాసుపాలయ్యారు. దావోస్‌లో అదానీ గ్రూప్‌తో అట్టహాసంగా కుదుర్చుకున్న వేల కోట్ల రూపాయల ఒప్పందాలను రద్దు చేసుకుంటారా? దీనిపై రాష్ట్ర ప్రజలకు సీఎం రేవంత్ వివరణ ఇచ్చుకోవాల్సి ఉన్నది.

# వీటిని రోజూ తీసుకుంటే చాలు కొలెస్ట్రాల్ ఎంత ఉన్నా సరే కరిగిపోతుంది



ప్రస్తుతం చాలా మంది నిత్యం గంటల తరబడి కూర్చుని పనిచేసే ఉద్యోగాలు చేస్తున్నారు. దీని వల్ల ఒత్తిడి బారిన పడుతున్నారు. అలాగే శారీరక శ్రమ కూడా ఉండడం లేదు. అస్తవ్యస్తమైన జీవన విధానాన్ని పాటిస్తున్నారు. రాత్రిపూట సరిగ్గా నిద్రించడం లేదు. జంక్ ఫుడ్‌కు బాగా అలవాటు పడ్డారు. ఇంట్లో వండిన ఆహారాల కన్నా బయటి ఆహారాలనే అధికంగా తింటున్నారు. అలాగే ధూమపానం, మద్యపానం చేస్తున్నారు. ఇవన్నీ శరీరంలోని కొలెస్ట్రాల్‌ను పెంచేందుకు కారణాలు అవుతున్నాయి. శరీరంలో కొలెస్ట్రాల్ చేరితే రక్తనాళాల్లో అడ్డంకులు వస్తాయి. దీంతో రక్త సరఫరాకు ఆటంకం ఏర్పడుతుంది. ఫలితంగా అది హార్ట్ ఎటాక్‌కు దారి తీస్తుంది. కనుక హార్ట్ ఎటాక్ రావొద్దంటే ప్రతి ఒక్కరూ ఆరోగ్యవంతమైన జీవన శైలిని పాటించాల్సి ఉంటుంది.

## పసుపు..

ముఖ్యంగా కొన్ని రకాల ఆహారాలను రోజూ తీసుకోవడం వల్ల కొలెస్ట్రాల్ లెవల్స్‌ను తగ్గించుకోవచ్చు. దీంతో గుండె ఆరోగ్యంగా ఉంటుంది. చాలా మంది ఇళ్లలో పసుపును విరివిగా ఉపయోగిస్తుంటారు. అయితే ఇది మనకు నిజంగా ఆరోగ్య ప్రదాయిని అని చెప్పవచ్చు. దీన్ని ఆయుర్వేదంలో ఎక్కువగా ఉపయోగిస్తారు. కొలెస్ట్రాల్‌ను తగ్గించడంలో ఇది అద్భుతంగా పనిచేస్తుంది. పసుపులో కర్క్యుమిన్ అనే సమ్మేళనం ఉంటుంది. ఇది రక్తనాళాలను క్లీన్ చేసి వాటిని ఆరోగ్యంగా ఉంచుతుంది. దీంతో గుండె ఆరోగ్యం మెరుగు పడుతుంది. కనుక పసుపును రోజూ ఏదో ఒక విధంగా ఆహారంలో భాగం చేసుకోవాలి. దీంతో గుండె పోటు రాకుండా చూసుకోవచ్చు.

## తులసి ఆకులు..

కొలెస్ట్రాల్ లెవల్స్‌ను తగ్గించడంలో తులసి ఆకులు కూడా బాగానే పనిచేస్తాయి. వీటిల్లో యాంటీ ఆక్సిడెంట్లు అధికంగా ఉంటాయి. ఈ ఆకులు యాంటీ ఇన్‌ఫ్లామేటరీ గుణాలను కూడా కలిగి ఉంటాయి. అందువల్ల తులసి ఆకులను రోజూ 4 చొప్పున పరగడుపునే తింటుంటే కొలెస్ట్రాల్ లెవల్స్‌ను కరిగించుకోవచ్చు. దీని వల్ల గుండె ఆరోగ్యం మెరుగు పడుతుంది. కొలెస్ట్రాల్‌ను తగ్గించడంలో మెంతులు కూడా బాగానే పనిచేస్తాయి. వీటిల్లో ఫైబర్ అదికంగా ఉంటుంది. అలాగే సాపోనిన్స్ అనే సమ్మేళనాలు మెంతుల్లో ఉంటాయి. ఇవి శరీరంలో అధికంగా ఉండే కొలెస్ట్రాల్‌ను బయటకు పంపేస్తాయి. రాత్రి పూట మెంతులను కొన్ని తీసుకుని నీటిలో నానబెట్టాలి. మరుసటి రోజు ఉదయం పరగడుపునే వీటిని తినాలి. ఇలా చేస్తుంటే కొలెస్ట్రాల్ లెవల్స్ తగ్గిపోతాయి.

## దాల్చిన చెక్క..

శరీరంలోని కొలెస్ట్రాల్ లెవల్స్‌ను తగ్గించడంలో దాల్చిన చెక్క కూడా అద్భుతంగానే పనిచేస్తుంది. దీన్ని రోజూ కషాయం రూపంలో తీసుకుంటే ఎంతో మేలు జరుగుతుంది. దాల్చిన చెక్క నీళ్లను తాగడం వల్ల షుగర్ లెవల్స్ కూడా తగ్గుతాయి. డయాబెటిస్ అదుపులో ఉంటుంది. రోజూ ఉదయం అల్లం రసం సేవించడం వల్ల శరీరంలో రక్త సరఫరా మెరుగుపడుతుంది. దీంతో బీపీ తగ్గుతుంది. అలాగే శరీరంలోని కొలెస్ట్రాల్ లెవల్స్ కూడా తగ్గుతాయి. వెల్లుల్లిలో ఆల్లిసిన్ అనే సమ్మేళనం ఉంటుంది. ఇది శరీరంలోని కొలెస్ట్రాల్‌ను తగ్గించడంలో అద్భుతంగా పనిచేస్తుంది. కనుక వెల్లుల్లిని కూడా రోజూ తినాలి. రోజూ ఉదయం పరగడుపునే 2 పచ్చి వెల్లుల్లి రెబ్బలను తింటే ఎంతో మేలు జరుగుతుంది. ఇలా పలు రకాల ఆహారాలను తీసుకోవడం వల్ల కొలెస్ట్రాల్ లెవల్స్‌ను సహజసిద్ధంగానే తగ్గించుకోవచ్చు.



# శీతాకాలం ఎండ ఎంత మేలో!

సూర్యకిరణాలు శరీరాన్ని స్పర్శించడం వల్ల దేహం విటమిన్-డిని తయారు చేసుకుంటుంది. విటమిన్- డి కోసం శరీరాన్ని ఎండకు ఉంచేందుకు శీతాకాలం అనువైనది. ఈ కాలంలో ఎండ వేడి తక్కువగా ఉంటుంది. చల్లదనం వల్ల శరీరం బిగుసుకుపోయి, చర్మం పగుళ్లతో ఉంటుంది. ఉదయాన్నే ఎండకు ఉండటం వల్ల కండరాల కదలిక తేలిక అవుతుంది. శరీరానికి కావాల్సినంత విటమిన్-డి తయారు కావాలంటే రోజులో కనీసం 15 నిమిషాల నుంచి 30 నిమిషాల పాటు ఎండలో ఉండాలి. చర్మం ఎర్రగా ఉండేవాళ్లు ఎండకు తక్కువ సమయం ఉండాలి. నల్లని చర్మం ఉండేవాళ్లు ఎక్కువ సమయం ఎండలో గడపాలి. విటమిన్-డి వల్ల ఎముకలు క్యాల్షియాన్ని ఎక్కువగా శోషించుకోగలుగుతాయి. కాబట్టి ఎముకలు బలంగా ఉంటాయి. ఆస్టియోపొరోసిస్ సమస్య రాదు. ఎండలో ఉన్నప్పుడు మానసికోల్లాసం కలుగుతుంది. అలాగే రుతువులు మారినప్పుడు కలిగే మానసిక సమస్యలు తొందరగా తొలగిపోతాయి. గుండె పనితీరుని విటమిన్-డి మెరుగుపరుస్తుంది. హైపర్ టెన్షన్‌ని తగ్గిస్తుంది. సో, చలికాలంలో బారెడు పొద్దెక్కే వరకూ పడుకోకుండా.. ఉదయం ఎండలో ఎక్కువ సమయం గడిపే ప్రయత్నం చేయడం చాలా అవసరం అని గుర్తించండి.

printed , published and owned by DR.B.ANILKUMAR ,@ 407 THARNAKA , HYDERABAD , Telangana state.published at DAIWIK PUBLICATIONS pvt.ltd.printed at SNEHITHA PRINTERS H.NO : 2-6 , Warangal Dist.Telangana state ,EDITOR DR.B.ANILKUMAR ,RNI NO TELTEL/2021/ 81079 , cell : 7702866885 ,vijethatelugudaily@gmail.com